
# గృహహింస

## చట్టం మహిళకు రక్షణ కవచం

(ఈ చట్టం ఎవరినీ శిక్షించడానికి కాదు
బాధిత మహిళను రక్షించడానికి)



సచివాలయ సారస్వత వేదిక

*With Best*
*Compliments*
*from*

# Sri B.N.S Kumar

*Secretary*

AP Paramedical Board
HM & FW Department

# గృహహింస

## చట్టం మహిళకు రక్షణ కవచం

(ఈ చట్టం ఎవరినీ శిక్షించదానికికాదు
భాదిత మమిళను రక్షించదానికి)



సచివాలయ సారస్వత వేదిక

ప్రచురణ నెం. : 2

ప్రతులు : 500

ప్రథమ ముద్రణ : మార్చి - 2007
ద్వితీయ ముద్రణ : మే - 2007

ముఖచిత్రం : సరసి

వెల : అమూల్యం

ప్రతులకు : ఎం. రాజ్యశ్రీ, అధ్యక్షులు
చేతన సచివాలయ సారస్వత వేదిక
'ఎ' బ్లాక్ 3వ అంతస్తు, ఆంధ్రప్రదేశ్ సచివాలయం
హైదరాబాదు. ఫోన్ : 23450111
ఎక్స్‌టెన్షన్ : 2652
సెల్ నం. : 9849906467

ముద్రణ : ప్రింట్ షాపి
నల్లకుంట, హైదరాబాద్-44.
ఫోన్ : 27660665

# చేతన సచివాలయ సారస్వత వేదిక

## కార్యవర్గ సభ్యులు

గౌరవాధ్యక్షులు

**శ్రీమతి ఎస్. రమాదేవి**

**శ్రీమతి ఎం. రాజ్యశ్రీ**

అధ్యక్షులు

**శ్రీ ఎన్. ప్రసాద్**

కార్యదర్శి

**శ్రీమతి జి. కృష్ణవేణి**

ఉపాధ్యక్షులు

**శ్రీ ఎస్. రామనరసింహం**

అదనపు కార్యదర్శి

**శ్రీమతి వి. ఆదిలక్ష్మీదేవి**

కోశాధికారి

**శ్రీ సి. హెచ్. చంద్రశేఖర్**

సంయుక్త కార్యదర్శి

# ఇందులో...

| | | |
|---|---|---|
| 1. | గృహహింస చట్టం వినియోగించటం ఎలా? | 1 |
| 2. | సంప్రదించవలసిన అధికారుల వివరాలు, ఫోన్ నెంబర్లు | |
| | ఎ) మహిళా పోలీస్ స్టేషన్లు | 9 |
| | బి) మహిళా రక్షణాధికారులు | 9 |
| | సి) కుటుంబ సలహాకేంద్రాలు | 10 |
| | డి) తాత్కాలిక వసతి గృహాలు | 12 |
| | ఇ) మహిళా ప్రాంగణాలు | 14 |
| | ఎఫ్) మహిళా సంస్థలు | 15 |
| 3. | కుటుంబ హింస నుండి మహిళలకు రక్షణ చట్టం - 2005 | 20 |
| 4. | ఇతర చట్టాలను గురించి సంక్షిప్తంగా | 43 |
| 5. | సంబంధిత ఫారాలు | 52 |

# గృహహింస చట్టం - వినియోగించుకోవడం ఎలా?

మహిళగా మనం భూమిలో సగం, ఆకాశంలో సగం అనుకుంటున్నాము. మరి వాస్తవానికి సమాజంలో మహిళలు అనేకానేక యిబ్బందులకు, హింసలకు, అవమానాలకు గురౌతున్నారు. మహిళలు చదువుకొని గౌరవ ప్రదమైన ఉద్యోగాలు చేసుకుంటున్నా ఇంట్లో, బయట సమాజంలో, పనిచేస్తున్న పరిసరాల్లో, వివక్షకు, పురుషాధిక్యతకు, లైంగిక వేధింపులకు గురౌతునే వున్నారు. ప్రపంచం ప్రగతివైపు పరుగులు తీస్తున్నా, మహిళకు సమాన ప్రతిపత్తి లభించడంలేదు. సంప్రదాయం పేర ఒకవైపు అణిచి వేస్తూ మరోవైపు అభివృద్ధి నాగరికతల (modernisation) పేర మహిళను అంగడి బొమ్మగా, విలాసవస్తువుగా వ్యాపారశ్రేణులలో కించపరుస్తున్నారు. నిరక్షరాస్యత, పేదరికం మహిళల స్థితిని మరింతగా దిగ జారుస్తున్నాయి.

పరిస్థితులు ఎలా వున్నా నేడు మహిళలు ఐక్యంగా ఎదురొడ్డి పోరాడవలసి ఉంది. చదువుకొన్న మనలాంటి వారు మహిళలకున్న హక్కులను, చట్టాలను క్షుణ్ణంగా చదివి పదిమందికి తెలియ జెప్పి వారిని జాగృత పరచాలి. చుట్టూర అలుముకొని వున్న చీకట్లను తిట్టుకొంటూ, కుములుతూ కుర్చోవటం కన్నా ప్రతిఒక్కరు చిరుదీపాల్ని వెలిగిస్తే, కమ్ముకున్న చీకట్లు పారిపోతాయి.

ఆ స్ఫూర్తితోనే, "గృహ హింస చట్టం" గురించి అందరూ తెలుసుకోవాలని - పదిమందికి మనకున్న హక్కులు, చట్టాలు తెలిసి రావాలన్న సదుద్దేశ్యంతో, చట్టం సంక్షిప్తికరణను ఉదాహరణలతో సహా మీ కందిస్తున్నాము. చదవండి, చదివించండి, తెలియజెప్పండి. అవసరం వున్నవారిని ఆదుకోవాలి. మహిళలుగా యిది మనందరి కర్తవ్యం. మహిళ రాజీధోరణికి స్వస్తి చెప్పి మనిషిగా ఎదగాలి. పెరుగుతున్న సమస్యలను ప్రశ్నించాలి.

మన చుట్టూ సమాజంలోని యదార్థ చిత్రాలను కొన్నింటిని పొందు పరుస్తున్నాము. అన్నీ కఠిన, కఠోర వాస్థవాలు. మన దైనందిన అనుభవాల్లో కూడా తొంగి చూస్తుంటాయి. గృహ హింస ఎన్ని వికృత రూపాల్లో మహిళలను హింసిస్తుందో తెలుపటానికి ఇవి సోదాహరణాలు.

1) నాకు నలుగురు పిల్లలు – నా భర్త సంపాదించినదంతా తాగుడుకే ఖర్చుపెడతాడు – నేను కూలో నాలో చేసి సంపాదించి ఇల్లు గడుపుతున్నా. అయినా సరే – ఆ కూలి డబ్బులు కూడా తనకే ఇవ్వమని రోజూ కొడతాడు. అతని మీద ఫిర్యాదు చేసి జైలుకి పంపినంత మాత్రాన నా కష్టం తీరదుగా – అందుకే కోర్టుకెళ్లడానికి వెనకాడుతున్నా.

2) నేను 9వ తరగతి చదువుతున్నా, మా నాన్న తనుచేసిన అప్పు తీర్చడానికి, నన్ను సేట్‌కి అమ్మేశాడు. సేటు నన్ను లైంగికంగా వేధిస్తున్నాడు.

3) నేను మధ్య తరగతి కుటుంబానికి చెందినదాన్ని. నా భర్త వ్యాపారం చేస్తాడు. పుట్టింటి కెళ్లి డబ్బులు తెమ్మని రోజూ శారీరకంగా, మానసికంగా హింసిస్తున్నాడు. ఫిర్యాదు ఇచ్చామంటే పరువు ప్రతిష్టలకి భంగమని, సర్దుకుపొమ్మని పెద్దలు సలహాలిస్తున్నారు.

4) నా వయసు 70 సం.లు. నా పేరు మీదున్న ఇల్లు పంచి ఇచ్చేయమని కొడుకులు గొడవ చేస్తున్నారు. రాసిచ్చిన తరువాత నా గతి కుక్క బ్రతుకే అని తెలుసు. ఈ వయసులో ఎక్కడికి పోను. ఎవరిని దేహి అనను?

5) నా భర్త ఒకామెతో అక్రమ సంబంధం పెట్టుకుని ఏకంగా ఇంటికి తీసుకొచ్చిపెట్టాడు. ఇదేమిటని అడిగితే, పరువుకోసం ఇంట్లో వుంటే వుండు లేకపోతే బయటికిపో అంటున్నాడు. ఫిర్యాదిచ్చి అతన్ని జైల్లో పెట్టిస్తే ఈ మాత్రం కూడు, గూడు లేక అవస్థపడాలి కదా అని చూస్తున్నాను.

6) మీ అమ్మాయి హాయిగా ఎక్కి తిరగడానికి ఒక స్కూటర్ కొని ఇవ్వండి అంటూ అల్లుడి వేధింపు. చూస్తూ చూస్తూ అల్లుడిమీద ఫిర్యాదు చేసి అమ్మాయి కాపురం పాడు చెయ్యలేము కదా!

7) నా అన్న చెడు సావాసాలకులోనై త్రాగి వచ్చి రాత్రిళ్లు వికృత చేష్టలతో నన్ను విసిగిస్తున్నాడు.

8) మా వారు ఆఫీసునుండి ఇంటికి రాగానే తెగ చికాకు పడిపోతూ, నేను హాయిగా ఇంట్లో కూర్చుని తింటూ పందిలా బలిసి పోయానని, ఇంకా 'ల' కారాలతో అడ్డమైన తిట్లు తిడుతుంటారు. ఇంటికొచ్చారంటే రాక్షసుడిని చూసినట్టు భయంతో కంపించి పోతున్నాను.

9) నేను ఉద్యోగస్తురాలని. పెళ్లైన తరువాత మావారు నా జీతాన్ని జాయింట్ అక్కౌంటులో వేయించారు. చెక్‌బుక్ తన దగ్గరేవుంటుంది. ఎప్పుడు డబ్బు తీసుకుందామన్న లక్ష ప్రశ్నలు వేసి, ఇప్పుడు ఆ ఖర్చు అవసరమా అని అడుగుతారు. నా సమస్య గురించి ఎవరికి ఫిర్యాదు చేయాలి, ఏమని చేయాలి?

10) నేను గవర్నమెంటు ఉద్యోగం చేసి రిటైర్ (retire) అయ్యాను. పెన్షన్ వస్తుంది. కొడుకు, కోడలు నా నెలవారి పెన్షన్ ఖర్చు అయ్యేంతవరకూ, తమ డబ్బు తీసి వాడరు. నా చిన్న చిన్న ఖర్చులకి వాళ్లని అడిగితే 'ఇప్పుడు నీకేం తక్కువయింది. అన్నీ మేమే చూస్తున్నాంగా' అంటున్నారు ఫిర్యాదిస్తే కొడుకు పరువు పోతుంది.

ఇటువంటి అనేకానేక స్త్రీల సమస్యలు భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 498ఎ లో గృహహింస నేరంగా పరిగణించి బాధ పెట్టినవారిని శిక్షించటం జరుగుతుంది. ఇది బాధితురాలికి ఉపశమనం ఇవ్వదు, నివారణకూ ఉపయోగపడదు. ఈ లోటును గుర్తించి ఈ సమస్యలన్నింటికి పరిష్కారంగా, బాధితులు, మహిళాసంఘాలు చేసిన సుధీర్ఘ కృషి ఫలితంగా "మహిళా గృహ హింస రక్షణ చట్టం-2005" తేది 26-10-2006 నుండి అమల్లోకి వచ్చింది.

శాసనాలల్లో చట్టాలు వుంటాయి. పుస్తకాలలో హక్కుల గురించి ప్రస్తావనలుంటాయి. కానీ సమాజంలో దయనీయ పరిస్థితులుంటాయి. మహిళ చైతన్యంతో కలిసికట్టుగా ముందుకు నడవాలి. చట్టాలు, హక్కుల గూర్చి తెలుసుకొని వాటిని సద్వినియోగ పరచుకోవాలి. తెలియని వారికి తెలిపి, ధైర్యం చెప్పి పరిష్కార మార్గాలను కలిసికట్టుగా అన్వేషించాలి. ఈ క్రమంలో తొలి ప్రయత్నంగా ఈ చిరు పుస్తకం ఉపకరిస్తుందని ఆశతో మీకందిస్తున్నాను. ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడటం కన్నా ప్రతి మహిళ తన బాధ్యతగా ఉద్యమించి, పది మందికి తోడుగా నిలవాలి. అందరికి ఆదర్శంగా వుండాలి. చినుకు చినుకు వానై, వరదై, వాగై, ఏరై చివరకు మహా సంద్రమైనట్లుగా ప్రతి మహిళ ప్రయత్నించటం, తన వంతుగా తోటిమహిళను జాగృతం చేసి ఆదుకుంటే పరిస్థితులు మారుతాయి. ఆక్రమంలో ఈ చిరు ప్రయత్నం ఏ మాత్రం సద్వినియోగం అయినా - అదే పదివేలు.

ఈ పుస్తకం ఆవిష్కరణ ది.8-3-2007 అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో, సచివాలయ వుద్యోగినీ సంక్షేమ సంఘం వారి సౌజన్యంతో పద్మశ్రీ డా॥ కిరన్‌బేడిగారి చేతులమీదుగా జరిగింది. ఈ ప్రథమ ముద్రణకు విశేష స్పందన లభించినందు వలన మరింత సమాచారాన్ని సేకరించి పునఃముద్రణ వేయించాము.

ఈ చట్టంతోబాటు మహిళారక్షణకు సంబంధించిన ఇతర చట్టాలను సంక్షిప్తంగా పొందుపరుస్తున్నాము. ఈ చట్టాలను సరిగ్గా అర్థం చేసుకుని వినియోగించుకోవడమేకాక. గృహహింసకు గురయ్యే తోటి స్త్రీలకు సహాయం చేస్తారని ఆశిస్తున్నాము.

మహిళాచేతనకు చేయూతగా 'చేతన' సచివాలయ సారస్వత వేదిక అందిస్తున్న ఈ చిన్ని పుస్తకం మీకు ఉపయోగపడగలదని ఆశిస్తున్నాం.

ఎం. రాజ్యశ్రీ
అధ్యక్షులు, చేతన

# కుటుంబ హింస నుంచి మహిళలకు రక్షణ చట్టం, 2005

భారతీయ మహిళకు పురుషుడితో సమానమైన అంతస్థు, హోదా కలగజేయడానికి, వివాహ వ్యవస్థలో, వంశపారంపర్య హక్కులలో, ఆస్థి సంక్రమణలో, స్త్రీల స్థితిగతులను పటిష్టం చేయడానికి, సమాజంలో ఆమె పట్ల జరిగే హింస నుండి రక్షణ కలిగించడానికి ప్రభుత్వం ఎన్నో శాసనాలు చేసింది. వాటిలో ముఖ్యమైనవి.

**మహిళా రక్షణ చట్టాలు :**

1) నేర శిక్షాస్మృతి చట్టం - 1973
2) గర్భస్థ శిశునిర్ధారణ నిరోధక చట్టం - 1994
3) కుటుంబ న్యాయస్థానాల చట్టం, 1984
4) భారత వారసత్వ చట్టం - 1925
5) వైద్యంతో గర్భం తొలగింపు చట్టం - 1971
6) అక్రమ తొలగింపు నిరోధక చట్టం - 1956
7) ప్రసూతి ప్రయోజన చట్టం - 1961
8) వరకట్న నిషేధ చట్టం - 1961
9) మహిళలను అగౌర పరచడాన్ని నిరోధించే చట్టం - 1987
10) సతీ సహగమన నిషేధ చట్టం - 1987

**వీటితో పాటు మహిళా ఆర్థిక చట్టాలు :**

1. కర్మాగారాల చట్టం - 1948
2. కనీస వేతనాల చట్టం - 1948
3. సమాన పారితోషిక చట్టం - 1976
4. వ్యవసాయ కార్మిక చట్టం - 1951
5. వెట్టిచాకిరి నిర్మూలన చట్టం - 1976.

పై చట్టాలన్నింటితోపాటు, గృహహింస నుండి మహిళలకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కోసం మహిళా సంఘాలు కృషి చేసి "కుటుంబ హింస నుంచి మహిళలకు రక్షణ చట్టం - 2005" తీసుకువచ్చారు. **ఇది దేశ వ్యాప్తంగా 2006 అక్టోబరు 26న అమలులోకి వచ్చింది.**

**ఈ చట్టం అందించే రక్షణ కేవలం భార్యలకు మాత్రమే కాదు. వివాహ**

బంధం లేకుండా కలిసి జీవిస్తున్న మహిళ, తల్లి, సోదరి, వితంతువుగా కుటుంబంతోవుంటున్న మహిళ, కూతురు, దత్తత సంతానం, ఉమ్మడి కుటుంబంలో ఏదో ఒక వరస బంధువులు ఈ చట్టం కింద రక్షణ పొందవచ్చు.

ఈ చట్టం ప్రకారం "గృహహింస" అంటే కేవలం భౌతికంగా హింసించడం మాత్రమే కాదు. స్త్రీలపై మాటలద్వారా కానీ, భౌతికంగా కానీ, లైంగికంగా గానీ, మానసికంగా గానీ, ఆర్థిక పరంగా కానీ, వేధించినా, బెదిరించినా, భయపెట్టినా గృహహింసలో భాగమే అవుతుంది.

ఈ చట్టం నేరం జరిగిపోయిన తరువాత నిందితుడిని శిక్షించటం కాకుండా బాధితురాలి సమస్యలకు తగు పరిష్కారం చూపిస్తుంది. ఈ చట్ట ప్రకారం బాధితురాలికి ఉపశమనాలు :

1. బాధితురాలిపై ప్రతివాది హింసకు పాల్పడకుండా నిషేధిస్తూ భద్రతా ఆదేశాలు జారీ చేయడానికి మేజిస్ట్రేటుకు అధికారాలున్నాయి.
2. ఇంట్లోనే కాకుండా బయటకూడా ఆమెను వేధించకుండా ప్రతివాది కదలికలపై ఆంక్షలు విధించవచ్చు.
3. నోటితోకాని, రాతపూర్వకంగాకాని, ఫోన్ చేసిగాని ఆమెను వేధించకుండా నిరోధించవచ్చు.
4. ఉమ్మడి ఆస్తులను అమ్మడానికి వీలు లేకుండా ఉత్తర్వులు పొందవచ్చు.
5. ఉమ్మడిగా వున్న బ్యాంక్ ఖాతాలు, లాకర్ల వినియోగాన్ని కూడా అరికట్టవచ్చు.
6. బాధితురాలికి అండగా నిలచిన వారిపై ప్రతివాది ఎటువంటి దాడికి పూనుకోకూడదు. ఈ రకంగా భద్రతా ఆదేశాలు పొందవచ్చు.
7. ఇంటిపై యాజమాన్య హక్కులేకపోయినా సరే ఆమెను ఇంటి నుంచి గెంటెయ్యడానికి ఎవరికీ అధికారం లేదు.
8. ఇంటినుంచి తరిమి వేయబడ్డ స్త్రీకి, ఆమె కావాలంటే తమ కుటుంబముంటున్న ఇంట్లోనే ఒక వాటాలో ఆమె వుండేందుకు మేజిస్ట్రేటు ఆదేశాలు జారీ చేయవచ్చు.
9. ఆమె కోరుకుంటే భద్రతాధికార్లు 'షెల్టర్ హోమ్స్'లో ఆశ్రయ కల్పించే వీలుంది.
10. ఆమెను వేరే ఇంట్లో వుంచడం మంచి దనుకుంటే, అద్దె, తదితర ఖర్చులు ప్రతివాది భరించాలి. ఈ విధమైన ఆదేశాలు మేజిస్ట్రేటు జారీచేయవచ్చు.

11. ప్రతివాది వేధింపుల వల్ల బాధితురాలు ఆర్థికంగా నష్టపోతే, దాన్ని పూడ్చవలసిన బాధ్యత అతనిదే.

12. అతని వేధింపులవల్ల ఆమె ఆరోగ్యం చెడిపోతే, వైద్యానికయ్యే ఖర్చు ప్రతివాది భరించాలి.

13. ఆమె ఆస్తిపాస్తులను ధ్వంసం చేస్తే అందుకైన నష్టాన్ని ప్రతివాది భరించాలి.

14. ప్రతివాది వేధింపుల వల్ల మానసిక చిత్రవధకు, వత్తిడికి గురైనందుకు ఆమెకు అతను నష్టపరిహారం చెల్లించాలి.

15. ఈ చట్టం క్రింద మనోవర్తి పొందవచ్చు.

16. బాధితురాలు కోర్టులో కేసు వేయనక్కరలేదు. తాను ఎదుర్కొంటున్న సమస్యలు రాత పూర్వకంగా గాని, మౌఖికంగా గాని తమకు దగ్గరలో వున్న స్వచ్ఛంద సంస్థకు ఫిర్యాదు చేయవచ్చు.

17. బాధితురాలే ఫిర్యాదు ఇవ్వాలని లేదు. ఆమె తరపున ఆమె బంధువులు, పక్కింటివారు, సామాజిక కార్యకర్తలు ఎవరైనా ఇవ్వవచ్చు.

18. బాధితురాలు లేక ప్రతివాది ఎవరైనా విచారణ గోప్యంగా జరగాలని కోరవచ్చు.

19. సంఘటన, పరిస్థితుల దృష్ట్యా బాధితురాలికి మధ్యంతర ఉపశమనాలు మేజిస్ట్రేటు జారీచేస్తారు.

20. ప్రతివాది కోర్టుకు హాజరు కాకపోతే - ఎక్స్-పార్టీ ఆదేశాలు జారీ చేస్తారు.

21. మేజిస్ట్రేటు కౌన్సిలర్స్‌ని అపాయింట్ చేస్తారు. వీరు ఎక్కువ శాతం మహిళలే వుండటానికి అవకాశం వుంది.

22. కౌన్సిలర్ బాధితురాలికి, ప్రతివాదికి వీలుగా వుండే చోట సమావేశం నిర్వహించి తగు పరిష్కారం చూపించవచ్చు.

23. ఈ పరిష్కారం జరిగేవరకు ప్రతివాది, బాధితురాలికి వుత్తరం రాయటంగానీ, ఫోన్ చేయుటం గాని, ఇ-మైల్ ద్వారాగాని కలవటానికి గానీ వీలు లేకుండా వుత్తర్వులు జారీచేస్తారు.

24. బాధితురాలి కోరినమీదట, కౌన్సిలర్ పరిష్కారం సూచించవచ్చు.

25. పరిష్కారం ఇరువర్గాల వారికి ఆమోదయోగ్యంగా వుంటే, ఒక రిపోర్టు తయారు చేసి వారికి తెలిసిన భాషలో దానిలోని విషయం అర్థమయ్యేలా తెలియజేసి వారి ఆమోదం తీసుకుని ఆ రిపోర్టు కోర్టుకు పంపటం జరుగుతుంది.

26. ఈ చట్టం కింద వుపశమనాలన్నీ తిరిగి బాధితురాలు వెనక్కి తీసుకోమని అడిగేవరకూ, శాశ్వతంగా అమలులో వుంటాయి.

27. ప్రతివాది కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తే, ఏడాది జైలు శిక్ష, రు.20,000/- జరిమానా విధిస్తారు.

ఈ చట్టం అమలు బాధ్యత మహిళా శిశు సంక్షేమ శాఖకు అప్పగిస్తూ జి.ఓ నం.22 తేది 9-11-2006న విడుదల చేయడం జరిగింది.

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్లను రక్షణ అధికారులుగా నియమించటం జరిగింది. రక్షణ అధికారులతో పాటు సర్వీసు అందించేందుకు జిల్లాలవారిగా పలు స్వచ్ఛంద సంస్థలను గుర్తిస్తారు.

మహిళలు గృహహింసకు గురైనట్టయితే పోలీసులను సంప్రదించ నవసరం లేదు. తమకు దగ్గరలోవున్న స్వచ్ఛంద సంస్థకు ఫిర్యాదు చేయవచ్చు. స్వచ్ఛంద సంస్థలు ఆయా ఫిర్యాదులను రక్షణ అధికారులకు (ప్రాజెక్టు డైరెక్టర్లు), వీరు విచారణ చేసి తుది నివేదికను జిల్లా మేజిస్ట్రేటుకు సమర్పిస్తారు. మేజిస్ట్రేటు ఇచ్చిన తీర్పు ప్రకారం పోలీసులు సంబంధితులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటారు.

ఈ చట్టం వలన కుటుంబంలో అణగారిపోయే మహిళల వేదన అరణ్యరోదన కాకుండా పరిష్కార మార్గాలు చూపింది.

ఈ చట్టం ఎవరినీ శిక్షించడానికి కాదు, బాధిత మహిళకు రక్షణ కల్పించడానికి ఉద్దేశించినది.

చదువు కోవటం దగ్గర్నుంచి, ఉద్యోగాల్లో, ఉన్నత పదవులు పొందడానికి స్త్రీలు తమ పుట్టింటి వారితో, అత్తింటి వారితో పోరాటం చేయవలసివస్తోంది. ఉద్యోగాలు చేసి, వున్నత పదవులలో వున్న మహిళలు కూడా ఇంటికెళ్లాక నాలుగు గోడల మధ్య సమస్యల వలయంలో ఒంటరి పోరాటం జరుపుతున్నారు. ఈ సమస్యల పరిష్కార మార్గంగా ఈ చట్టం ఉపయోగపడుతుంది.

కుటుంబ హింస నుండి తమకు రక్షణ కల్పించడానికి శాసన రూపం తీసుకువచ్చి "కుటుంబ హింస నుంచి మహిళలకు రక్షణ చట్టం-2005" ను సాధించుకోగలిగారు మహిళలు.

అయితే ఇది ఇప్పుడున్న సామాజిక పోకడలకు వ్యతిరేకంగా వున్నది కనుక దీని అమలులో చాలా కష్టనష్టాలు వుంటాయి. వాటంతట అవి అమలుకావు. ప్రతి మహిళ

దీన్ని ఒక ఉద్యమంగా తీసుకుని తనను తాను రక్షించుకుంటూ, విద్య, ఆర్థిక రంగాలలో వెనుకబడిన వారికి సాయపడితేనే మనం సాధించుకున్న ఈ చట్టం అమలు సుసాధ్యమవుతుంది.

## సూచనలు :-

1) ప్రభుత్వం ఇతర బాధ్యతలతో కూడుకొన్న ప్రాజెక్టు డైరెక్టర్లను రక్షణాధికారులుగా నియమించడం కంటే పూర్తి స్థాయి భద్రతాధికార్లను నియమిస్తే ఇంకా స్త్రీలకు సత్వర, న్యాయం జరగడానికి అవకాశం వుంటుంది.

2) ఈ చట్టం గురించి రేడియో, టెలివిజన్, సినిమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించినట్లైతే ప్రయోజనం మరింత బాగుంటుంది.

3) ఈ చట్టానికి సంబంధించిన అన్ని అంశాల గురించి పోలీసు అధికారులు, జ్యుడిషియల్ అధికారులతో సహా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు చైతన్య శిక్షణా తరగతులు నిర్వహించాలి.

4) న్యాయశాఖ, హోంశాఖ, శాంతి భద్రతలు మానవ వనరుల శాఖలు అందించే సేవల మధ్య కుటుంబ హింసకు సంబంధించి అవగాహన సహకారం, సమీక్షలు ఉండాలి.

5) ఈ చట్టం కింద మహిళలకు అందజేయవలసిన సేవలకు సంబందించి వివిధ శాఖలకు నిబంధనలు రూపొందించి అమలు పరచాలి.

6) సామాజిక కార్యకర్తలుగా వున్న వకీళ్ల సహకారం కూడా తీసుకోవచ్చు.

సంక్షిప్తంగా ఇవి ఈ చట్టంలోని ముఖ్యాంశాలు. వీటిని సంకలనం చేసి, సమగ్రంగా పుస్తక రూపంలో మీకు అందిస్తున్నాము. దీనిలో సంబంధిత ఫారాలను పుస్తకం చివర భాగంలో పొందుపరుస్తున్నాము.

బాధిత మహిళ ఏయే అధికారులను సంప్రదించి సహాయం పొందాలో వారి వివరాలు, ఫోన్ నంబర్లతో సహా సేకరించి సంకలనం చేసి పొందుపరుస్తున్నాము.

**I. సంప్రదించవలసిన సంస్థల వివరాలు**

1) CBCID (మహిళా విభాగం) –

| | |
|---|---|
| Women Protection Cell | 23316754 |
| DIG (CID) (Ravindra Bharthi) | 23323539 |
| | 23233027 |

Women Police Station
Control Room - Saroor Nagar - Charminar

మహిళా SI for Protection of Women

| | |
|---|---|
| Dr. Shakeela Naidu | 23308544 / 984902834 |
| Smt. Sandhya NGO PWO | 9849018471 |
| Hyderabad, Ranga Reddy | 040-23240023 |
| | 9440814537 |

**II. కుటుంబహింస నుండి మహిళలకు రక్షణ కల్పించే రక్షణాధికారుల జాబితా**

| జిల్లా | అధికారి పేరు | ఆఫీసు ఫోన్ నెం. | సెల్‌ఫోన్.నెం |
|---|---|---|---|
| శ్రీకాకుళం | బి.కనకదుర్గ | 08942-221276 | 9440814582 |
| విజయనగరం | ఉషారాణి | 08922-777985 | 9440814584 |
| విశాఖపట్టణం | ఎ.ఇ.రాబర్ట్స్ | 0891-2706156 | 9440814575 |
| తూర్పు గోదావరి | టి.వి.శ్రీనివాస్ | 0844-2368442 | 9440814682 |
| పశ్చిమ గోదావరి | బి.కృష్ణకుమారి | 08812-242621 | 9440814587 |
| కృష్ణా | ఎం.జె.నిర్మల | 0866-2493197 | 9440814461 |
| గుంటూరు | బి.రమాదేవి | 0863-2234159 | 9440814511 |
| ప్రకాశం | ఎస్.విద్యావతి | 08592-235304 | 9440814506 |
| నెల్లూరు | ఎన్.రాఘవరావు | 0861-2329481 | 9440814522 |
| చిత్తూరు | కె.చంద్రకళ | 08572-235253 | 9440814496 |
| కడప | పి.వి. లక్ష్మయ్య | 08562-244039 | 9440814489 |
| కర్నూలు | సుహాసినిదేవి | 08518-277721 | 9440814589 |
| అనంతపురం | కె. ముత్యాలమ్మ | 08554-232337 | 9440814471 |
| అదిలాబాద్ | ఆర్.జ్యోతి | 08732-236630 | 9440814455<br>9440443727 |
| నిజామాబాద్ | సరళకుమారి | 08462-238109 | 9440814550 |

| | | | |
|---|---|---|---|
| కరీంనగర్ | ఎం.సూర్యకుమారి | 0878-2254647 | 9440814450 |
| ఖమ్మం | గ్రేస్‌కుమారి | 08742-255857 | 9440814441 |
| వరంగల్ | జె.ఎం.జె.కోమలి | 0870-2550359 | 9440814433 |
| మహబూబ్‌నగర్ | వి.ఇందిర | 08542-272778 | 9440814557 |
| నల్గొండ | వి.శారద | 08682-245983 | 9440814566 |
| సంగారెడ్డి | వై.శైలజ | 08455-276460 | 9440814544 |
| రంగారెడ్డి | కె. రాజ్యలక్ష్మి | 040-23240023 | 9440814537 |
| హైదరాబాద్ | ఇ.వి.స్వర్ణలత | 040-23202355 | 9440814531 |

## III. ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల ఆధ్వర్యంలో పనిచేస్తున్న కుటుంబ సలహా కేంద్రాలు

**1. కుటుంబ సలహా కేంద్రం**
ఎస్.పి. ఆఫీస్, శ్రీకాకుళం.

**2. కుటుంబ సలహా కేంద్రం**
జిల్లా వైద్య శాఖాధికారి
కార్యాలయం వద్ద
పాలకొండ రోడ్డు, విజయనగరం.

**3. కుటుంబ సలహా కేంద్రం**
రూరల్ పోలీస్ స్టేషన్, బెల్గాం,
పార్వతీపురం, విజయనగరం.

**4. సహాయ**
కృషి, 2-9-119, మకరంపుర,
కరీంనగర్.

**5. మహిళా అభ్యుదయ సంస్థ**
9, ఎమ్.ఐ.జి.హెచ్.
మెహిదీపట్నం, హైదరాబాద్

**6. ఆంధ్ర మహిళా సభ కుటుంబ సలహా కేంద్రం**
ఆంధ్రమహిళా సభ హాస్పిటల్,
విద్యానగర్, హైదరాబాద్.

**7. కుటుంబ సలహా కేంద్రం**
టూ-టౌన్ పోలీస్‌స్టేషన్, జిల్లా కోర్టు
ఎదురుగా, రాజమండ్రి

**8. కుటుంబ సలహా కేంద్రం**
దేవి శ్రీదేవి సినిమా హాల్ దగ్గర, 5
టౌన్ పోలీస్ స్టేషన్, కాకినాడ

**9. కుటుంబ సలహా కేంద్రం**
మహర్షి సాంబమూర్తి సమితి,
వికలాంగుల స్కూల్,
ఎస్.వి.ఎ.ఎస్, ఆలమూరు,
తూర్పుగోదావరి.

**10. సురక్ష మహిళా సమాఖ్య**
స్వార్డ్ 11-4-22/1,
సాయిమాతా టైర్స్ రిట్రేడింగ్ దగ్గర,
మైత్రీవనం, సిద్దిపేట-502 103
మెదక్ జిల్లా

**11. జిల్లా స్త్రీ శిశు మహిళా సమాఖ్య**
సంగారెడ్డి, మెదక్

12. **నవజ్యోతి మహిళా సమాఖ్య**
రామాయంపేట, మెదక్

13. **కుటుంబ సలహా కేంద్రం**
అరుణ మహిళా మండలి, ఫేస్ 2, షెడ్ నెం. 5, ఆటోనగర్, నెల్లూరు-4.

14. **స్త్రీ చైతన్య శక్తి**
కృషి సంస్థ, శేషప్పతోట, మదనపల్లి, చిత్తూరుజిల్లా

15. **కుటుంబ సలహా కేంద్రం**
రెడ్స్, ఫారెస్ట్ ఆఫీస్ పక్కన, కదిరి, అనంతపురం 515 591

16. **కుటుంబ సలహా కేంద్రం**
కంట్రోల్ రూం, గౌలిగేరి, కర్నూలు జిల్లా.

17. **కుటుంబ సలహా కేంద్రం**
ప్రగతి ఛారిటబుల్ ట్రస్టు, ఓ.యు. గేట్, వైజాగ్.

18. **కుటుంబ / న్యాయ సలహా కేంద్రం**
మండల్ ఆఫీస్ రోడ్, ద్వారకాపేట, నర్సంపేట, వరంగల్.

19. **ప్రియదర్శిని మహిళా మండలి**
17-3-99, కరీమాబాద్, వరంగల్.

20. **జిల్లా లీగల్ ఎయిడ్ సెంటర్ .**
జిల్లా కోర్టు బిల్డింగ్స్, కర్నూలు-01

21. **కర్నూలు జిల్లా లీగల్ ఎయిడ్ సెంటర్**
41/366, మిద్దెపైన, కొత్తపేట సెంటర్, కర్నూలు.

22. **మీ సేవలో**
జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, చర్చ్ కాంపౌండ్, ఖమ్మం.

23. **కర్నూలు జిల్లా మహిళా మండలాల సమాఖ్య**
45/142-ఎ, వెంకటరమణ కాలనీ, కర్నూలు

24. **శారదాదేవి డెవలప్‌మెంట్ సమితి**
తుమ్మపాల, అనకాపల్లి మండల్, విశాఖపట్టణం-531 032.

25. **కుటుంబ సలహా కేంద్రం (పాస్)**
న్యూ మారుతినగర్, తిరుపతి.

26. **మహిళా ఐక్య వేదిక**
7-279, కోర్ట్ రోడ్, అనంతపూర్-515001.

27. **అస్మిత రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్**
స్ట్రీట్ నెం. 1, టీచర్స్ కాలనీ, ఈస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్.

28. **కుటుంబ సలహా కేంద్రం**
C/o కోవా, చార్మినార్ బస్‌డిపో దగ్గర, చార్మినార్, హైదరాబాద్.

29. **మహిళా దక్షత సమితి**
ఎన్.ఎస్.పి. ఎంప్లాయిస్ సొసైటీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్.

**30. కోస్టల్ రూరల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్**

శ్రీనివాస కాంప్లెక్స్, రైల్వేగేట్ దగ్గర,
భీమవరం, ప.గో. జిల్లా.

**31. కుటుంబ సలహా కేంద్రం**

డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్
ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.

## IV. తాత్కాలిక వసతి గృహాలు

**1. ఆల్ ఇండియా విమెన్స్ కన్ఫరెన్స్**

హనుమకొండ బ్రాంచ్, 5-8-170,
లష్కర్ బజార్, ఎద్గా దగ్గర,
హనుమకొండ-11, ఫోన్ 2544165

**2. సేవా సదనం**

విమెన్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీస్, సర్క్యూట్
గెస్ట్ హౌస్ రోడ్,
తుషార డిగ్రీ కాలేజి దగ్గర,
హనుమకొండ

**3. తాత్కాలిక వసతి గృహం**

ప్రగతి చారిటబుల్ ట్రస్టు, ఓ.యు.
గేట్, విశాఖపట్టణము.

**4. కందుకూరి వీరేశలింగం**

రాష్ట్ర శిశు సంవదన, గాంధీపురం,
రాజమండ్రి-3.

**5. కస్తూర్బా గాంధీ జాతీయ స్మారక సంస్థ**

ఆంధ్రాశాఖ, సీతానగర్, రాజమండ్రి
533 287.

**6. శ్రీ పద్మావతి తాత్కాలిక వసతి గృహం**

26/613-ఇ, రాయల్
కాంపౌండ్, రైల్వే స్టేషన్ రోడ్డు,
నంద్యాల, కర్నూలు జిల్లా.

**7. లక్ష్మీ తాత్కాలిక వసతి గృహం**

పొదల కూర్, నెల్లూరు.

**8. కస్తూర్బా గాంధీ మహిళా మండలి**

రైల్వే న్యూ కాలనీ, వైజాగ్.

**9. మహిళా దక్షత సమితి**

30-17-7, డాబా గార్డెన్స్,
విశాఖపట్టణం, ఫోన్ :
2575776

**10. పాస్**

తాత్కాలిక వసతి గృహం,
లష్కర్‌పుర, యూత్ హాస్టల్,
బాలాజీ కాలని ఎక్స్‌టెన్షన్,
తిరుపతి, చిత్తూరు.

**11. స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ**

ఎమ్.ఎస్.ఆర్. థియేటర్ దగ్గర,
చిత్తూరు.

**12. తాత్కాలిక వసతి / కుటుంబ సలహా కేంద్రం**

శ్రీ పద్మావతి మహిళా
యూనివర్సిటీ, తిరుపతి.

13. **డాన్‌ట్రోడెన్ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ**
7/353/1, భాగ్యనగర్,
కడప-516 002

14. **డా॥ అంబేద్కర్ దళిత వర్గ అభివృద్ధి సంఘం**
16/382, గాజుల స్ట్రీట్,
మాసాపేట్, కడప.

15. **సొసైటీ ఫర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్**
మైదుకూర్, కడప జిల్లా

16. **తెలుగు భారతి మహిళా మండలి**
1012, కుమ్మరవీధి,
పుంగనూరు, చిత్తూరు జిల్లా.

17. **హెల్ప్ ద విమెన్**
డోర్ నెం.69-3-17, నాగవరం,
కాకినాడ, తూ.గో. జిల్లా

18. **ఉదయశ్రీ మహిళా సమాజం**
డోర్‌నెం.4-11-6, 2వ వీధి,
నాయుడుపేట, గుంటూరు.

19. **హైదరాబాద్ జిల్లా మహిళా మండలుల సమాఖ్య**
ఫ్లాట్ నెం.409, సత్యసాయి అపార్ట్‌మెంట్, శ్రీనివాసనగర్,
అమీర్‌పేట, హైదరాబాద్.

20. **మహిళా దక్షత సమితి**
ఇ.నెం.8-3-430/1/21, ఎన్సిప్పి ఎంప్లాయిస్ సొసైటి, ఎల్లారెడ్డిగూడ,
అమీర్‌పేట, హైదరాబాద్.

21. **శ్రీ భవాని మహిళా మండలి**
6-6-37/3, కవాడిగూడ,
సికింద్రాబాద్-500 080.

22. **హైదరాబాద్ సిటీ విమెన్ వెల్ఫేర్ కౌన్సిల్**
7-70/38/బి, స్ట్రీట్ నెం.8,
మహేశ్వరినగర్, హబ్సిగూడ,
హైదరాబాద్-500 007.

23. **ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఏజన్సీ**
రైతుపేట, నందిగామ, కృష్ణాజిల్లా

24. **నవోదయ సేవా సంఘం**
అయ్యప్ప స్వామి, షాద్‌నగర్, జడ్చర్ల,
మహబూబ్‌నగర్.

25. **నివేదిత ఎడ్యుకేషన్ సొసైటీ**
కొత్తకోట, మహబూబ్‌నగర్ జిల్లా

26. **ఫాతిమా వెల్ఫేర్ సొసైటి**
గద్వాల్, మహబూబ్‌నగర్ జిల్లా

27. **భారతీయ ఆదిమజాతి సేవా సంఘం**
26-11/1247, జ్యోతినగర్,
వేదాయ పాలెం, ఎ.కె.నగర్,
నెల్లూరు.

28. **వివేకా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్**
పామూరు, ప్రకాశంజిల్లా

29. **ఎ.పి. మహిళాభ్యుదయ సంఘం**
వంటవారి [illegible], [illegible] టి.సి.

బస్టాండ్ దగ్గర, ఒంగోలు,
ప్రకాశం జిల్లా

**30. ప్రియదర్శిని సర్వీస్ ఆర్గనైజేషన్**
ఇ.నెం.45-55-9,
సాలిగ్రామపురం, విశాఖపట్నం-44.

**31. మహాలక్ష్మి వెల్ఫేర్ సొసైటీ**
5-8-10, కక్కిని వీధి,
విజయనగరం.

## V. మహిళా ప్రాంగణాలు

**1. తెలుగు బాల మహిళా ప్రాంగణం**
బొమ్మూరు, రాజమండ్రి రూరల్,
తూ.గో. జిల్లా

**2. తెలుగు బాల మహిళా ప్రాంగణం**
ఫైన్ ఆపిల్ కాలని, సింహాచలం,
వైజాగ్

**3. తెలుగు బాల మహిళా ప్రాంగణం**
ఆల్విన్ కాలనీ దగ్గర, సంగారెడ్డి,
మెదక్ జిల్లా

**4. తెలుగు బాల మహిళా ప్రాంగణం**
గాంధీనగర్, ఎ.కె.నగర్,
పోస్టు, నెల్లూరు-4.

**5. తెలుగు బాల మహిళా ప్రాంగణం**
టేకులపల్లి, ఖమ్మం.

**6. తెలుగు బాల మహిళా ప్రాంగణం**
2-9-119, మొకరంపుర,
కరీంనగర్.

**7. తెలుగు బాల మహిళా ప్రాంగణం**
ఎస్.టి.వి.నగర్. తిరుపతి,
తిరుచునాపూర్ రోడ్.

## VI. బాల సదనాలు

**1. బాల సదనం బాలికల హాస్టల్**
ములుగు, గ్రామ పంచాయితీ దగ్గర, వరంగల్.

**2. బాల సదనం**
5-9-72/73, క్రిష్ణపుర, హనుమకొండ.

**3. బాల సదనం**
నర్సంపేట, వరంగల్.

పై జిల్లా సలహా కేంద్రాలతో బాటుగా జిల్లాలోని ఇతర ప్రాంతాలలో మరిన్ని సలహా కేంద్రాలున్నాయి. వాటి వివరాలకు ఆయా జిల్లా సలహా కేంద్రాలను సంప్రదించగలరు.

# Women Organisation List

**Samajika Vikasa Kendram**
Ms. S. Bharathi
Sarvakote-532 426
Srikakulam

**Mahila Vikas Kendra**
Ms. Uma Devi
Municipal Corporation of Vijayawada
Main Building (MCV)
Vijayawada - 520 001

**Sravani Charitable Organisation**
Ms. K. Lakshmi Devi
Kothaveedhi
Narsipatnam-531 116
Visakhapatnam

**The Director**
Grameena Vikas Samithi
Reg. No.;60/90,
6-8-947, NGO's Colony
Tirupathi - 517 507

**RADS**
Ms. G. Satyavathi
H.No.4-1-704/1/A
BTS Colony,
Near Shiva Ram Nagar Colony
Near Overhead Water Tank
Vikarabad-501 101
Cell : 9440002079
Email:satyavathi_radsvkb@rediffmail.com

**Street Shakti Sanghatana**
D. Suseela
6-8-1037, NGO Colony
K.T. Road Tirupathi - 517 501
Chittoor

**RISE**
Dr. P. Nirmala Devi
6-8-1037, NGO Colony,
K.T. Road, Tirupathi - 517 532

**Timbaktu Collective**
Ms. Mary Vattamattam
Chennokothapalli
Ananthapur District.

**Rural Awareness' Society**
Ms.C. Victoria
D.No.1-86, Puthalopattu Mandal
Phone : 08572-270253

**Samata Hakkula Samgham**
Sr. Alphonsa
Good Shepherd Sisters
Amaravathi - 522 020
Guntur

**Girijana Deepika**
Ms J. Savitri/N.Kantham
D. Bheemavaram
Addateegale Mandalam
East Godavari

**Chaitanya Shravanthi**
Ms. S. Latha
Gudem (M.D) Post
Vishakapatnam, Pin-531133
Phone : 95891 2509061

**Girijana Seema Welfare Association**
Ms. P. Jyothi
Chinthuru (M.D.) Post
Khammam District, Pin :507126
Tel : 08748-285206

**RDS**
Ms. S. Suseela
Door No.III - 145-8A-12-1-3,
Prasanth Nagar
Madanapalle, Chittoor District
Phone : 227016

**Dalit Women Forum**
10-5-751, Sainagar,
Thukaram Gate, Sec-bad-17
Ph : 9347233546
Contact : Vijaya Kumari

**REDS**
#1-1160-1E,
MP Ramachandra Reddy Buildings
MP Street, Kadiri-515591
Ananthapur District
Phone : 08494-223622,
Cell : 9440017188
Contact : Ms. C. Bhanuja

**Samatha Mahila Samakhya**
Alamuru-533 233
East Godavari Dist.
Ph : 08855-278993
Contact : Ms.M. Nagamani

**STEP**
5-Marri Ram Reddy Colony,
Old Bowenpally, Secunderabad-17.
Ph : 040-27953252, 9849308816
Contact Person : Ms. Amal Charles

**SUN**
Plot No.183, Greenfields,
Khanajiguda, Trimulgherry,
Secunderabad-500 015.
Ph : 27793936
Contact : Ms. P. Mary Alphonsa

**MASS**
Flat No.207, Mount Meru Apartments,
Road No.7, Banjara Hills, Hyd-34.
Phone : 040-23358253
Contact : Ms. Neeraja

**DROPS**
D.No.6/195, Chinnamandem,
Kadapa-5126214
Ph:08561-244133,
Mobile : 9346634903
contact Person B. Suguna

**CRSD**
12/640-GK-14,
SBI Lakshminarasaiah Colony,
Near Housing Board
Ananthapur - 515 001.
Ph : 08554-246872, 226082
Contact : Hilde Brace Coelho

**Gramina Mahila Mandali**
Solipet (V), Cheekatimamidi (Post)
Nalgonda Dist-500 116
Ph : 08685-289095
Contact : D. Vijayalakshmi

**PEACE**
Near SINS Degree College
Bhongir, Nalgonda-508116
Ph : 08685-242042, 243646
Contact : Aruna

**Mari**
1-8-499, Balasamudram
Behind Ekasila Park
Hanumakonda,
Warangal - 506 001.
Ph : 0870-2571208.
Contact : Ramajyothi

**Speak India**
Puligilapadu-524408
Rapur Mandal, Nellore Dist.
Ph : 08621-226151, 226189
Contact : shafunnisa Begum

**Prajwala**
20-4-34, 2nd Floor,
Behind Charminar Bus Stop,
Hyderabad - 2
Ph : 24510290
Contact : Dr. Sunitha Krishnan

**Anveshi Research Centre for Women's Studies**
2-2-18/18/4/34,
Durgabai Deshmukh Colony,
Baghamberpet, Hyd-13
Tel : 27423690

**Asmitha Resource Center for Women**
# 10-3-96, Flat No.283, 4th Floor
St.No.6, Teachers Colony
East Marredpalli, Sec-bad-26
Ph : 040-27733251/27733229
E-mail : asmitacollective@sancharnet.in

**Gender Desk**
Centre for World Solidarity
H.No.12-13-438, Street No.1,
Tarnaka, Secunderabad
Tel : 27007906, 27018257,
27014301
E-mail : cwsy@hd1.vsnl.net.in

**Ankuram**
H.No.725, St.No.9, Lane No.2,
Tarnaka-500 017, Secunderabad
Tel : 27017446
Email : ankuram@yahoo.com

**Antra**
B.135, Sainikpuri
Secunderabad-500 094
Tel : 27113167

**A.P. Mahila Samata Society**
39, Aravind Nagar Colony
Domalguda, Hyderabad-500 029
Tel : 27600258, 27630057
E-mail : apmahilasamatha@sify.com
apmahilasamatha@net4india.com

**Pragathi Sheela Mahila Sangham**
Plot 658, 7th Lane
Marx Bhavan, Vidya Nagar
Hyderabad - 44
Off : 27607884
Contact : Sandhya V(98490 18471)

**A.P. Mahila Samakhya**
Flat No.309, Amrutha Estates
Himayath Nagar, Hyderabad-29
Ms. Pasya Padma
Tel : 23261638

**AIDWA**
1-1-9/10,
Jawahar Nagar
Opp. Lane to Lepakshi
RTC Cross Roads
Hyderabad-500 020
Ms. Punyavathi
Tel : 27605845

**A.P. Chaitanya Mahila Samakhya**
#3-6-779/6, St.No.14,
Himayat Nagar, Hyderabad-29.
Phone : 040-27625245
Contact : B. Jyothi

**A.P. Women's Network**
12-13-441, St.No.1
Taranaka,
Secunderabad-500 017.
Tel : 27014394

**Action Aid**
Ms. Sandhya
E-9, Vikrampuri Colony
Kharkhana, Behind Food World
Secunderabad-500 009
E-mail:rohyd@actionaidindia.org

**Women's Resource and Welfare Association**
Shaheen
H.No.23-3-540
Baqshi Bazar, Sultan Shahi
Hyderabad 500 265
Phone : 24386994

**Sahanivasa**
Ms. P. Suria Rajini
Post Box No.47 D.No.22-977/1,
Morganipalle Road,
Chittoor-517 001
Cell : 9949060038
Email : sahanivasa@sancharnet.in

**Sannihita**
#F-89, RBI Staff Quarters
Musheerabad
Hyderabad-20
Cell : 9246573978
Contact : V. Usha Rani
E-mail : sannihitaindia@yahoo.com

**MEOS**
#1-1-701, R.K. Nagar
Ananthapur-515 004
Phone : 08554-232643, 276086
Contact : Ms. Surya Kumari

**SABALA**
D.No.21/21/9/22,
Yammiganur Cross
Bundimetta, Adoni 518 301
Kurnool dist.
Phone : 08518-221372
Contact : Ms. U. Radha Priyadarshini

**Krushi Samastha**
XVI-621-4-1, Seshappathota
Madanapalli-517 325
Chittoor Dist.
Phone : 08571-231253
Cell : 9346636779
Contact : Ms. Jaya Lakshmi

**PORD**
#3-145-12B, Opp. Naik Hospital,
Venkataramana Street, Kadiri Road,
madanapalli-517 325
Cell : 9440393453, Ph : 08571-283163
Contact : Ms. J. lalithamma, Director

**SWEADI**
Voluntary Org.,
H.No.16-10-1443, Shivanagar,
Warangal Dist. - 506 332
Cell : 9440412276, Ph : 0870-2885485
Contact Person : Ms. Dildar Sultana

**SEREDE**
Flat No.204, Pavani Lakeview
Apartments,
Bollaram Road, Miyapur
Cell : 9440679486
Contact : Ms. V. Lalithakumar

**SWARD**
Near Sai Matha Tyres Retrading Co.,
Maithrivanam, Siddipet,
Medak-502103
Cell : 9440380226, Ph : 08457-231437
Contact : Ms. Shivakumari

**Swashakti**
C.G.C.F.St. No.9, Sharada Nagar
Anakapalli, Vizag Dist.
Ph : 08924-230059
Contact : Ms. T. Nageswari

**Sabala (SDS)**
#25-41-164, Lakshmidevi Pet,
Near Laxmi Talkies
Visakhapatnam - 530001
Cell : 9440622891,
Ph : 0891-2724881, 2560563
Contact : Ms. K. Saraswathi

**Mythri**
Opp. Telephone Exchange
College Kothuru,
Anakapalli-53003.
Visakhapatnam Dist.
PH : 08924-231137
Contact : Ms. T. Annapurna

**NEEDS**
26-1-662, Bhaktavatsala Nagar,
Near Water Tank, Nellore-524004
Cell : 9440279088, Ph : 0861-2330967
Contact : Ms. Anuradha

**DAWN**
Kuchipuri-522313
Amruthaluru (Mdl.)
Guntur (Dist.)
Tenali DTDC,
Cell : 9440585573
Contact : Ms. K. Ratna Kumari

**ROSES**
18-16-17, Sainagar Colony
Near Town Railway Station
Kothavalasa, Parvathipuram,
Vizayanagaram Dist.
Ph : 08963-222982
Contact : Ms. Nagamani

**Mahila Margadarshi**
Plot No.15, Behind Sai Temple,
Visakha-B Colony,
Srikakulam-532001
Ph : 08942-224162,
Mobile : 9440955172
Contact : Ms. A.N. Lakshmi Kumari

**గృహ హింసపై తొలి తీర్పు - భార్యకు నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశం**

రాష్ట్రంలో గృహ హింస చట్టం కింద తొలి తీర్పు వెలువడింది. కోక రామకృష్ణ(53) 2005 డిసెంబరు 12న తన బంధువుల సమక్షంలో మల్లీశ్వరిని పెళ్ళి చేసుకున్నాడు. కొన్నాళ్లు కాపురం సవ్యంగానే సాగింది. భార్య మల్లీశ్వరికి అనుమానం వచ్చి తన భర్త రామకృష్ణను అంతకు ముందే పెళ్లి చేసుకున్నావా అని అడిగితే నిజమేనని ఒప్పుకున్నాడు. తనకు ముందే ఈ విషయం ఎందుకు తెలపలేదని నిలదీసింది. అప్పటినుంచి రామకృష్ణ మల్లీశ్వరిని శారీరంకంగా, మానసికంగా వేధించడం మొదలుపెట్టాడు. ఈ సంఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో దాఖలు చేశారు. ఇరువైపుల వాదనలు విన్న సైబరాబాద్ మూడో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ మల్లీశ్వరికి 5 లక్షల రూపాయాలు చెల్లించాలని రామకృష్ణను ఆదేశించారు.

# కుటుంబ హింసనుంచి మహిళలకు రక్షణ చట్టం, 2005

## చాప్టర్ - 1

1. ఈ చట్టం పేరేమిటి?

కుటుంబ హింసనుంచి మహిళలకు రక్షణ చట్టం, 2005.

2. దీని పరిధి ఏమిటి?

జమ్మూకాశ్మీర్ రాష్ట్రం మినహా భారతదేశం మొత్తానికి వర్తిస్తుంది.

ఈ చట్టం ఎప్పటినుంచి అమలులోకి వచ్చింది?

ఈ చట్టం 2006 అక్టోబర్ 26న అమలులోకి వచ్చింది.

ఈ చట్టంలోని ముఖ్యమైన నిర్వచనాలు ఏమిటి?

ఎ) 'బాధితురాలు' అంటే, ఒక వ్యక్తితో కుటుంబ సంబంధంలో వుండి, ప్రతివాదిచేత కుటుంబ హింసకు గురయ్యానని ఆరోపించే ఏ మహిళ అయినా.

బి) పిల్లలు అంటే 18 ఏళ్ళ లోపువారెవరైనా దత్తత ద్వారా, సవతి బిడ్డగా లేదా సంరక్షణలో ఉన్న పిల్లలు.

సి) "పరిహార ఉత్తర్వు" అంటే ఈ చట్టంలోని సెక్షన్ 22 ప్రకారం జారీచేసే ఉత్తర్వు.

డి) "ఆధీన (కస్టడీ) ఉత్తర్వు" అంటే, సెక్షన్ 21 ప్రకారం జారీ చేసే ఉత్తర్వు.

ఇ) "కుటుంబ సంఘటన నివేదిక" అంటే, కుటుంబ హింస జరిగినట్లు బాధితురాలు ఇచ్చే ఫిర్యాదుపై నిర్ణీత పత్రం (ఫాం) లో తయారు చేసే నివేదిక.

ఎఫ్) 'కుటుంబ సంబంధం' అంటే జన్మతః లేదా రక్త సంబంధం, వివాహం, పెళ్ళి తరహా సంబంధం, దత్తత, లేదా ఉమ్మడి కుటుంబంగా కలిసి వుండే కుటుంబ సభ్యులు ఒకే ఇంట్లో ప్రస్తుతం కలసి వున్న లేదా, గతంలో కలిసి వున్న ఇద్దరి మధ్య సంబంధం.

జి) "కుటుంబ హింస" కు, ఈ చట్టంలోని సెక్షన్ 3లో ఇచ్చిన నిర్వచనమే వర్తిస్తుంది.

హెచ్) "వరకట్నం" అంటే, వరకట్న నిషేధ చట్టం, 1961లోని సెక్షన్ 2లో వివరించిన ప్రకారమే వర్తిస్తుంది.

ఐ) 'మేజిస్ట్రేట్' అంటే, బాధితురాలు ప్రస్తుతం నివశించే ప్రదేశం, ఇతర విధంగాగాని, ప్రతివాది నివశించే ప్రదేశం లేదా కుటుంబ హింస జరిగినట్లు చెప్పే ప్రదేశపు పరిధిపై క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973 పరిధి కలిగి వున్న ఒకటవ తరగతి జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ లేదా, పరిస్థితిని బట్టి, మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్.

జె) 'వైద్య సదుపాయం' అంటే, ఈ చట్టం ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవల నిమిత్తం గుర్తించే వైద్య సేవల కేంద్రం.

కె) "ఆర్థిక ఉపశమనం" అంటే, కుటుంబ హింసవల్ల బాధితురాలికి జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు, అయిన ఖర్చులను భరించేందుకు ఈ చట్టం కింద దాఖలైన దరఖాస్తుననుసరించి, కేసు విచారణ సమయంలో ఎప్పుడైనా, బాధితురాలికి పరిహారం చెల్లించమని ప్రతివాదికి మేజిస్ట్రేట్ జారీ చేసే ఆదేశం.

ఎల్) 'నోటిఫికేషన్' అంటే, అధికార గెజిట్‌లో ప్రచురించే ఒక నోటిఫికేషన్ (ప్రకటన).

ఎమ్) 'నిర్దేశిత' అంటే, ఈ చట్టం కింద రూపొందించిన నిబంధనల ప్రకారం 'నిర్దేశించిన' విధంగా.

ఎన్) 'రక్షణాధికారి' అంటే, ఈ చట్టంలోని సెక్షన్ 8, సబ్-సెక్షన్ (1) కింద రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి.

ఒ) 'రక్షణ ఉత్తర్వు' అంటే, సెక్షన్ 18లోని కింద జారీచేసిన ఒక ఉత్తర్వు.

పి) 'నివాస ఉత్తర్వు' అంటే, సెక్షన్ 19లోని సబ్-సెక్షన్ (1) కింద మంజూరు చేసే ఉత్తర్వు.

క్యు) 'ప్రతివాది' అంటే, బాధితురాలితో కుటుంబ సంబంధం కలిగి వుండి, ఏ మేజర్ పురుషునికి వ్యతిరేకంగానయితే బాధిత మహిళ ఉపశమన ఉత్తర్వులు కోరారో వారు.

ఆర్) 'సేవలందించేవారు' అంటే, ఈ చట్టం సెక్షన్ 10లోని సబ్ సెక్షన్ (1) కింద నమోదు చేసుకున్న ఏ సంస్థ అయినా.

ఎస్) 'కలసి ఉన్న ఇల్లు' అంటే, బాధితురాలు కుటుంబ సంబంధం ద్వారా ఒంటరిగాగాని, లేదా, ప్రతివాదితో కలిసిగాని జీవిస్తున్న లేదా గతంలో జీవించిన ఇద్దరి సొంత లేదా అద్దె ఇల్లు, లేదా వారిద్దరికీ లేదా, ఇద్దరిలో ఎవరికైనా దానిపై ఉమ్మడిగా లేదా ఒక్కరే హక్కులేదా, అధికారం లేదా వాటా కలిగి ఉన్న ఇల్లు - లేదా, ప్రతివాది కుటుంబపు ఉమ్మడి ఆదాయం-ప్రతివాదికి లేదా, బాధితురాల్ని ఆ ఇంటిలో హక్కు, ప్రయోజనం లేదా అధికారం వుందా, లేదా అనే దానితో సంబంధం లేకుండా.

టి) 'షెల్టర్ హోం' అంటే, ఈ చట్టం ప్రయోజనాలకోసం 'షెల్టర్ హోం' గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే ఏ షెల్టర్ హోం అయినా.

## చాప్టర్ -2

## కుటుంబ హింస

**3. కుటుంబ హింసకు నిర్వచనం ఏమిటి?**

ఈ చట్టం కింద, ఈ కింది ఫలితాలను కలిగించే ప్రతివాది చర్యలేవైనా కుటుంబ హింస కిందికి వస్తాయి.

ఎ) బాధితురాలి ఆరోగ్యం, భద్రత, శరీరభాగం, సంక్షేమం, శారీరకంగా గాని, మానసికంగా గాని-హాని లేదా గాయం కలిగించడం, లేదా అలా చేసేందుకు ఉద్యుక్తులు కావడం, భౌతిక, లైంగిక, మాటలు, భావోద్వేగ, ఆర్థిక దుర్వినియోగం, లేదా

బి) చట్ట విరుద్ధంగా కట్నం, లేదా ఇతర ఆస్థి లేదా, విలువైన వస్తువులకోసం ఆమెను లేదా ఆమెకి సంబంధించిన వ్యక్తిని లొంగదీసుకోవడం కోసం ఆమెకు హాని చేయడం, వేధించడం లేదా బెదిరించడం లేదా

సి) క్లాజ్ (ఎ) లేదా క్లాజ్ (బి) ఉదహరించిన ఏ విధంగానైనా బాదితురాలిని, లేదా ఆమెకు సంబంధించిన వారిని బెదిరించడం లేదా,

డి) బాధితురాలికి మరే ఇతర విధంగానైనా శారీరక, లేదా మానసిక గాయం, లేదా, హాని కలిగించడం.

వివరణ : ఈ సెక్షన్ కోసం:

**1) 'శారీరక దుర్వినియోగం' అంటే ఏమిటి?**

శరీరానికి నొప్పి, హాని, ప్రాణహాని, శరీర భాగానికి హాని, లేదా ఆరోగ్యానికి హాని లేదా, బాధితురాలి ఆరోగ్యాన్ని లేదా అభివృద్ధిని విఘాత పరచడం వంటి నష్టం కలిగించే ఏ ప్రవర్తన (చర్య) అయినా....దౌర్జన్యం, నేరపూరిత చొరబాటు, నేరపూరిత శక్తి ప్రయోగం.

**2) 'లైంగిక దుర్వినియోగం' అంటే ఏమిటి?**

మహిళలకు ఇబ్బంది కలిగించే, అవమానపరిచే, కించపరిచే లేదా ఏవిధంగానైనా ఆమె గౌరవానికి భంగం కలిగించే ఏదైనా లైంగిక చర్య.

**3) మాటల, భావోద్రేక దుర్వినియోగం అంటే ఏమిటి?**

ఎ) అవమానాలు, హేళన, చిన్నబుచ్చడం, మారుపేర్లతో పిలవడం, ప్రత్యేకించి

పిల్లలులేని తనాన్నో మగపిల్లలు లేని తనాన్నో అవమానించడం లేదా హేళన చేయడం.

బి) బాధితురాలికి ఇష్టమైన వ్యక్తికి శారీరక నొప్పి కలిగిస్తానని అదేపనిగా బెదిరించడం.

4) **ఆర్థిక దుర్వినియోగం అంటే ఏమిటి?**

ఎ) ఏదైనా చట్ట ప్రకారం, లేదా, సాంప్రదాయం ప్రకారం, లేదా కోర్టు ఉత్తర్వు ప్రకారం, లేదా మరే ఇతర విధంగా బాధితురాలికి ఉన్న ఆర్థిక, నగదు హక్కును ఆమెకు దక్కకుండా చేయడం (నిరాకరించడం), లేదా, బాధితురాలు ఆమె పిల్లల కుటుంబ అవసరాలకు – వీటికి మాత్రమే పరిమితం కాకుండా ఇతర అవసరాలకు కూడా – కావలసిన డబ్బును స్త్రీ ధనం, బాధితురాలు ఒక్కరే లేదా బాధితురాలూ ప్రతివాది ఇద్దరూ ఉమ్మడిగా కలిగి ఉన్న ఉమ్మడి ఆస్థిని, లేదా వారు కలసి వుండే ఇంటి అద్దెను, కుటుంబ నిర్వహణ వ్యయాన్ని ఆమెకు ఇవ్వకపోవడం.

బి) బాధితురాలు సంబంధం వున్న, లేదా, కుటుంబ సంబంధం ద్వారా ఆమెకి కూడా చెందిన, లేదా, బాధితురాలికి, ఆమె పిల్లలకి న్యాయబద్ధంగా అవసరం వుండే ఇంటి వస్తువులు, స్థిర, చర ఆస్థులు, విలువైన వస్తువులు, షెర్లు, సెక్యూరిటీలు, బాండ్లు, వగైరా, ఇతర ఆస్థులు, స్త్రీధనం, బాధితురాలి సొంత లేదా ఉమ్మడి ఆస్థి ఏదైనా విక్రయించడం.

సి) బాధితురాలు కలసివుండే ఇంటితో సహా హక్కు వున్న వనరులు సదుపాయాలను ఉపయోగించుకోనీయక పోవడం లేదా పరిమితులు విధించడం.

## చాప్టర్ – 3

## రక్షణాధికారుల, సేవలందించేవారి అధికారాలు, విధులు

4. **రక్షణాధికారికి సమాచారం ఎలా? సమాచారం ఇచ్చినవారిపై బాధ్యతలేమిటి?**

1) ఒక కుటుంబ హింసా సంఘటన కొంతకాలంగా జరుగుతూ వుందని గాని, ప్రస్తుతం జరుగుతోందని గాని లేదా జరిగే అవకాశం వుందని గాని విశ్వసించడానికి తగిన కారణం కలిగిన వ్యక్తి, ఆ సమాచారాన్ని సంబంధిత రక్షణ అధికారికి ఇవ్వవచ్చు.

2) మంచి ఉద్దేశంతో సబ్–సెక్షన్ (1) కింద సమాచారం ఇచ్చే ఏ వ్యక్తిపైనా సివిల్ లేదా క్రిమినల్ పరమైన బాధ్యతలేవి వుండవు.

**5. పోలీసు అధికారులు, సేవలందించే వారు, మేజిస్ట్రేట్ల విధులు :-**

కుటుంబ హింస గురించి ఫిర్యాదు అందుకున్న లేదా, సంఘటన జరిగిన ప్రదేశంలో ఉన్న లేదా సంఘటన గురించి తనకు సమాచారం అందినపుడు, పోలీసు అధికారి, రక్షణాధికారి, సేవలందించేవారు లేదా మేజిస్ట్రేటు, బాధితురాలికి ఈ కింది విషయాలు తెలియజేయాలి.

ఎ) రక్షణ ఉత్తర్వు, ఆర్థిక ఉపశమనం కోసం ఉత్తర్వు, పిల్లల కస్టడీ ఉత్తర్వు, ఇంటిలో వుండేందుకు ఉత్తర్వు, పరిహారం ఉత్తర్వులలో ఏవైనా లేదా ఒకటికంటే ఎక్కువ ఉత్తర్వుల ద్వారా ఉపశమనం పొందవచ్చని;

బి) సేవలందించే వారి సేవల గురించి,

సి) రక్షణాధికారి సేవల గురించి,

డి) లీగల్ సర్వీసెస్ అధారిటీ చట్టం, 1987 కింద ఆమెకు ఉచిత న్యాయసేవలు అందుతాయని,

ఇ) అవసరమైతే, భారత శిక్షాస్మృతి (ఐపిసి) లోని సెక్షన్ 498 ఎ కింద ఆమె ఫిర్యాదు చేసుకునే హక్కు వుందని.

ఒక కాగ్నిజబుల్ నేరం జరిగినపుడు, చట్టప్రకారం చర్య తీసుకోవలసిన బాధ్యత నుంచి పోలీసు అధికారిని విముక్తి చేసేలా ఈ చట్టంలోని దేనినీ తప్పుగా అర్థం చేసుకునే వీలులేదు.

**6. షెల్టర్ హోంల విధులు ఏమిటి?**

బాధితురాలికి ఆశ్రయం కావాలని కోరుతూ ఒక బాధితురాలు, లేదా ఆమె తరపున రక్షణాధికారి, లేదా సేవలందించేవారు షెల్టర్ హోం ఇన్‌ఛార్జికి దరఖాస్తు చేస్తే, ఇన్‌ఛార్జి ఆమెకు విధిగా ఆ హోంలో ఆశ్రయం కల్పించాలి.

**7. వైద్య, సేవల కేంద్రాల విధులు ఏమిటి?**

బాధితురాలు, లేదా ఆమె తరపున రక్షణాధికారి లేదా సేవలందించేవారు ఆమెకు వైద్య సహాయం కావాలని కోరుతూ వైద్య సేవల కేంద్రానికి దరఖాస్తు చేస్తే, ఆ ఇన్‌ఛార్జి ఆమెకు విధిగా వైద్య సహాయం అందించాలి.

**8. రక్షణాధికారులు ఎలా నియమితులవుతారు?**

1) ప్రతి జిల్లాలో అవసరమైనంత మంది రక్షణాధికారులను, ప్రభుత్వం నిర్ణయించిన సంఖ్యలో, ఒక నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. ఈ చట్టం

కింద ఏ ప్రాంతాలలో/ ప్రాంతాలలో విధులు నిర్వర్తిస్తారో ప్రకటిస్తుంది.

2) రక్షణాధికారులు వీలైనంత వరకు మహిళలై వుండాలి, నిర్దేశించిన అర్హతానుభవాలు కలిగి వుండాలి.

3) రక్షణాధికారి, వారి కింది సిబ్బంది సర్వీసు నిబంధనలను రూపొందించాలి.

**9. రక్షణాధికారుల విధులు ఏమిటి?**

ఎ) ఈ చట్టం కింద మేజిస్ట్రేట్ బాధ్యతలను నిర్వర్తించడంలో సహకరించాలి.

బి) ఒక కుటుంబ హింస జరిగినట్లు ఫిర్యాదు అందగానే, కుటుంబ సంఘటన నివేదికను తయారు చేసి, మేజిస్ట్రేట్‌కి నివేదించాలి, వాటి నకళ్ళను సంబంధిత ప్రాంత పోలీసు స్టేషన్‌కు సేవలందించేవారికి పంపాలి.

సి) బాధితురాలు కోరిన ఉపశమనాల ప్రకారం రక్షణ ఉత్తర్వుల జారీకోసం మేజిస్ట్రేట్‌కి తగిన విధంగా దరఖాస్తు చేయాలి.

డి) లీగల్ సర్వీసెస్ అధారిటీస్ చట్టం, 1987 ప్రకారం బాధితురాలికి న్యాయ సహాయం అందేలా చూడాలి, ఫిర్యాదులు చేయడానికి నిర్దేశించిన దరఖాస్తులు ఉచితంగా అందేలా ఏర్పాటు చేయాలి.

ఇ) మేజిస్ట్రేట్ పరిధిలోని ప్రాంతాలలో న్యాయసేవలు, కౌన్సిలింగ్, ఆశ్రయం, వైద్యసేవలు అందిచేవారి జాబితాను నిర్వహించాలి.

ఎఫ్) బాధితురాలు కోరితే సురక్షితమైన షెల్టర్ హోంలో ఆమెకు ఆశ్రయం కల్పించి, అలా ఆశ్రయం కల్పించిన వివరాల నివేదికను స్థానిక పోలీస్ స్టేషన్, మేజిస్ట్రేట్‌కి అందజేయాలి.

జి) బాధితురాలికి శరీరంపై గాయాలైతే, ఆమెకు వైద్య పరీక్షలు జరిపించి, వైద్య పరీక్షల నివేదికను కుటుంబ హింస జరిగిన ప్రాంతంపై పరిధి ఉన్న మేజిస్ట్రేట్‌కి, పోలీసు స్టేషన్‌కి పంపాలి.

హెచ్) సెక్షన్ 20 కింద జారీ అయిన ఆర్థిక ఉత్తర్వు సిఆర్‌పిసి, 1973 ప్రకారం నిర్దేశించిన పద్ధతిలో అమలయ్యేలా చూడాలి.

ఐ) నిర్దేశించిన ఇతర విధులను నిర్వర్తించాలి.

2) రక్షణాధికారి మేజిస్ట్రేట్ నియంత్రణ, పర్యవేక్షణలో వుంటారు. మేజిస్ట్రేట్, ప్రభుత్వం ఇద్దరూ ఈ చట్టం కింద తనపై మోపిన బాధ్యతలను నిర్వర్తించాలి.

**10. సేవలు అందించేవారు ఎవరు?**

1) న్యాయ సహాయం, వైద్య, ఆర్థిక లేదా మరే ఇతరమైన చట్టబద్ధ మార్గాల ద్వారా మహిళల హక్కులు, ప్రయోజనాలను పరిరక్షించడం కోసం సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం, 1860 కింద రిజిష్టర్ అయిన స్వచ్ఛంద సంస్థలు, కంపెనీల చట్టం 1956 కింద లేదా అమలులో ఉన్న మరే ఇతర చట్టం కింద రిజిష్టర్ అయిన కంపెనీలు ఈ చట్టం కింద సేవలందించేవారుగా నమోదు చేసుకోవచ్చు.

2) సబ్-సెక్షన్ (1) కింద రిజిష్టర్ అయిన సేవలందించే వారికి ఈ కింది అధికారాలు వుంటాయి.

ఎ) బాధితురాలు కోరితే, కుటుంబ హింస సంఘటన నివేదికను నిర్ణీత రూపంలో తయారు చేసి, సంఘటన జరిగిన ప్రాంతంపై అజమాయిషి ఉన్న మేజిస్ట్రేట్‌కి, రక్షణాధికారికి పంపాలి.

బి) బాధితురాలికి వైద్య పరీక్షలు జరిపించి, మెడికల్ రిపోర్టు కాపీని సంఘటన జరిగిన ప్రాంత పరిధికి చెందిన రక్షణాధికారికి, పోలీసు స్టేషన్‌కి పంపాలి.

సి) బాధితురాలు కోరితే, ఆమెకు ఒక షెల్టర్ హోంలో ఆశ్రయం లభించేలా చూడాలి, షెల్టర్ హోంలో ఆమెను చేర్పిన విషయమై నివేదికను కుటుంబ హింస సంఘటన జరిగిన ప్రాంత పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలి..

3) ఈ చట్టం కింద కుటుంబ హింసను నిరోధించడానికి మంచి ఉద్దేశంతో ఏ పని చేసినా, చేయబోయినా, సేవలందించే సంస్థ లేదా ఆ సంస్థ సభ్యులపై ఏ విధమైన దావాలు, ప్రాసిక్యూషన్, మరే ఇతర చట్టపరమైన చర్యలు తీసుకునే వీలు లేదు.

**11. ప్రభుత్వ విధులు ఏమిటి?**

కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు, ఈ కింది విధంగా చూసేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలి.

ఎ) టెలివిజన్ రేడియో, పత్రికలలో తరచుగా ప్రచారం చేయడం ద్వారా ఈ చట్టం గురించి విస్తృత ప్రచారం చేయాలి.

బి) ఈ చట్టంలోని అంశాలపై పోలీసు అధికారులు, న్యాయసేవల సభ్యులతో సహా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు క్రమపద్ధతిలో శిక్షణ, అవగాహన కల్పించాలి.

సి) న్యాయశాఖ, హోం శాఖ, శాంతి భద్రతలు, ఆరోగ్యం, మానవ వనరులు,

సంబంధిత మంత్రిత్వ శాఖలు కుటుంబ హింసకు సంబంధించి అందించే సేవల మధ్య ప్రభావవంతమైన సమన్వయం ఏర్పరచి, క్రమ పద్ధతిలో సమీక్షలు జరిగేలా చూడాలి.

డి) ఈ చట్టం కింద మహిళలకు సేవలందించేందుకు వివిధ మంత్రిత్వ శాఖలు, కోర్టులన్నిటిలో ప్రొటోకాల్స్ రూపొంది, అమలయ్యేలా చూడాలి.

**ఉపశమన ఉత్తర్వులు పొందే విధానం**

**12. మేజిస్ట్రేట్‌కి దరఖాస్తు ఎలా చేయాలి?**

1) బాధితురాలు, లేదా ఆమె తరపున రక్షణాధికారి లేదా మరే ఇతర వ్యక్తి అయినా, ఈ చట్టం కింద ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఉపశమనాల కోసం మేజిస్ట్రేట్‌కి దరఖాస్తు చేయవచ్చు. ఈ దరఖాస్తుపై ఉత్తర్వులు జారీ చేసేముందు, మేజిస్ట్రేట్, రక్షణాధికారి నుంచి లేదా సేవలందించే వారినుంచి కుటుంబ నివేదికను పరిగణనలోకి తీసుకోవాలి.

2) సబ్–సెక్షన్ (1) కింద కోరే ఉపశమనాలలో, ప్రతివాది (బాధ్యుడు) కుటుంబ హింసకు పాల్పడటం వల్ల బాధితురాలికి కలిగిన గాయాలకు నష్టపరిహారం లేదా పరువు నష్టం (కాంపెన్సేషన్ ఆర్ డామేజస్) కోసం ఆ వ్యక్తి (బాధితురాలు) దావా వేయడానికి గల హక్కుపట్ల ముందస్తు అభిప్రాయమేమి లేకుండా, నష్టపరిహారం లేదా పరువునష్టం చెల్లింపుకోసం ఉత్తర్వు కావాలని కూడా దరఖాస్తు చేయవచ్చు. బాధితురాలికి అనుకూలంగా పరిహారం లేదా నష్టం మొత్తాన్ని చెల్లించడానికి ఏదైనా కోర్టు డిక్రీ జారీ చేసి వుంటే, ఈ చట్టం కింద మేజిస్ట్రేట్ జారీ చేసిన ఆదేశం ప్రకారం పరిహారం నష్టం మొత్తాన్ని చెల్లించినా లేక చెల్లించవలసి ఉన్నా, ఈ మొత్తాన్ని డిక్రీలోని మొత్తం నుంచి మినహాయించి, సిఆర్‌పిసి, 1908 లేదా ప్రస్తుతం అమలులో ఉన్న మరే ఇతర చట్టం నిర్దేశాలతో ప్రమేయం లేకుండా, ఇంకా ఏమైనా మిగిలి వుంటే, ఆ సొమ్మును వసూలు చేయించేలా డిక్రీని అమలు చేయాలి.

3) సబ్–సెక్షన్ (1) కింద ప్రతి దరఖాస్తు నిర్ణీత పత్రంలో, లేదా దానికి వీలైనంత దగ్గరగా వుండాలి.

4) దరఖాస్తు కోర్టుకి అందిన నాటినుంచి సాధారణంగా మూడు రోజులు దాటకుండా విచారణ (హియరింగ్) తేదీని మేజిస్ట్రేటు నిర్ణయించాలి.

5) సబ్‌సెక్షన్ (1) కింద వచ్చే ప్రతి దరఖాస్తును తొలి హియరింగ్ నుంచి 60 రోజులలోగా పరిష్కరించేందుకు మేజిస్ట్రేట్ కృషి చేయాలి.

**13. నోటీసులు ఎలా జారీ చేస్తారు?**

(1) సెక్షన్ 12 కింద నిర్ణయించిన విచారణ తేది నోటీసును మేజిస్ట్రేటు రక్షణాధికారికి అందించాలి, రక్షణాధికారి నిర్దేశించిన మార్గంలో దానిని ప్రతివాదికి లేదా ప్రతివాది తరపువారికి, మేజిస్ట్రేట్ నిర్దేశించిన ప్రకారం అది అందిన నాటినుంచి, గరిష్టం రెండు రోజులలో అందేలా చేయాలి. లేదా మేజిస్ట్రేటు మంజూరు చేసిన వ్యవధి లోపు అందించాలి.

(2) నిర్దేశించిన ప్రకారం నోటీసును అందజేసినట్లు రక్షణాధికారి దాఖలు చేసే ధృవీకరణ (డిక్లరేషన్) ప్రకటనే బాధ్యునికి లేదా, ఆయన తరపు వ్యక్తికి జారీచేసినట్లు రుజువు.

**14. కౌన్సిలింగ్ చేస్తారా?**

(1) ఈ చట్టం కింద కార్యక్రమాలు జరుగుతున్న ఏదశలోనైనా మేజిస్ట్రేటు, బాధితురాలినిగాని లేదా బాధ్యుడిని గాని లేదా ఇద్దరినీ నిర్దేశిత అర్హతలు, అనుభవం కలిగిన సేవలందించేవారి వద్ద కౌన్సిలింగ్‌కి వెళ్ళాలని ఆదేశించవచ్చు.

2) సబ్–సెక్షన్ (1) కింద మేజిస్ట్రేటు ఆదేశాలు జారీ చేసి వుంటే. తదుపరి విచారణ తేదీని రెండు నెలల లోపు నిర్ణయించాలి.

**15. సంక్షేమ నిపుణులు ఉన్నారా?**

ఈ చట్టం కింద ఏ చర్య తీసుకోవడంలోనైనా, మేజిస్ట్రేటు తన విధులను నిర్వర్తించడంలో, కుటుంబ సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తి, వీలైనంతవరకు మహిళ బాధితురాలికి సంబంధం ఉన్నా, లేకపోయినా – సహాయం తీసుకోవచ్చు.

**16. రహస్య (ఇన్ కెమెరా) విచారణ ఉందా?**

ఇన్ కెమెరా విచారణ జరపడం అవసరమని పరిస్థితుల దృష్ట్యా మేజిస్ట్రేటు భావించినా, లేక ఫిర్యాది, ప్రతివాదిలలో ఏ ఒక్కరు అలా కోరినా, ఈ చట్టం కింద విచారణను ఇన్‌కెమెరాగా నిర్వహించవచ్చు.

**17. కలసి వుండే ఇంటిలో నివశించే హక్కు ఉందా?**

1) ప్రస్తుతం అమలులో ఉన్న మరే ఇతర చట్టంతోని వేటితో ప్రమేయం లేకుండా, కుటుంబ సంబంధంలో ప్రతి మహిళకు ఆ ఇంటిపై ఆమెకు హక్కు, టైటిల్,

లబ్ది ప్రయోజనం ఉన్నా లేకున్నా, ఆ ఇంటిలో నివశించే హక్కు వుంది.

2) చట్టం నిర్దేశించిన ప్రకారం, బాధితురాలు ప్రతివాదిచే ఇంటినుంచి, దానిలోని ఏ భాగం నుంచి కూడా, గెంటివేయబడకూడదు, మినహాయించకూడదు.

**18. రక్షణ ఉత్తర్వులు ఎలా వుంటాయి?**

బాధితురాలు, ప్రతివాది వాదనలు వినిపించుకునే అవకాశం ఇచ్చాక, కుటుంబ హింస జరిగిందని లేదా, జరిగేందుకు అవకాశం వుందని ప్రాథమిక సాక్ష్యాలతో మేజిస్ట్రేటుకు విశ్వాసం కలిగితే, బాధితురాలికి అనుకూలంగా రక్షణ ఉత్తర్వులు జారీ చేసి ప్రతివాదిని ఈ కిందివిధంగా ఆదేశించవచ్చు.

ఎ) ఎలాంటి కుటుంబ హింసకు పాల్పడరాదు.

బి) కుటుంబ హింస చర్యలకు పాల్పడటాన్ని ప్రేరేపించరాదు, నెరవేర్చరాదు.

సి) బాధితురాలి ఉద్యోగతావులో ప్రవేశించరాదు, బాధితురాలు చిన్న పిల్ల అయితే, ఆమె పాఠశాలకు లేదా తరచు వెళ్ళే ప్రదేశానికి వెళ్ళరాదు.

డి) ఏ రూపంలోనూ – వ్యక్తిగతంగా మాటల ద్వారా, లిఖిత పూర్వకంగా, ఎలక్ట్రానిక్ లేక టెలిఫోన్ ద్వారా బాధితురాలితో మాట్లాడే ప్రయత్నం చేయరాదు.

ఇ) మేజిస్ట్రేటు అనుమతి లేకుండా ఆస్తులు అమ్మడం, ఇద్దరూ లేదా బాధితురాలు ఒక్కరే లేదా ప్రతివాది ఒక్కరే నిర్వహించే బ్యాంక్ ఎకౌంట్, బ్యాంక్ లాకర్‌లను ఆమె స్త్రీధనంతో సహా ఇద్దరి పేరున నిర్వహించే లేదా ఇద్దరూ వేర్వేరుగా నిర్వహించే వాటిని ఉపయోగించరాదు.

ఎఫ్) బాధితురాలికి కుటుంబ హింస నుంచి సహాయం అందించిన ఎవరికీ, ఆమెపై ఆధారపడిన వారికి, ఇతర బంధువులకు హింస కలిగించరాదు.

జి) రక్షణ ఉత్తర్వులో పేర్కొన్న మరే ఇతర చర్యకూ పాల్పడరాదు.

**19. నివాస ఉత్తర్వులు పొందేది ఎలా?**

1) సెక్షన్ 12లోని సబ్–సెక్షన్ (1) కింద దరఖాస్తును పరిస్కరించేటపుడు, మేజిస్ట్రేటు, కుటుంబ హింస జరిగిందని విశ్వసిస్తే, నివాస ఉత్తర్వులను జారీ చేయవచ్చు.

ఎ) కలసి వుండే ఇంటిని బాధితురాలి నుంచి లాగేసుకోకుండా, ఆమె స్వాధీనం నుంచి మరే ఇతర విధంగాను బాధితురాలిని కలిసి ఉన్న ఇంటిలో ఇబ్బందికి గురిచేయకుండా ప్రతివాదిని – ఆయనకు ఆ ఇంటి పై చట్టపరమైన, సమానమైన హక్కు ఉన్నా లేకున్నా – నివారించాలి.

బి) కలసి ఉన్న ఇంటినుంచి ప్రతివాదే కదలివెళ్ళిపోవాలని ఆదేశించాలి.

సి) బాధితురాలు వుండే ఇంటిలోని ఏ భాగంలోను ప్రతివాది లేదా ఆయన బంధువులెవరూ ప్రవేశించకుండా నిరోధించాలి.

డి) కలిసి వుండే ఇంటిని ఇచ్చివేయడం, అమ్మేయడం, లేదా దానిని ఆక్రమించుకోవడం నుంచి నివారించాలి.

ఇ) మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా, కలసి వుండే ఇంటిపై తన హక్కును ప్రతివాది ప్రకటించుకోరాదు.

ఎఫ్) పరిస్థితుల దృష్ట్యా అవసరమైతే, కలసి వున్న ఇంటిలో బాధితురాలు ఆస్వాదించిన స్థాయిలో ప్రత్యామ్నాయ వసతిని ఏర్పాటు చేయాలని లేదా కిరాయి (అద్దె) చెల్లించాలని ప్రతివాదిని ఆదేశించాలి.

ఒక మహిళపై క్లాజ్ (బి) కింద ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదు.

2) బాధితురాలికి, లేదా ఆమెకు చెందిన పిల్లలెవరికైనా భద్రత కల్పించేందుకు, రక్షించేందుకు అవసరమని మేజిస్ట్రేటు భావించే మరే ఇతర షరతులనైనా విధించవచ్చు, ఏ ఆదేశాలనైనా జారీ చేయవచ్చు.

3) కుటుంబ హింసకు పాల్పడటాన్ని నిరోధించేందకు పూచీకత్తులతో కూడిన, లేదా, పూచీకత్తులు లేకుండా హామీ (బాండ్) ఇవ్వాలని ప్రతివాదిని మేజిస్ట్రేట్ అడగవచ్చు.

4) సబ్-సెక్షన్ (3) కింద జారీ అయ్యే ఆదేశం సిఆర్‌పిసి, 1973లోని చాప్టర్ VIII కింద జారీ అయినట్లు భావించాలి, ఆ ప్రకారమే వ్యవహరించాలి.

5) సబ్-సెక్షన్ (1), సబ్-సెక్షన్ (2), సబ్-సెక్షన్ (3) ల కింద ఉత్తర్వులు జారీ చేసేటపుడు, బాధితురాలు లేదా ఆమె తరపున దరఖాస్తు చేసిన వ్యక్తికి భద్రత కల్పించాలని, లేదా ఈ ఉత్తర్వుల అమలుకు వారికి సహకరించాలని ఆ ప్రాంతానికి సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేయవచ్చు.

6) మేజిస్ట్రేట్ సబ్-సెక్షన్ (1) కింద ఉత్తర్వులు జారీ చేసేటపుడు, పార్టీలు ఆర్థిక అవసరాలను, వనరులను దృష్టిలో ఉంచుకుని, అద్దె, ఇతర చెల్లింపుల బాధ్యతలను ప్రతివాదిపై మోపవచ్చు.

7) ఏ పోలీసు స్టేషన్ పరిధినుంచి అయితే రక్షణ కోసం మేజిస్ట్రేట్‌ని ఆశ్రయించారో, ఆ పోలీసు స్టేషన్‌ను ఆదేశాల అమలులో సహకరించాలని మేజిస్ట్రేటు ఆదేశించవచ్చు.

8) బాధితురాలి స్త్రీ ధనం, ఆమెకి చెందిన మరే ఇతర ఆస్థి లేదా ఆమెకు హక్కు ఉన్న విలువైన వస్తువులను ఆమెకు వాపసు ఇవ్వాలని ప్రతివాదిని మేజిస్ట్రేట్ ఆదేశించవచ్చు.

**20. ఆర్థిక (నగదు) ఉపశమనాలు ఏమి లభిస్తాయి?**

1) సెక్షన్ 12లోని సబ్-సెక్షన్ (1) కింద ఒక దరఖాస్తును పరిష్కరించేటపుడు, కుటుంబ హింస వల్ల బాధితురాలికి, ఆమెకి చెందిన ఎవరైనా పిల్లలకు అయిన ఖర్చులు, జరిగిన నష్టాన్ని భరించేందుకు ఆర్థిక (నగదు) ఉపశమనాన్ని చెల్లించాలని ప్రతివాదిని మేజిస్ట్రేటు ఆదేశించవచ్చు, ఈ ఉపశమనం ఈ కింది విధంగా వుండవచ్చు, కానీ, ఇంతకి పరిమితం కాదు.

ఎ) సంపాదన నష్టం

బి) వైద్య ఖర్చులు

సి) బాధితురాలి నియంత్రణలోని ఏదైనా ఆస్థిని ధ్వంసం చేయడం వల్ల, ఆమె నియంత్రణ నుంచి తప్పించడం వల్ల జరిగిన నష్టం. ఇంకా

డి) సిఆర్‌పిసి, 1973లోని సెక్షన్ 125 కింద, లేదా అప్పుడు అమలులో ఉన్న మరే ఇతర చట్టం కింద, లేదా దీనికి అదనంగా బాధితురాలు, ఉంటే ఆమె పిల్లలకు, భరణం (మెయింటెనెన్స్) ఇవ్వాలని ఆదేశం జారీ చేయవచ్చు.

2) ఈ సెక్షన్ కింద జారీచేసే భరణం తగినంతగా న్యాయబద్ధమైనదిగా, సమర్థనీయమైనదిగా వుండి, బాధితురాలు అలవాటు పడిన జీవన ప్రమాణాలకు సరితూగేలా వుండాలి.

3) కేసు పరిస్థితులు, స్వరూపాలను బట్టి, మేజిస్ట్రేట్ భరణాన్ని ఏకమొత్తంగా లేక నెలవారీ చెల్లింపులు జరిగేలా ఆదేశించవచ్చు.

4) సబ్-సెక్షన్ (1) కింద జారీ చేసిన ఆర్థిక (నగదు) ఉపశమనం ఉత్తర్వుల కాపీలను మేజిస్ట్రేటు, దరఖాస్తు చేసినవారికి, ప్రతివాది నివశించే ప్రాంతపు పోలీసు స్టేషన్‌కు పంపాలి.

5) బాధితురాలికి మంజూరైన భరణాన్ని ప్రతివాది సబ్-సెక్షన్ (1)లో నిర్దేశించిన కాల వ్యవధిలో చెల్లించాలి.

6) సబ్-సెక్షన్ (1) కింద జారీ చేసిన ఉత్తర్వుననుసరించి చెల్లింపులు జరపడంలో ప్రతివాది విఫలమైతే, ప్రతివాది యజమాని లేదా ఆయనకు అప్పు ఉన్న ఒకరిని,

ప్రతివాది జీవితంలో కొంత భాగాన్ని లేదా ఆయనకు వాపసు రావలసిన అప్పులో కొంత భాగాన్ని లేదా ఆయనకు బ్యాంకు ఖాతాలో జమ అయ్యే సొమ్ములో కొంత భాగాన్ని నేరుగా బాధితురాలికి చెల్లించాలని, లేదా కోర్టులో డిపాజిట్ చేయాలని, ఈ మొత్తాన్ని బాధితురాలికి ప్రతివాది చెల్లించాల్సిన నగదు ఉపశమనం కింద సర్దుబాటు చేయాలని మేజిస్ట్రేటు ఆదేశించవచ్చు.

**21. పిల్లల కస్టడీకి ఉత్తర్వులు పొందగలమా?**

అప్పటికి అమలులో మరే ఇతర చట్టంలోని ఏ విషయంతోనూ ప్రమేయం లేకుండా, రక్షణ ఉత్తర్వుల కోసం లేదా ఈ చట్టం కింద మరే ఇతర ఉపశమనం కోసం చేసిన దరఖాస్తుపై విచారణ జరుగుతున్న కాలంలో, ఒకరు లేదా ఎక్కువమంది పిల్లలను తాత్కాలికంగా బాధితురాలి, లేదా ఆమె తరపున దరఖాస్తు చేసిన వారి కస్టడీకి ఇస్తూ అవసరమైతే, ప్రతివాది ఆ పిల్లలను చూడటానికి చేసిన ఏర్పాట్లు ప్రకటిస్తూ మేజిస్ట్రేటు ఉత్తర్వులు జారీ చేయవచ్చు. ప్రతివాది కలవడం పిల్ల/పిలల్లకు హానికరమని మేజిస్ట్రేటు భావిస్తే, మేజిస్ట్రేటు అలాంటి సందర్శనను తిరస్కరించవచ్చు.

**22. నష్టానికి పరిహారం లభిస్తుందా?**

ఈ చట్టం కింద మంజూరు చేసే ఇతర ఉపశమనాలకు తోడుగా, బాధితురాలి దరఖాస్తుననుసరించి, కుటుంబ హింస వల్ల బాధితురాలికి అయిన గాయాలు, మానసిక క్షోభ, మనస్తాపానికి నష్టపరిహారం, పరువునష్టం చెల్లించాలని బాధితుడికి మేజిస్ట్రేటు ఆదేశించవచ్చు.

**23. మధ్యంతర, ఎక్స్‌పార్టీ ఆదేశాలు జారీ చేస్తారా?**

1) ఈ చట్టం కింద తన విచారణలో ఉన్న ఏ విషయంలోనైనా మేజిస్ట్రేటు తనకు న్యాయమూ, సరైనదీ అనిపించిన ఏ మధ్యంతర ఉత్తర్వునైనా జారీ చేయవచ్చు.

2) ప్రతివాది కుటుంబ హింసకు పాల్పడ్డారని, లేదా పాల్పడుతూ ఉన్నారని లేక పాల్పడే అవకాశం వుందని బాధితురాలి దరఖాస్తులోని ప్రాధమిక సమాచారం ద్వారా మేజిస్ట్రేట్ సంతృప్తి చెందితే, బాధితురాలు తగిన పత్రంలో దాఖలు చేసిన అఫిడవిట్‌ను అనుసరించి సెక్షన్ 18, సెక్షన్ 19, సెక్షన్ 20, సెక్షన్ 21 కింద, లేక పరిస్థితిననుసరించి సెక్షన్ 22 కింద ప్రతివాదికి వ్యతిరేకంగా ఎక్స్‌పార్టీ ప్రతివాది సమక్షం లేకుండా ఉత్తర్వులు జారీ చేయవచ్చు.

**24. కోర్టు ఉత్తర్వుల కాపీల కోసం ఫీజు కట్టాలా?**

ఈ చట్టం కింద మేజిస్ట్రేటు ఏ ఉత్తర్వులు జారీ చేసినా, వాటి నకళ్ళను దరఖాస్తు చేసినవారికి, మేజిస్ట్రేటు పరిధిలోని ఏ పోలీసు స్టేషన్ నుంచి ఈ దరఖాస్తు వచ్చిందో ఆ పోలీసు స్టేషన్‌కి, సంబంధిత ప్రాంతపు సేవలందించే వారికి, ఎవరైనా సేవలందించే వారు సంఘటనా నివేదికను దాఖలు చేస్తే వారికి ఉచితంగా అందజేయాలి.

**25. ఉత్తర్వుల కాలపరిమితి ఎంత? మార్పుల చేస్తారా?**

1) సెక్షన్ 18 కింద జారీ చేసిన రక్షణ ఉత్తర్వు, తిరిగి బాధితురాలు దాని రద్దుకోసం దరఖాస్తు చేసేవరకు అమలులో వుంటుంది.

2) బాధితురాలు లేదా ప్రతివాది చేసే దరఖాస్తును అనుసరించి, పరిస్థితులలో మార్పు వచ్చిందని, ఆ ప్రకారం ఈ చట్టం కింద జారీ చేసిన ఉత్తర్వును మార్చడం, సవరించడం, లేదా ఎత్తివేయడం (ఉపసంహరించడం) అవసరమని భావిస్తే, ఆయన అవసరమని భావించిన ప్రకారం సవరించి, అందుకు కారణాలను నమోదు చేయాలి.

**26. ఇతర దావాలు, చట్టపర చర్యలలో ఉపశమనాల గురించి :**

1) 18,19,20,21,22 సెక్షన్ల కింద లభించే ఏ ఉపశమనాన్నైనా సివిల్‌కోర్టు, ఫ్యామిలీకోర్టు, క్రిమినల్ కోర్టుల్లో కూడా చట్టపర చర్యల ద్వారా కోరవచ్చు – ఆ చర్యలు ఈ చట్టం అమలులోకి రావడానికి ముందు లేక తర్వాత చేపట్టబడినా, బాధితురాలికి, ప్రతివాదికి వర్తించేలా.

**27. ఎవరి పరిధిః**

1) ఒకటవ తరగతి జుడిషియల్ మేజిస్ట్రేట్ లేదా, అక్కడి పరిస్థితిని బట్టి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, ఎవరి స్థానిక పరిధిలోనైతే

ఎ) బాధితురాలు శాశ్వతంగా లేదా తాత్కాలికంగా నివశిస్తారో లేక వ్యాపారం లేక ఉద్యోగం చేస్తారో లేక,

బి) ప్రతివాది నివశిస్తారో లేక వ్యాపారం లేక ఉద్యోగం చేస్తారో, లేక

సి) సంఘటన ఎక్కడ జరిగిందో అక్కడి కోర్టు ఈ చట్టం కింద రక్షణ ఉత్తర్వు, ఇతర ఉత్తర్వులు జారీ చేయడానికి, ఈ చట్టం కింద కేసులు విచారించడానికి అధికారం వుంది.

2) ఈ చట్టం కింద జారీ అయిన ఏ ఉత్తర్వు అయినా భారతదేశం అంతటా వర్తిస్తుంది.

**28. పద్ధతిః**

1) ఈ చట్టం కింద ఇతర విధంగా నిర్దేశిస్తే తప్ప, సెక్షన్ 12, 18, 19, 20, 21, 22, 23 కింద, సెక్షన్ 31 కింద జరిగే నేరాలను సిఆర్‌పిసి 1973 పద్ధతుల ప్రకారం జరపాలి.

2) సబ్-సెక్షన్ (1)లోని ఏదీ కూడా, సెక్షన్ 12 లేదా సెక్షన్ 23లోని సబ్-సెక్షన్ (2) కింద కోర్టు ఒక దరఖాస్తును పరిష్కరించడానికి తన సొంత పద్ధతులను ఏర్పాటు చేసుకోవడం నుంచి అడ్డగించరాదు.

**29. అప్పీలు చేసుకోవచ్చా?**

బాధితురాలు లేదా ప్రతివాదిపై మేజిస్ట్రేటు ఉత్తర్వు జారీ అయిన తేదీనుంచి, ఎవరికి ఆలస్యంగా చేరితే ఆ తేది నుంచి, 30 రోజులలోగా సెషన్స్ కోర్టుకి అప్పీలు చేసుకోవాలి.

**30. రక్షణాధికారులు, సేవలు అందించేవారికి జవాబుదారి వుంటుందా?**

వీరు పబ్లిక్ సర్వెంట్స్ (ప్రజా సేవకులు). ఈ చట్టంలోని అంశాలు, దీని కింద జారీ అయ్యే ఉత్తర్వులు, నిబంధనలను అమలు చేసే రక్షణాధికారులు, సేవలందించేవారి సభ్యులు ఇండియన్ పీనల్‌కోడ్ (ఐపిసి) సెక్షన్ 21 పరిధిలో ప్రజాసేవకులు (పబ్లిక్ సర్వెంట్స్) గా పరిగణించబడతారు.

**31. రక్షణ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే ప్రతివాది శిక్ష వుందా? ఏ శిక్ష?**

1) రక్షణ ఉత్తర్వు, లేదా మధ్యంతర రక్షణ ఉత్తర్వును ప్రతివాది ఉల్లంఘిస్తే ఈ చట్టం కింద అది నేరం. అందుకు ఏడాది వరకు ఎంతకాలమైనా, లేదా ఇరవై వేల రూపాయల వరకు జరిమానా, లేదా రెండూ విధించవచ్చు.

2) నిందితుడు ఉల్లంఘించారని ఆరోపించిన రక్షణ ఉత్తర్వును జారీ చేసిన మేజిస్ట్రేటే, సాధ్యమైనంత వరకు, ఈ సబ్-సెక్షన్ (1) కింద నేరాన్ని విచారించాలి.

3) సబ్ సెక్షన్ (1) కింద నేరం మోపేటపుడు, వాటిలో ఏవైనా నేరాలు ఇండియన్ పీనల్‌కోడ్ (ఐపిసి) లోని సెక్షన్ 498 ఎ, లేదా ఇందులోని మరే ఇతర సెక్షన్ల కింద, లేదా వరకట్న నిషేధ చట్టం, 1961 కింద కూడా మేజిస్ట్రేట్ నమోదు చేయాలి.

# కుటుంబ హింసనుంచి మహిళలకు రక్షణ నిబంధనలు, 2006

(ముఖ్య నిబంధనలు)

ఈ నిబంధనలు 2006 అక్టోబర్ 26 న అమలులోకి వస్తాయి.

2. (బి). ఫిర్యాదు అంటే, రక్షణాధికారికి, ఏ వ్యక్తి అయినా మౌఖికంగా లేదా లిఖిత పూర్వకంగా అందిచే ఆరోపణ.

(సి) 'కౌన్సెలర్' అంటే – చట్టంలోని సెక్షన్ 14 (1) కింద కౌన్సెలింగ్ ఇవ్వడానికి అధికారం కలిగిన 'సర్వీస్ ప్రొవైడర్' సభ్యులు

**3. రక్షణాధికారుల అర్హతలు, అనుభవం :**

1) రాష్ట్ర ప్రభుత్వం నియమించే రక్షణాధికారులు ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర సంస్థలకు చెంది వుండవచ్చు. మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

2) రక్షణాధికారిగా నియమితులైన వారికి సామాజిక రంగంలో కనీసం మూడేళ్ళ అనుభవం వుండాలి.

3) రక్షణాధికారి పదవీకాలం కనీసం మూడేళ్ళు.

4) ఈ చట్టం, నిబంధనల ప్రకారం పనిచేయడానికి అవసరమైన కార్యాలయ సహకారాన్ని ప్రభుత్వం రక్షణాధికారికి కల్పించాలి.

**4. రక్షణాధికారికి సమాచారం:**

1) ఏదైనా కుటుంబ హింస జరుగుతూ వుందని గాని, జరిగిందని గాని, జరగబోతోందని గాని నమ్మేందుకు తగిన కారణం వున్న ఏ వ్యక్తి అయినా రక్షణాధికారికి ఈ సమాచారాన్ని మౌఖికంగా లేదా లిఖిత పూర్వకంగా తెలియజేయవచ్చు.

2) ఒక వ్యక్తి సమాచారాన్ని మౌఖికంగా ఇస్తే, రక్షణాధికారి దానిని లిఖితరూపంలో మలచి, సమాచారం ఇచ్చిన వ్యక్తి సంతకం తీసుకోవచ్చు. అయితే లిఖితపూర్వకం సమాచారం ఇచ్చే పరిస్థితిలో లేని వ్యక్తినుంచి, వారి గుర్తింపు వివరాలను తీసి రికార్డులలో భద్రపరచుకోవాలి. తాను నమోదు చేసిన సమాచారం ఇచ్చే పరిస్థితిలో లేని వ్యక్తి నుంచి, వారి గుర్తింపు వివరాలను తీసి రికార్డులలో భద్రపరచుకోవాలి. తాను నమోదు చేసిన సమాచారం అందించిన వ్యక్తికి రక్షణాధికారి ఉచితంగా అందించాలి.

**5. కుటుంబ హింస సంఘటన నివేదిక (డొమెస్టిక్ ఇన్సిడెంట్ రిపోర్ట్) :**

1) కుటుంబ హింసకు సంబంధించిన ఒక సంఘటన జరిగినట్టు ఫిర్యాదు అందగానే, రక్షణాధికారి ఫామ్ –1లో కుటుంబ హింస సంఘటన నివేదికను తయారు చేసి దానిని మేజిస్ట్రేటుకి సమర్పించడంతో పాటు, సంబంధిత ప్రాంత పోలీసు స్టేషన్‌కు, సర్వీస్ ప్రొవైడర్‌కు కాపీలు పంపాలి.

2) బాధితురాలు కోరితే, సర్వీస్ ప్రొవైడర్ ఫామ్ –1 కుటుంబ హింస సంఘటన నివేదికను తయారు చేసి, సంబంధిత ప్రాంత మేజిస్ట్రేట్‌కి, రక్షణాధికారికి కాపీలు పంపాలి.

**6. మేజిస్ట్రేటుకి దరఖాస్తు :**

1) బాధితురాలు సెక్షన్ 12 ప్రకారం చేసే ప్రతి దరఖాస్తునూ ఫామ్ –11లో, లేదా దీనికి సాధ్యమైనంత దగ్గరగా వుండాలి.

2) సబ్–రూల్ (1) కింద దరఖాస్తు తయారు చేసి, సంబంధిత మేజిస్ట్రేటుకు పంపడానికి బాధితురాలు రక్షణాధికారి సహాయం తీసుకోవచ్చు.

3) బాధితురాలు నిరక్షరాస్యులైతే, రక్షణాధికారి దరఖాస్తును ఆమెకు చదివి వినిపించాలి, వివరించాలి.

4) సెక్షన్ 23లోని సబ్–సెక్షన్ (2) కింద చేయాల్సిన అఫిడవిట్‌ను ఫామ్ –111లో దాఖలు చేయాలి.

5) సెక్షన్ 12 కింద దరఖాస్తులను, వాటిపై ఉత్తర్వులను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973లోని సెక్షన్ 125 ప్రకారం నిర్వహించాలి.

**7. ఎక్స్‌పార్టీ ఉత్తర్వుల కోసం అఫిడవిట్ :**

ఎక్స్‌పార్టీ ఉత్తర్వులకోసం సెక్షన్ 23 (2) కింద అఫిడవిట్లన్నీ ఫామ్ – 111లో నింపాలి.

**8. రక్షణాధికారుల విధులు, కార్యక్రమాలు :**

1) బాధితురాలు ఫిర్యాదు చేయాలని కోరితే, ఫిర్యాదు చేయడంలో సహకరించాలి.

2) బాధితురాలికి ఈ చట్టంలో కల్పించిన హక్కులను, ఫామ్ – IV లో తెలిపిన విధంగా – ఇంగ్లీషు స్థానిక భాషలో తెలియజేయాలి.

3) ఈ చట్టం సెక్షన్ 12, లేక 23 (2) ప్రకారం, లేదా మరే ఇతర దరఖాస్తులు చేసుకోవడానికి సహాయం చేయాలి.

4) బాధితురాలికి పొంచివున్న ప్రమాదాన్ని అంచనా వేశాక, సెక్షన్ 12 కింద దరఖాస్తు చేశాక, ఆమెను సంప్రదించి, ఆమెపై ఇంకా హింస కొనసాగకుండా చూసేందుకు 'భద్రతా ప్రణాళిక' (సేఫ్టీ ప్లాన్) ను తయారు చేయాలి.

5) రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా బాధితురాలికి న్యాయ సహాయం అందించాలి.

6) బాధితురాలికి, ఆమె పిల్లలకి ఒక వైద్య సేవల కేంద్రంలో వైద్య సహాయం అందించాలి. ఈ కేంద్రానికి వెళ్ళేందుకు రవాణా సదుపాయం కల్పించాలి.

7) బాధితురాలు, ఎవరైనా పిల్లలు పునరావాస స్థలానికి వెళ్ళేందుకు రవాణా సదుపాయం అందించాలి.

8) ఈ చట్టం అమలుకు సేవలు అందించడానికి పేర్లు నమోదు చేయించుకున్న సంస్థలకు వారి సేవలు అవసరమైతే చెప్పాలి, ఈ చట్టంలోని సెక్షన్ 14 (1) ప్రకారం కౌన్సెలర్లుగా లేదా సెక్షన్ 15 ప్రకారం సంక్షేమ నిపుణుల (వెల్ఫేర్ ఎక్స్‌పర్ట్స్) నియామకం కోసం తమ సభ్యుల వివరాలు పంపాలని సర్వీస్ ప్రొవైడర్లను ఆహ్వానించాలి.

9) కౌన్సెలర్లుగా నియామకం కోసం వచ్చిన దరఖాస్తులలో ఎంపిక చేసిన వాటిని మేజిస్ట్రేట్‌కి పంపాలి.

10) మూడేళ్ళకొకసారి కౌన్సెలర్ల జాబితాను సవరించి కొత్త జాబితాను మేజిస్ట్రేటుకి పంపాలి.

11) ఫిర్యాదు చేసినందుకు బాధితురాలు వేధింపులకు, వత్తిడులకు గురికాకుండా సాధ్యమైన అన్ని సహాయాలను అందించాలి.

12) బాధితురాలు / బాధితులు, పోలీసులు, సేవలు అందించేవారి మధ్య సమన్వయ కర్తగా పనిచేయాలి.

2 (ఎ) బాధితులను కుటుంబ హింస నుంచి ఈ చట్టం ఈ నిబంధనల ప్రకారం రక్షించాలి.

(బి) బాధితురాలిపై హింస పునరావృతం కాకుండా ఈ చట్టం, నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలి.

**9. అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్య :**

ఒక బాధితురాలి నుంచి లేదా, ఎవరైనా ఒక వ్యక్తి, కుటుంబ హింస జరుగుతూ వుందని గాని, జరగబోతున్నదనిగాని నమ్మకంగా టెలిఫోన్ లేదా ఇ–మెయిల్

ద్వారా రక్షణాధికారికి గాని లేక సేవలు అందించేవారికి గాని సమాచారం అందిస్తే, వారు వెంటనే పోలీసుల సహాయం తీసుకుని సంఘటనా స్థలానికి వెళ్ళి సంఘటన నివేదిక తయారు చేయాలి, దానిని ఈ చట్టం కింద తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ మేజిస్ట్రేట్‌కు వెంటనే అందజేయాలి.

**10. రక్షణాధికారి ఇతర విధులు :**

మేజిస్ట్రేటు లిఖితపూర్వకంగా ఆదేశిస్తే, రక్షణాధికారి,

ఎ) ఎక్స్‌పార్టీ ఆదేశాలు జారీ చేయడం కోసం స్పష్టతకై కోర్టు కోరితే, భాగస్వామ్య కుటుంబ ప్రదేశాన్ని (ఇంటిని) సందర్శించాలి.

బి) తగిన విచారణ జరిపాక, ఆదాయం, ఆస్తులు, బ్యాంకు ఖాతాలు, ఇతర డాక్యుమెంట్లపై నివేదికను కోర్టులో దాఖలు చేయాలి.

సి) బాధితురాలికి కుటుంబంలోని తన భాగాన్ని కానుకలు, నగలతో సహా ఆమెకు చెందిన అన్ని వస్తువులను ఆమెకు స్వాధీనం చేయించాలి.

డి) కోర్టు ఆదేశించిన ప్రకారం బాధితురాలు తన పిలల్లను తన అధీనంలోకి తెచ్చుకోవడానికి, ఆయన పర్యవేక్షణలో ఉన్నవారిని కలవడానికి హక్కును పొందడంలో సహాయం చేయాలి.

ఇ) ఆరోపించబడిన కుటుంబ హింసా సంఘటనలో ఏదైనా ఆయుధాన్ని ఉపయోగించి వుంటే, దానిని స్వాధీనం చేసుకోవడానికి పోలీసుల సహాయం తీసుకోవాలి.

**12. నోటీసుల జారీ విధానం :**

ఈ చట్టం కింద కోర్టులో హాజరు కావాలని జారీ చేసే నోటీసులలో, కుటుంబ హింసకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల పేర్లు, వారు పాల్పడిన కుటుంబ హింస, ఆ వ్యక్తులను గుర్తించేందుకు అవసరమైన ఇతర వివరాలు వుండాలి.

**2) నోటీసులను ఈ కింది పద్ధతులలో జారీ చేయాలి :**

ఎ) ఈ చట్టం కింద నోటీసులను ఫిర్యాదుదారు లేదా బాధితురాలు తెలిపిన ప్రకారం భారతదేశంలోని ప్రతివాది ఇంటి చిరునామాకు లేదా, వారు పనిచేసే కార్యాలయం చిరునామాకు రక్షణాధికారి తరపున, రక్షణాధికారి, లేదా వారు అధీకరించిన ఎవరైనా నోటీసులు పంపాలి.

బి) నోటీసులకు ఆ సమయంలో ఆ ప్రదేశానికి ఇన్‌ఛార్జీగా ఉన్న వ్యక్తి ఇవ్వాలి,

అలా ఇవ్వడం సాధ్యం కానపుడు, ఆ ప్రాంగణంలో బాగా కనిపించే ప్రదేశంలో అతికించాలి.

సి) ఈ చట్టం సెక్షన్ 13 లేదా, మరే ఇతర వెసులుబాటు ప్రకారం నోటీసులను సిఆర్‌పిసి, 1908 లోని చాప్టర్ – V లేదా సిఆర్‌పిసి, 1973లోని చాప్టర్ – VI లలో ఏది వీలైతే దాని ప్రకారం జారీ చేయాలి.

3) ప్రతివాది హాజరు కావడానికి నిర్ణయించిన తేదీన ఒక ప్రకటన లేదా, నోటీసులు జారీచేయడానికి అధీకరించిన వ్యక్తి సమర్పించే నివేదికపై, ఫిర్యాదుదారు, లేదా ప్రతివాది లేదా ఇద్దరి వాదనలు విన్న మీదట కోర్టు మధ్యంతర సహాయం (రిలీఫ్) కోసం పెండింగ్లఓ ఉన్న దరఖాస్తుపై ఉత్తర్వులు జారీ చేయాలి.

4) భాగస్వామ్య గృహంలోకి ప్రతివాది ప్రవేశాన్ని నిషేధిస్తూ గానీ, ప్రతివాదిని దూరంగా వుండమని గానీ, బాధితురాలితో కలవరాదని గాని రక్షణ ఉత్తర్వులు జారీ అయితే బాధితురాలు ప్రతివాదిని ఆహ్వానించినా చెల్లుబాటుకాదు.

– కోర్టు జారీ చేసిన నిషేధ ఆదేశాలను రక్షణ ఉత్తర్వులలో సెక్షన్ 25 (2) కింద సవరిస్తే తప్ప.

5. **రక్షణ ఉత్తర్వుల ఉల్లంఘన :**

1) బాధితురాలు, రక్షణ ఉత్తర్వుల, మధ్యంతర రక్షణ ఉత్తర్వులపై రక్షణాధికారికి ఫిర్యాదు చేయవచ్చు.

2) సబ్ – రూల్ (1) ప్రకారం చేసే ప్రతి ఫిర్యాదు లిఖిత పూర్వకంగా వుండాలి, బాధితురాలి సంతకం వుండాలి.

3) రక్షణాధికారి, ఈ ఫిర్యాదు నకలును, ఉల్లంఘనకు గురైనట్లు ఆరోపించిన రక్షణ ఉత్తర్వు నకలుకు జతచేసి, తగిన ఆదేశాల కోసం మేజిస్ట్రేట్‌కి పంపాలి.

4) బాధితురాలు కావాలనుకుంటే, రక్షణ ఉత్తర్వు లేదా మధ్యంతర రక్షణ ఉత్తర్వు ఉల్లంఘనపై నేరుగా మేజిస్ట్రేట్‌కి లేదా పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు.

5) రక్షణ ఉత్తర్వులు ఉల్లంఘన జరిగిన తర్వాత ఎప్పుడైనా, బాధితురాలు కోరితే, రక్షణాధికారి వెంటనే పోలీసుల సహాయంతో ఆమెను రక్షించాలి, స్థానిక పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయడంలో సహకరించాలి.

6) సెక్షన్ 31కింద, లేదా ఇండియన్ పీనల్‌కోడ్, 1860లోని సెక్షన్ 498 ఎ కింద, లేదా మరే ఇతర నేరంకింద అయినా మొత్తంగా విచారించడానికి వీలులేని విధంగా

ఆరోపణలను రూపొందిస్తే, కోర్టు అలాంటి నేరాలను సిఆర్‌పిసి, 1973 కింద విచారించడం కోసం వేరుచేసి, సెక్షన్ 31 కింద రక్షణ ఉత్తర్వుల ఉల్లంఘనను సిఆర్‌పిసి, 1973లోని చాప్టర్ XXI ప్రకారం విచారణకు స్వీకరించాలి.

7) ఈ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను అమలు చేయడానికి ప్రతివాది లేదా ఆయన తరపున వ్యవహరించే మరెవరైనా నిరాకరిస్తే, దానిని ఈ చట్టం కింద జారీ అయిన రక్షణ ఉత్తర్వు, లేదా మధ్యంతర రక్షణ ఉత్తర్వు ఉల్లంఘనగా పరిగణించాలి.

8) రక్షణ ఉత్తర్వు లేదా మధ్యంతర రక్షణ ఉత్తర్వు ఉల్లంఘనను వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలి, దీనిని సెక్షన్ 31, 32 కింద నిర్దేశించిన విధంగా కాగ్నిజబుల్ నేరంగా పరిగణించి చర్య తీసుకోవాలి.

9) ఈ చట్టం కింద అరెస్టు అయిన వ్యక్తిని బెయిల్‌పై విడుదల చేసేటపుడు, బాధితురాలిని రక్షించడం కోసం, నిందితుడు కోర్టులో హాజరయ్యేలా చేసేందుకోసం, కోర్టు కింది షరతులను ఉత్తర్వుల రూపంలో విధించాలి :

ఎ) నిందితుడు కుటుంబ హింసకి పాల్పడటం లేదా పాల్పడతానని బెదిరించడాన్ని నివారిస్తూ ఉత్తర్వు

బి) బాధితురాలిని వేధించడం, ఫోను చేయడం, లేదా ఏవిధంగానైనా కలవడాన్ని నిరోధిస్తూ ఉత్తర్వు

సి) బాధితురాలి నివాసం నుంచి ఖాళీ చేసి, దూరంగా వుండాలని ఆమె సందర్శించే అవకాశం వున్న ప్రదేశాలకు దూరంగా వుండాలని ఆదేశిస్తూ ఉత్తర్వు.

డి) ఎలాంటి ప్రమాదకర ఆయుధాన్ని కలిగి వుండటాన్ని నిషేధిస్తూ ఉత్తర్వు

ఇ) మద్యం సేవించడం లేదా మరే ఇతర డ్రగ్స్ తీసుకోవడాన్ని నిషేధిస్తూ ఉత్తర్వు.

ఎఫ్) బాధితురాలి రక్షణ, భద్రత తగిన ఉపశమనం కోసం మరే ఇతర ఉత్తర్వు అయినా.

**16. బాధితురాలికి ఆశ్రయం :**

1) బాధితురాలి అభ్యర్థనపై, రక్షణాధికారి లేదా సేవలు అందించేవారు ఒక పునరావాస గృహం ఇన్‌ఛార్జికి సెక్షన్ 6కింద ఆమెకు ఆశ్రయం కల్పించాలని లిఖితపూర్వకంగా అభ్యర్థిస్తూ, ఈ అభ్యర్థనను సెక్షన్ 6కింద చేస్తున్నట్లు స్పష్టంగా తెలియజేయాలి.

2) సబ్-రూల్ (1) కింద రక్షణాధికారి ఒక అభ్యర్థన చేస్తే, దానికి సెక్షన్9, సెక్షన్ 10 కింద నమోదు చేసిన కుటుంబ హింస సంఘటన కాపీని జతచేయాలి. ఈ హోంలో ఆశ్రయం కోసం అభ్యర్థన చేసేముందు కుటుంబ హింస నివేదికను

దాఖలు చేయలేదన్న కారణంపై బాధితురాలికి ఆశ్రయం నిరాకరించరాదు.

3) బాధితురాలు కోరితే, ఆమో హోంలో ఉన్న విషయాన్ని వెల్లడించరాదు, ఆమె ఎవరిపై ఫిర్యాదు చేశారో వారికి సమాచారం అందించరాదు.

**17. బాధితురాలికి వైద్య సదుపాయం :**

1) బాధితురాలు, లేదా రక్షణాధికారి, లేదా సేవలు అందించేవారు ఒక వైద్య సేవల కేంద్రానికి సెక్షన్ 7 కింద లిఖిత పూర్వక అభ్యర్థనను సెక్షన్ 7కింద చేస్తున్నట్లు స్పష్టంగా పేర్కొనాలి.

2) రక్షణాధికారి ఈ అభ్యర్థనను చేస్తుంటే, దీనికి కుటుంబ హింస సంఘటన నివేదికను జతచేయాలి. వైద్య సహాయం లేదా పరీక్షల కోసం వైద్య సేవల కేంద్రానికి దరఖాస్తు చేసేముందు కుటుంబ హింస సంఘటన నివేదికను దాఖలు చేయలేదన్న కారణంపై బాధితురాలికి వైద్య సేవలు అందించడానికి వైద్య సేవల కేంద్రం నిరాకరించరాదు.

3) వైద్య పరీక్షల నివేదికను, వైద్య సేవల కేంద్రం, ఈ బాధితురాలికి ఉచితంగా అందించాలి.

**కుటుంబ హింస– ఉపశమనం దశలివీ**

1) హింస సంఘటన జరుగుతుంది / జరుగుతూ వుంటుంది / జరిగే పరిస్థితులు ఏర్పడి వుంటాయి.

2) బాధితురాలు లేదా ఆమె తరపున ఎవరైనా ఆ ప్రాంతపు రక్షణాధికారికి లేదా చట్టం కింద సేవలందించేందుకు నమోదు చేయించుకున్న సంస్థకు టెలిఫోన్/ స్వయంగా/ లిఖితపూర్వకంగా / ఇ – మెయిల్ ద్వారా సమాచారం అందిస్తారు.

3) సమాచారం అందిన వెంటనే రక్షణాధికారి లేదా సేవలందించే సంస్థ ప్రతినిధి సంఘటనా స్థలానికి వచ్చి, ఈ చట్టం కింద బాధితురాలు ఏఏ ఉపశమనాలు, సహాయాలు కోరవచ్చో వివరిస్తారు.

4) ఈ ్ం ద్వారా లభించే ఉపశమనాలతో పాటుగా ఇంకా ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ల కింద ఏ ఏ కేసులు పెట్టవచ్చో వివరిస్తారు.

5) బాధితురాలి తరపున ఆ నివేదికను తక్షణమే (ఎలాంటి జాప్యం లేకుండా) మేజిస్ట్రేట్‌కు అందజేస్తారు.

6) కుటుంబ సంఘటన నివేదిక (డి.ఐ.ఆర్) తనకు అందిన రెండు రోజుల్లోగా

ప్రతివాదికి సమన్లు అందేలా మేజిస్ట్రేటు చర్యలు తీసుకుంటారు.

7) సంఘటన నవోదైన నాటినుంచి మూడవ రోజుకల్లా విచారణ ప్రారంభమవుతుంది.

8) సంఘటన, పరిస్థితుల దృష్ట్యా బాధితురాలికి మధ్యంతర ఉపశమనాలు అవసరమైతే, మేజిస్ట్రేటు వాటిని వెంటనే, ఒక ప్రతివాది కోర్టుకు హాజరు కాకపోతే, ఎక్స్-పార్టీ (ప్రతివాది పరోక్షంలో) ఆదేశాలు జారీ చేస్తారు.

9) 60 రోజులలో కేసు విచారణ పూర్తయి, పూర్తి తీర్పు వెలువడుతుంది.

10) ఈ తీర్పులో లభించే ఉపశమనాలు తిరిగి బాధితురాలు లేదా ప్రతివాది ఒక దరఖాస్తు ద్వారా వాటి మార్పు / రద్దు కోరుతూ దరఖాస్తు చేస్తే తప్ప, శాశ్వతంగా అమలులో వుంటాయి.

గమనిక : కుటుంబ హింస నుంచి మహిళలకు రక్షణ చట్టం ఎవరినీ శిక్షించదు, బాధిత మహిళకు రక్షణ కల్పించడానికి ఉద్దేశించిన చట్టమిది. నిందితులపై చర్యలు కావాలన్నా చేసే ఆరోపణలు / అభియోగాలు కుటుంబంలోని మహిళలపై అయితే ఐపిసి సెక్షన్లు లేదా ఇతర చట్టాల కింద పోలీసు కేసులు పెట్టాలి. ఈ చట్టంతో పాటుగా మరో చట్టం / ఐపిసి కింద ఒకేసారి కేసులు నడపవచ్చు. రక్షణ ఆదేశాలను ప్రతివాది ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసు పెట్టి అరెస్ట్ చేస్తారు.

ఈ ఉల్లంఘనకు ఏడాది వరకు జైలు, 20 వేల రూపాయలు వరకు జరిమానా వుంటాయి.

10. మొదటి తరగతి మేజిస్ట్రేట్ కోర్టులో వెలువడే ఆదేశాలతో సంతృప్తి చెందని బాధితురాలు / ప్రతివాది, ఈ ఆదేశాలు తమకు అందిన 30 రోజులలోగా సెషన్స కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు.

## 1. మహిళా రక్షణకు సంబంధించి ఇతర చట్టాల గురించి సంక్షిప్తీకరణ

## స్త్రీలపై హింస, అత్యాచారాలకు సంబంధించిన చట్టాలు:

భారత శిక్షాస్మృతి 350, 354, 509 సెక్షన్ల క్రింద

ఎ) అసహ్యకరమైన చూపులు, మాటల ద్వారా అవమానించడం.

బి) కావాలని శరీరాన్ని తాకడం, నొక్కడం, గిచ్చడం మొదలైన అసభ్యకర చర్యలు.

సి) అసభ్యంగా స్త్రీల ముందు మగవారు తమ మర్మావయవాలను ప్రదర్శించడం మొదలైనవన్నీ నేరాలు.

వీటిని స్త్రీలను వేధించడంగా, అవమానించడంగా పరిగణిస్తారు.

చాలామంది ఆడపిల్లలకు ఈ చట్టాల గురించి తెలియదు. తమకు జరిగిన ఇటువంటి అవమానాలను బయటకు చెప్పుకోలేక తమలో తాము కుమిలిపోతూ ఉంటారు. గ్రామాల్లో ఈ కారణాల వలన కొందరు పై చదువులకు పరాయి గ్రామంలోని బడికి వెళ్ళడానికి జంకి మానేస్తారు.

## ఈ క్రింద పేర్కొన్నవన్నీ స్త్రీలపై అత్యాచారాల క్రిందికే వస్తాయి.

సెక్షన్లు 375, 376, 376 (ఎ,బి,సి,డి) క్రింద వివిధ స్థితులలో జరిగే మానభంగాల కేసుల్లో రెండేళ్ళ నుండి పదేళ్ళ వరకు నేరస్థులకు శిక్ష విధిస్తారు.

ఎ) మూకుమ్మడిగా మానభంగం చేసినప్పుడు

బి) 1) పోలీసు స్టేషన్లలో మానభంగాలు జరిగినపుడు

2) జైలు సూపరింటెండెంట్లు లేదా మేనేజర్లు తమ నిర్బంధిత గృహం (రిమాండ్ హోమ్) లోని స్త్రీలపై అత్యాచారం చేస్తే

3) ఏ ప్రభుత్వోద్యోగి అయినా తన క్రింద పనిచేసే స్త్రీని పదవిని ఉపయోగించి లొంగతీసుకోవడానికి, వ్యామోహపరచడానికి ప్రయత్నించినా మానభంగం క్రింద పరిగణిస్తారు. అయిదేళ్ళు కారాగారా శిక్ష–జరిమానా కూడా విధించవచ్చు.

4) ఆస్పత్రుల్లో పనిచేసే సిబ్బంది ఎవరైనా తమ అధికారాన్ని ఉపయోగించి ఆస్పత్రిలోని ఏ స్త్రీతోనైనా లైంగిక సంబంధం పెట్టుకుంటే దానిని కూడా పైన పేర్కొన్న విధంగానే నేరంగా పరిగణిస్తారు.

సి) విడాకులు తీసుకొన్న తర్వాత భార్యపై అత్యాచారం చేస్తే

డి) స్త్రీ అనుమతి లేకుండా ఆమెను బలత్కారంగా అనుభవిస్తే

ఇ) 16 సంవత్సరాల వయస్సులోపు బాలికలతో లైంగిక సంబంధం ఏర్పరచుకుంటే

**మానభంగం :**

భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 375 ప్రకారం ఈ క్రింది ఆరు పద్ధతులలో దేని ప్రకారం ఒక మగవాడు ఒక స్త్రీతో సంభోగించితే అది మానభంగమే.

1) ఆమె ఇష్టానికి వ్యతిరేకంగా

2) ఆమె సమ్మతి లేకుంటే

3) ఆమెనో, ఆమె ఆత్మీయులనో కొడతామని బెదిరించి ఆమె సమ్మతిని పొందడం ద్వారా

4) ఆమె భర్తలా నటించి అంగీకారం పొందినా

5) మతిస్థిమితం లేని స్థితిలో లేక నిషాలో లేక ఏదైనా ఇచ్చి లోబర్చుకున్న స్థితిలో ఆమె అంగీకారం లేకున్నా

6) 16 ఏళ్ళలోపు వయస్సులో ఆమె అంగీకారం మీదే సంభోగం జరిగినా, 15 ఏళ్ళలోపు బాలికతో భర్త సంభోగించినా అది అత్యాచారమే అవుతుంది.

ఈ చట్టానికి 1980లో ఈ క్రింది సవరణ చేశారు.

అ) విచారణ రహస్యంగా జరగాలి (దీనివలన నిరసన తెలిపే అవకాశాలు అసలే లేకుండా పోతాయి)

ఆ) తన కస్టడీలో, సంరక్షణలో ఉన్న స్త్రీని రేప్ చేసిన పోలీసులు, జైలు హాస్టలు సూపరింటెండెంట్‌లు, ఆస్పత్రి ఉద్యోగులు వంటి ప్రభుత్వ సిబ్బంది అయినట్లయితే, ఆమె ఒకవేళ పర్దా ధరించే స్త్రీ అయినట్లయితే ఆమె తరపున తండ్రిగానీ, తల్లిగానీ లేదా సోదరిగానీ లేదా తల్లి సోదరుడు కానీ ఫిర్యాదు చేయవచ్చును. ఒకవేళ ఫిర్యాదు చేయు వ్యక్తి మిలిటరీలో పని చేస్తున్నందువలన డ్యూటీలో ఉండి రాలేకపోయినట్లయితే కూడా ఆ వ్యక్తి తరపున బంధువులు కేసు దాఖలు చేయవచ్చును.

## జీవిత చక్రంలో హక్కుల ఉల్లంఘన, అత్యాచారం

(1) **తల్లి గర్భంలో :-** గర్భంలో పాప ఉన్నదని పరీక్షలు తెలిపిన తరువాత గుట్టుచప్పుడు కాకుండా కొంతమంది గర్భస్రావం చేయించుకుంటున్నారు.

(2) **చిన్నతనంలో :-** స్త్రీ శిశుహత్యలు (పుట్టిన వెంటనే చంపడం), నిర్లక్ష్యం చేయటం, ఆ తరువాత శారీరకంగా, మానసికంగా వేధించటం, ఆహారంలో, ఆరోగ్యంలో, విద్యలో, ఆటపాటలలో వివక్షత

(3) **యవ్వనదశలో :-** హక్కుల ఉల్లంఘన, చిన్న వయసులో పెళ్ళి, పిల్లలు, వయసుకి మించిన పని, బాధ్యతలు, లైంగిక వేధింపులు, వ్యభిచారం చేయించటం.

(4) **ప్రత్యుత్పత్తి దశలో :-** భర్తవలన బలాత్కారం, మానసిక వేధింపు, హక్కుల ఉల్లంఘన, వరకట్న వేధింపు, మానభంగం, గర్భవతిగా ఉన్నప్పుడు గర్భస్రావం చేయించటం, చాలా సమాజాలలో భార్యను కొట్టటం సాధారణ చర్యగా చూస్తారు. పోలీసులు, న్యాయ యంత్రాంగం కూడా దీని గురించి ఫిర్యాదులు సీరియస్‌గా తీసుకోరు.

(5) **వృద్ధాప్యం దశలో :-** శారీరక, మానసిక, వేధింపు, ఆహార, ఆరోగ్య సేవల కొరత, సంరక్షణ చేసేవారు లేకపోవుట

(6) **వితంతువులు, పెళ్ళి చేసుకోని వారు, భర్తలు లేనివారు :-** వితంతువలను అశుభంగా భావించడం, శుభకార్యాలలో పాలు పంచుకోకుండా చేయడం, ఆస్తికోసం లేదా రక్షణ కోసం లైంగిక వేధింపు, లొంగతీసుకోవటం, అసభ్యంగా మాట్లాడటం, మానసిక వేధింపు

# చట్టాలు

## బాల్యవివాహాలు నిరోధక చట్టం

ఈ చట్టం ప్రకారం 18 సంవత్సరాలు నిండని ఆడపిల్లలను, 21 సంవత్సరాలు నిండని మగపిల్లలను చిన్న పిల్లల క్రిందనే పరిగణిస్తారు.

- 21 ఏళ్ళ లోపు వయసు కలిగి 18 సంవత్సరాలు నిండిన అబ్బాయి పద్దెనిమిది సం॥లు నిండని అమ్మాయిని వివాహం చేసుకున్నట్లయితే

15రోజులు జైలు శిక్ష లేదా వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు.

- 21 సంవత్సరాలు నిండిన అబ్బాయి 18 సంవత్సరాలు నిండని అమ్మాయిని వివాహం చేసుకున్నట్లయితే మూడు నెలలు జైలుశిక్ష, జరిమానా కూడా విధించవచ్చు.
- బాల్య వివాహాన్ని జరిపించేవారు, జరిపేవారు, దానికి సహాయపడేవారు ఎవరికైనా మూడు నెలలు జైలుశిక్ష విధించవచ్చు. (వీరిలో పురోహితులు, ఉభయుల తల్లితండ్రులు, దగ్గరి బంధువులు, స్నేహితులు ఎవరైనా వుండవచ్చు.
- బాల్య వివాహానికి సంబంధించిన నేరస్థులను మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా, ముందుగా తెలియపరచకుండానే లేదా తెలియపరచి (వారెంటు జారీ చేసి లేదా చేయకుండా) అరెస్ట్ చేయవచ్చు. అయితే పై విధంగా చేయడానికి వివాహం జరిగిన తేది నుంచి ఒక ఏడాది కాలంలోపల మాత్రమే అధికారం వుంది.
- బాల్య వివాహం జరగబోతున్నదని కానీ, జరుగుతున్నదని కానీ సరైన సమాచారం అందితే దానిని కోర్టు ఉత్తర్వు (ఇంజక్షన్ ఆర్డరు) ద్వారా నిలుపుదల చేయవచ్చు. నిలుపుదల ఉత్తర్వులను ఉల్లంఘిస్తే మూడు నెలలు జైలుశిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధించవచ్చు.

## పెళ్ళి రిజిస్ట్రేషన్‌కు అవసరమైన నిబంధనలు :

ప్రత్యేక వివాహాల చట్టం, 1954 ప్రకారం ప్రభుత్వ అధికారియైన రిజిస్ట్రారు వివాహాన్ని రిజిష్టరు చేస్తారు. ముస్లిం, పార్శీ, క్రైస్తవులు తప్పనిసరిగా వివాహాన్ని రిజిష్టరు చేసుకోవాలి. హిందువులకు తప్పని సరికాదు. పెళ్ళి ఈ చట్టం క్రింద జరిగితే విడాకులు కూడా ఈ చట్టప్రకారమే తీసుకోవాలి. 1872 నుండే మన దేశంలో కులాంతర వివాహాలు చట్టబద్ధం చేయబడినాయి. కులాంతర వివాహాలు ప్రసుత్తం ప్రత్యేక వివాహాల చట్టం క్రింద రిజిష్టరు చేయించుకోవాల్సి వుంటుంది. ఈ క్రింది షరతులు తప్పక పాటించాలి.

- వధూవరులిద్దరిలో ఎవరికైనా ఇంతకు మునుపే వివాహమై భర్తగానీ, భార్యగానీ బ్రతికి వున్నట్లయితే ఆ వివాహం రిజిష్టరు చేయబడదు.
- వారిరువురూ వయోజనులై (అంటే స్త్రీకి 18 సం॥లు, పురుషులు 21 సం॥లు దాటి) ఉండాలి. మంచి ఆరోగ్యం కలిగి వుండి మనస్ఫూర్తిగా

వివాహానికి అంగీకరించాలి.

- వారిద్దరి మధ్య వివాహబంధం నిషిద్ధమై ఉండరాదు. రక్తసంబంధీకులై వుండరాదు.
- ఇద్దరూ కలిసి రిజిస్ట్రారు ముందు అప్లికేషన్ పెట్టుకోవాలి. నెల రోజులలోగా ఎటువంటి అభ్యంతరాలూ లేనియెడల వారి వివాహం ముగ్గురు సాక్షుల సంతకాలతో రిజిష్టరు చేయబడుతుంది.

ఈ చట్టం క్రింద వివాహితులైన దంపతులకు పుట్టిన బిడ్డలు, తల్లిదండ్రుల ఆస్తులకు భారత వారసత్వపు చట్టం 1925 ప్రకారం వారసులు అవుతారు.

## బహు భార్యాతత్వం, రెండవ పెళ్లి :

బహు భార్యాతత్వం చట్టప్రకారం నిషిద్ధం, ఒక భార్యగాని, భర్తగాని బ్రతికి వున్నపుడు పురుషుడు గాని, స్త్రీ గాని ఇంకొక పెళ్ళి చేసుకోవడం నేరం. దీనికి 7సం॥లు శిక్ష పడుతుంది. అయితే మొదటి పెళ్ళిని కోర్టు రద్దు చేస్తే, రెండవ పెళ్ళి నేరం కాదు. మొదటి పెళ్ళి తరువాత భార్యాభర్తలు 7 సం॥లు కలిసి కాపురం చేయకుండా ఉన్నప్పుడు ఆ వివాహాన్ని కోర్టు రద్దు చేస్తుంది (భారత శిక్షా స్మృతి 494 సెక్షను).

## మనోవర్తి : క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 125 సెక్షన్

హిందు, పార్శి స్త్రీలు భర్త నుండి మనోవర్తి పొందవచ్చును. నెలకు 500 రూపాయల వరకు కోర్టులో విడాకులు పొందిన స్త్రీలకు భర్త చేత మనోవర్తి ఇప్పిస్తారు. కాని ముస్లిం స్త్రీలకు విడాకులు పొందిన నాటి నుండి మూడు మాసాల వరకే మనోవర్తి లభిస్తుంది. అయితే విడాకుల సందర్భంగా కట్నంతో సమానమైన మొత్తం మెహర్ అనేది కూడా లభిస్తుంది. షాభానో కేసులో సుప్రీం కోర్టు తీర్పు తర్వాత 1986లో భారత పార్లమెంటు చట్టాన్ని సవరించి 3 నెలల వరకు మాత్రమే మనోవర్తి యిచ్చే అవకాశం కలుగజేసింది.

## వితంత స్త్రీల పునర్వివాహం :

1856లోనే మనదేశంలో వితంత వివాహాలు చట్టబద్ధం చేయబడ్డాయి. దీనికి కారణం ఆనాటి సాంఘిక ఉద్యమాలు, ప్రస్తుతం వితంత పునర్వివాహ చట్టం, 1965 అమలులో వుంది. దీని ప్రకారం ప్రతి హిందూ వితంత స్త్రీ పునర్వివాహానికి అర్హురాలు.

## దత్తత మరియు సంరక్షకత్వం :

ముస్లిం, క్రైస్తవ, పార్శీ చట్టాలలో దత్తత చేసుకునే హక్కు చట్టబద్ధంగా స్త్రీలకు

లేదు. అయితే హిందూ స్త్రీ భర్త అనుమతితో దత్తత చేసుకోవచ్చు. అవివాహిత లేదా వితంతు హిందూ స్త్రీలకు దత్తత స్వీకార హక్కు వున్నది.

సంరక్షకత్వం రెండు విధాలు. ఆస్తి సంరక్షకత్వం - వ్యక్తి సంరక్షకత్వం

హిందూ చట్టాల ప్రకారం తండ్రి లేని పిల్లలకు సంరక్షకత్వం వహిస్తుంది. ఇది ఆస్తికి, వ్యక్తికి కూడా వర్తిస్తుంది. తండ్రి సంరక్షకత్వ బాధ్యత వహించలేకపోతే తల్లి ఆ బాధ్యత తీసుకొనే వీలుంది. తండ్రి సహజ సంరక్షకుడు. ముస్లింలలో తల్లికి సంరక్షక బాధ్యత లేదు. భర్త లేనప్పుడు తండ్రి సూచించిన వారే సంరక్షులు. పార్శీ, క్రైస్తవులలో తండ్రి లేనియెడల తల్లి సంరక్షక బాధ్యత తీసుకోవచ్చు.

## వివాహేతరం సంబంధాలు :

సెక్షన్ 493 ప్రకారం ఎవరైనా ఒక వ్యక్తి స్త్రీని మోసపూరితంగా భార్యగా నమ్మించి లైంగిక సంబంధాలు ఏర్పరచుకున్నట్లు ఋజువైతే అతనికి 10 సం॥ల వరకు శిక్ష విధించబడుతుంది. క్రిమినల్ ప్రోసీజర్ కోడ్ 494, 495, 496 సెక్షన్ల ప్రకారం మొదటి భార్య బ్రతికుండగా ఆ వివాహాన్ని కప్పి పుచ్చి వేరొక వివాహాన్ని చేసుకోవడం నేరం.

మరో పురుషుడి భార్య అని తెలిసి లేదా తెలియడానికి అవకాశం వుండి, అతని అనుమతి లేకుండా ఆవిడ ఇష్టప్రకారమే ఆమెతో మరో పురుషుడు లైంగిక సంబంధం పెట్టుకున్నట్లయితే అది మానభంగం కాకపోతే అడల్ట్రీ క్రిందకు వస్తుంది. ఆ నేరం చేసిన పురుషుడు ఐదేళ్ళవరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడును. కాని స్త్రీకి ఎటువంటి శిక్ష వుండదు.

## వ్యభిచార నిరోధ చట్టాలు :

ఈ చట్టం 1956లో చేయబడినది. అమ్మాయిల సరఫరా, వ్యభిచారుల ఆదాయంపై బ్రతకడం, బహిరంగ స్థలాలలో వ్యభిచారం చేయడం నేరం. కానీ వీరిలో ఎక్కువ మంది మోసాలకు గురైన వారు, అత్యాచారాలకు గురైనవారు, దారిద్ర్యాన్ని భరించలేక పారిపోయి వచ్చిన వారు లేదా కుటుంబ సభ్యులచే అమ్మివేయబడిన వారు వుంటారు. ఈ సమాజం వారిని బలవంతంగా వ్యభిచారులుగా తయారు చేస్తుంది. వ్యభిచార గృహాల నుండి రక్షింపబడిన స్త్రీ కోసం సంరక్షణ నారీనికేతన్‌లు ప్రభుత్వంచే నడుపబడుతున్నాయి.

## కుటుంబ వివాదాలు, దాంపత్య హక్కులు :

కుటుంబ కోర్టు చట్టం 1984 ప్రకారం ప్రతి 10 లక్షల జనాభా ఉన్న ప్రాంతంలో ఒక కోర్టును నెలకొల్పవచ్చు. వివాహం, కుటుంబ వివాదాలను సత్వరమే పరిష్కరించి రాజీ కుదిర్చే ఉద్దేశ్యంతో ఈ కోర్టులు నెలకొల్పబడ్డాయి. కుటుంబ వివాదాలలో విచారణ జరిపే అధికారం కుటుంబ కోర్టులున్న ప్రాంతంలో ఇతర కోర్టులకు లేదు. ఈ కోర్టులలో జడ్జీలుగా నియమింప బడటానికి స్త్రీలకే ప్రాధాన్యత ఇవ్వబడింది.

## దాంపత్య హక్కుల పునరుద్ధరణ :

సెక్షన్ 9 హిందూ వివాహ చట్టం ప్రకారం దాంపత్య హక్కుల పునరుద్దరణ కోరుతూ కోర్టుకు వెళ్ళే అవకాశం ప్రతి హిందూ స్త్రీకి వున్నది.

## వరకట్న నిషేధ చట్టం నిబంధనలు :

వివాహ సందర్భంలో వధూవరులు లేదా వారి తల్లిదండ్రులు విలువైన వస్తువులు, ఆస్తులు ఏవైనా నేరుగా, పరోక్షంగా ఇచ్చినా, ఇవ్వడానికి అంగీకరించినా, తీసుకొన్నా వాటినీ వరకట్నం క్రింద పరిగణిస్తారు.

1) ఎవరైనా వరకట్నం చెల్లించినా, తీసుకున్నా, ఇవ్వడానికి, తీసుకోవడానికి సహాయపడినా వారు శిక్షార్హులు, కనీసం ఐదు ఏళ్ళు జైలు శిక్ష, 15 వేల రూపాయల జరిమానా లేదా ఎంత కట్నం తీసుకుంటే అంత కట్నాన్ని జరిమానాగా విధించవచ్చును.

2) వధువు తరపున వారు ఇచ్చే బహుమతులు వారి ఆర్థిక హోదాకు మించి వుండరాదు. జాబితాలు వ్రాత పూర్వకంగా వుండాలి.

3) ప్రతి బహుమతి విలువ, ఇచ్చిన వ్యక్తి పేరు, ఎక్కడ ఇచ్చింది వ్రాయాలి.

4) జాబితాలను పెళ్ళి సందర్భంలో లేదా పెళ్ళయిన తరువాత వీలయినంత త్వరలో తయారుచేయాలి.

5) తయారు చేసిన జాబితా మీద వధూవరుల సంతకాలు చేయాలి.

6) కావాలనుకొంటే వివాహం కోసం వచ్చిన వారి మిత్రులలో, బంధువులలో ఎవరితోనైనా కూడా ఆ జాబితాల మీద సంతకాలు చేయించవచ్చును.

ఈ చట్టం క్రింద ఇచ్చిన కట్నాన్ని తిరిగి తీసుకునే హక్కు కూడా వున్నది:

కట్నం వధువు పేరు మీద కాకుండా వేరే ఎవరి పేరు మీద తీసుకున్నా సరే.

7) పెళ్ళికి ముందు గానీ, పెళ్ళినాటి నుంచి మూడు నెలలలోపు గాని ఎపుడు తీసుకొన్నా కట్నం ఆస్తి ఆమె పేరు మీదకు మార్చాలి.

8) పెళ్ళయి ఏడేళ్ళ లోపున ఏ కారణం వల్లనైనా స్త్రీ చనిపోతే ఆ కట్నం ఆస్తి ఆమె వారసులకు అప్పజెప్పాలి.

9) అలా చేయనట్లయితే ఆమె తరపు వాళ్ళు లేదా ఆమె తల్లిదండ్రులు, పిల్లలు, దగ్గరి బంధువులు, గుర్తింపు పొందిన స్వచ్ఛంద సేవా సంస్థ ఎవరైనా కోర్టుకు ఫిర్యాదు చేయవచ్చును.

10) పెళ్ళయిన ఏడు ఏళ్ళలోపు స్త్రీ అనుమానాస్పద స్థితిలో చనిపోతే, కట్నం వేధింపులకు గురై వుంటే కేసును వెంటనే పోలీసుస్టేషన్‌లో నమోదు చేయించాలి.

11) పెళ్ళయిన ఏడు ఏళ్ళలోపు ఏ స్త్రీ అయినా భర్త లేదా భర్త తరపు బంధువుల ద్వారా హింసకు గురై చనిపోయినట్లు నిరూపించబడితే, ఆ కేసులో నేరస్థులకు కనీస శిక్ష ఏడేళ్ళు కారాగార వాసం. జీవితఖైదు కూడా విధించవచ్చు.

12) స్త్రీని శారీరకంగానే కాక, మానసికంగా హింసించి, ఆ స్త్రీ ఆత్మహత్యకు పాల్పడేలా చేసిన సందర్భాలలో కూడా ఈ చట్టాన్ని వర్తింప చేయవచ్చును.

## విడాకుల చట్టం

వివాహ జీవితం విచ్ఛిన్నమైన సందర్భంలో ఇద్దరూ విడాకుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఆర్థికంగా నిలదొక్కుకోలేని స్త్రీ భర్త ప్రతిపాదించిన విడాకులను తిరస్కరించవచ్చు.

స్త్రీలు ఈ క్రింది కారణాలు వున్నప్పుడు విడాకుల కోసం దరఖాస్తు పెట్టుకోవచ్చును :

1) భర్త మానసికంగా, శారీరకంగా హింసించినప్పుడు

2) భర్త మరో వివాహం చేసుకొన్నప్పుడు

3) భర్త మరో స్త్రీని మానభంగం చేసినప్పుడు

4) భర్త ఇతర స్త్రీలతో అక్రమ సంబంధాలు పెట్టుకొన్నపుడు లేదా మరో స్త్రీతో సహజజీవనం చేస్తున్నపుడు

5) భర్త నయం కానటువంటి మానసిక రోగం లేదా ఇతర జబ్బులతో వుండి వాటిని వివాహానికి పూర్వం తెలియజేయనట్లయితే

6) పెళ్ళయిన తరువాత పై పేర్కొన్నటువంటి జబ్బులు రావడం వలన లేదా అతనికి కుష్టువ్యాధి సోకినట్లయితే

7) భర్త మతం మార్చుకుంటే

8) భర్త ఏడేళ్ళు కనిపించకుండా పోతే

9) స్త్రీకి 18 ఏళ్ళు నిండక ముందు వివాహం జరిగినట్లయితే

10) గృహింస చట్టం

11) ఉద్యోగినులు – పనిచేస్తున్న పరిసరాలలో వేదింపుల – నుండి పరిరక్షణ (చట్టాలు) ఉత్తర్వులు

# ఫారం - I

(చూడండి రూల్స్ 5(1) & (2), 17 (3)

మహిళలను రక్షించడానికి ఉద్దేశించిన గృహహింస చట్టము, 2005 (43 of 2005) సెక్షన్ 9 (b) మరియు 37 (2) (c) ప్రకారం గృహ సంఘటనా సమాచారం.

1. ఫిర్యాదిదారు వివరాలు / పీడిత వ్యక్తి.

   (i) ఫిర్యాదిదారు పేరు / పీడిత వ్యక్తి :

   (ii) వయస్సు.

   (iii) తను భాగస్వామిగా నివసిస్తున్న ఇంటి చిరునామా.

   (iv) ప్రస్థుత చిరునామా.

   (v) ఫోన్ నెంబర్.

2. బాధ్యత వహిస్తున్నటువంటి వ్యక్తుల వివరాలు

| క్రమ సంఖ్య | పేరు | పీడిత వ్యక్తితో బంధుత్వం | చిరునామా | టెలిఫోన్ నెంబర్ |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| | | | | |

3. పీడిత వ్యక్తికి సంబంధించిన పిల్లల సమాచారము

   (ఎ) పిల్లలు ఎంతమంది :

   (బి) పిల్లల వివరాలు :

| పేరు | వయస్సు | లింగము | ప్రస్థుతం ఎవరి దగ్గర నివసిస్తున్నారు. |
|---|---|---|---|
| | | | |

4. గృహహింసకు సంబంధించిన వివరాలు.

| క్రమ సంఖ్య | తేదీ, స్థలం హింస జరిగిన సమయం | గృహ హింస జరిపినటు వంటి వ్యక్తి | హింస ఏరకమైనటు వంటి ది శారీరక హింస | రిమా ర్కులు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |

ఏవిధమైనటువంటి గాయము కలిగించ బడినదో దయచేసి వివరించండి.

(i) లైంగిక హింస ఈ క్రింద వివరించిన కాలమ్స్‌లో ఏది వర్తిస్తే దానిలో(✔) టిక్ మార్క్ పెట్టండి.

- ❑ బలవంతపు లైంగిక సంభోగం
- ❑ బలవంతంగా బూతుబొమ్మలు చూపించడం లేదా ఇతర అశ్లీల చిత్రాలు చూపించడం.
- ❑ బలవంతంగా ఇతరులకు ఆనందాన్ని అందింపజేయుడానికి మిమ్మల్ని ఉపయోగించడం.
- ❑ లైంగిక వ్యవహారానికి సంబంధించి నటువంటి మరేవిధమైనటువంటి యితర చర్య, తిట్టడం, అవమానపరచడం, అగౌరవ పరచడం లేదా మరోవిధంగా మీ గౌరవాన్ని దిగజార్చుడం. (దిగువ యిచ్చినటువంటి ఖాళీ స్థలంలో దయచేసి వివరాలను స్పష్టపరచండి.)

(ii) మీ ప్రవర్తనపై లేదా మీ నడవడికపై నిందలు / అపవాదు.

- ❑ కట్నం తేనందుకు అవమానపరచడం

తదితరమైనటువంటివి.

- వుగపిల్లవాడు కలుగనందుకు అవమానపరచడం.
- పిల్లలు కలుగనందుకు అవమాన పరచడం.
- అగౌరవంగా వ్యవహరించడం, అవమానపరచడం లేదా బలహీనపరిచే విధంగా మాట్లాడటం / కథనాలు అల్లడం.
- అపహాస్యం చేయడం.
- అవమానకరమైన పేర్లు పెట్టి పిలవడం.
- స్కూలుకు వెళ్ళకుండా, కాలేజీకి వెళ్ళకుండా లేదా మరే యితరవిధమైన విద్యా కేంద్రాలకు వెళ్ళకుండా నిరోధించడం.
- ఉద్యోగానికి వెళ్ళకుండా అడ్డుకోవడం.
- ఇంట్లోనుంచి బయటికి వెళ్ళకుండా నిరోధించడం.
- ఏదైనా ఒక ప్రత్యేకమైనటువంటి వ్యక్తిని కలుసుకోకుండా అడ్డుకోవడం.
- నీ ఇష్టానికి వ్యతిరేకంగా నిన్ను వివాహం చేసుకోమని బలవంత పెట్టడం.
- నీకు ఇష్టమైన వ్యక్తిని వివాహం చేసుకోకుండా నీకు అడ్డుపడటం.
- వారికి ఇష్టమైనటువంటి ఒక వ్యక్తిని మాత్రమే వివాహం చేసుకోవాలని బలవంత పెట్టడం.
- మరే ఇతరమైనటువంటి మౌఖిక లేదా

భావావేశముతో కూడుకున్నటువంటి దుర్భాష.

(దిగువనిచ్చిన ఖాళీస్థలములో స్పష్టపరచండి)

(iii) ఆర్థికపరమైన హింస.

- నీకు నీ పిల్లలకు సరిపోయిన ధనాన్ని సమకూర్చక పోవడం.
- ఆహారాన్ని, బట్టలను, మందులను నీకు లేదా నీ పిల్లలకు సమకూర్చక పోవడం.
- నీవు నివసిస్తున్న ఇంట్లో నుంచి నిన్ను వెళ్ళగొట్టడం.
- ఇంట్లో ఏదైనా ఒక భాగాన్ని ఉపయోగించకుండా ఆ భాగానికి వెళ్ళకుండా నిరోధించడం.
- ఉద్యోగానికి వెళ్ళకుండా నిరోధించడం లేదా అడ్డంకులు సృష్టించడం.
- ఉద్యోగం కూడా చేయకుండా నిరోధించడం.
- అద్దె ఇంట్లో వుంటున్నట్లయితే - అద్దె చెల్లించకుండా ఉండటం.
- దుస్తులు లేదా సాధారణంగా గృహములో ఉపయోగించే యితర వస్తువులు ఉపయోగించకుండా అడ్డుకోవడం.
- స్త్రీ ధనానికి సంబంధించినటువంటి విలువైన వస్తువులను నీకు సమాచారం అందివ్వకుండా, నీ ఇష్టము లేకుండా అమ్మెయ్యడం లేదా తాకట్టు పెట్టడం.
- నీ జీతాన్ని, నీ ఆదాయాన్నీ, నీ కష్టార్జితాన్ని బలవంతంగా తీసుకోవడం.

- ❑ స్త్రీ ధనాన్ని హస్తగతం చేసుకోవడం.
- ❑ కరెంట్ బిల్లు తదితర యితర బిల్లులు కట్టకపోవడం.
- ❑ ఇతర విధములైనటువంటి ఆర్థిక హింస.

(దిగువనిచ్చిన ఖాళీస్థలములో స్పష్టపరచండి)

(iv) వరకట్న సంబంధిత క్షోభకు గురిచేయడం.

- ❑ వరకట్న సంబంధిత డిమాండ్లు, దయచేసి స్పష్టపరచండి.
- ❑ వరకట్నానికి సంబంధించిన యితర వివరాలు ఏమైనా ఉంటే స్పష్టపరచండి.
- ❑ వరకట్న సంబంధిత వస్తువుల వివరాలు స్త్రీ ధనము తదితరమైన వాటికి సంబంధించిన వివరాలు ఈ ఫారములో జతపరచండి.
- ❑ ఔను
- ❑ కాదు.

(v) కుటుంబ హింసకు సంబంధించి నీకు వ్యతిరేకముగా గానీ నీ పిల్లలకు వ్యతిరేకముగా గానీ నీ పిల్లలకు వ్యతిరేకంగా గానీ ఏమైనా చర్యలు వుంటే తెలియజేయండి.

ఫిర్యాదిదారు / పీడితురాలి సంతకం
లేదా వేలిముద్ర.

5. జతపరచిన డాక్యుమెంట్ల జాబితా.

| డాక్యుమెంట్ పేరు | తేదీ | ఇతర వివరాలు |
|---|---|---|
| 1 | 2 | 3 |
| మెడికో లీగల్ ధృవపత్రము<br>డాక్టర్ సర్టిఫికెట్ లేదా డాక్టర్ రాసి యిచ్చిన చీటి.<br>స్త్రీ ధనము యొక్క జాబితా<br>ఇతర డాక్యుమెంట్స్. | | |

6. "గృహహింస, నిరోధక చట్టము - 2005 ప్రకారం మహిళల రక్షణ" అనే చట్టము ప్రకారం నీకు రక్షణ, అవసరమని ఉత్తర్వు యివ్వబడింది.

| క్రమ సంఖ్య | ఉత్తర్వులు | ఔను/కాదు | మరేయితరమైన సమాచారం |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. | సెక్షన్ 18 ప్రకారం సంరక్షణ ఉత్తర్వులు. | | |
| 2. | సెక్షన్ 19 ప్రకారం నివాస ఉత్తర్వులు. | | |
| 3. | సెక్షన్ 20 ప్రకారం నిర్వహణ ఖర్చు ఉత్తర్వులు. | | |
| 4. | సెక్షన్ 21 ప్రకారం అదుపులోకి తీసుకునే ఉత్తర్వులు. | | |
| 5. | సెక్షన్ 22 ప్రకారం నష్టపరిహారం ఉత్తర్వులు | | |
| 6. | ఇతర ఉత్తర్వులు (స్పష్టపరచండి) | | |

7. నీకు కావలసిన సహాయం

| క్రమ సంఖ్య | లభ్యంగా వున్న సహాయము |
|---|---|
| 1 | 2 |
| 1. | కౌన్సిలర్ |
| 2. | పోలీసు సహాయం |
| 3. | నేరం చేసినందుకు తగు చర్యను కొనసాగించే ప్రక్రియ చేపట్టడంలో సహాయం |
| 4. | సంరక్షక గృహం. |
| 5. | వైద్య సదుపాయాలు |
| 6. | చట్టపరమైన సహాయం అందించడం. |

8. గృహ సంఘటన సమాచారాన్ని (Domestic Incident Report) రిజిష్టర్ చేయమని పోలీసు అధికారికి ఉత్తర్వులు యివ్వడం.

ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం గానీ లేదా మరేవిధమైనటువంటి యితర చట్టము ప్రకారం ఈ ఫారములో ఎక్కడైనా సమాచారం తెలియపరచినట్లయితే పోలీసు అధికారి ఈ క్రింది చర్య తీసుకోవాలి.

(a) పీడిత వ్యక్తికి తెలియజేయవలసినది ఏమిటంటే – క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 (2 of 1974) ప్రకారం First Information Report ను యిచ్చి నేర చర్యను కొనసాగించే ప్రక్రియను కూడా చేపట్టవచ్చునని సమాచారం అందించాలి.

(b) ఒకవేళ పీడిత వ్యక్తి 'క్రిమినల్ ప్రొసీడింగ్స్' కు ఇష్టపడకపోయినట్లయితే – "Daily Dairy Entry" లో ఆ సమాచారాన్ని పొందుపరచాలి. గృహ సంఘటన సమాచారంలో యిచ్చిన వివరాల ప్రకారం వివరాలు నమోదు చేయాలి. పీడిత వ్యక్తికి నేరస్థుడితో అతి దగ్గరి సంబంధ బాంధవ్యాలు వుండటం వల్ల గృహహింస చట్టం ప్రకారం సంరక్షణ విషయమై "సివిల్ రెమెడీస్" ను కోరుతున్నది. ఆమె యిచ్చిన సమాచారం ప్రకారం తగు విచారణ జరిగేంత వరకు FIR రిజిష్టర్ చేయకుండా వ్యవహారాన్ని అపరిష్కృతంగా ఉంచడం జరుగుతుంది.

(c) ఏదైనా శారీరక గాయం లేదా ఏదైనా బాధకలుగుతున్నట్లు పీడిత వ్యక్తి గనుక రిపోర్టు చేసినట్లయితే వెంటనే తగు వైద్య సహాయాన్ని అందించాలి. పీడిత వ్యక్తికి వైద్య పరీక్ష జరుపడానికి అవసరమైన చర్య తీసుకోవాలి.

స్థలం : సంరక్షిత అధికారి యొక్క సంతకం

/ సేవలను అందించే అధికారి సంతకం

పేరు :

తేది : చిరునామా:

ప్రతులు :

1. స్థానిక పోలీసు స్టేషన్‌కు
2. సేవలను అందించే అధికారి / సంరక్షిత అధికారికి
3. పీడిత వ్యక్తికి.
4. మేజిస్ట్రేట్‌కు.

# ఫారం - 2

(నియమం 6(1) అనుసరించి)

**సెక్షన్ 12 మహిళా గృహహింస రక్షణ చట్టం 2005 (43/2005) ప్రకారం బాధితురాలు దాఖలు చేయు ఫిర్యాదు.**

మేజిస్ట్రేట్

-------------------------

-------------------------

-------------------------

వారి దివ్య సముఖమునకు

సెక్షన్ 12ను అనుసరించి దాఖలు చేయు ఫిర్యాదు

అయ్యా,

**1. గృహహింస ప్రాథమిక నివేదికతో పాటు అర్జీని సమర్పించు ఫిర్యాది.**

(ఎ) బాధితురాలు ☐

(బి) ప్రొటెక్షన్ ఆఫీసర్ ☐

(సి) బాధితురాలి తరపున ఫిర్యాదు చేసిన ఇతర వ్యక్తి ☐

(సందర్భానుసారంపై బాక్సులలో (✔) టిక్ 'గుర్తు' ను పెట్టవలెను)

**2. గృహహింస ప్రాథమిక నివేదికను స్వీకరించి కోర్టును ఈ క్రింద ఉదహరించిన ఆదేశములను ఇప్పించమని కోరడమైనది.**

(ఎ) సెక్షన్ 18 కింద రక్షణ ఆదేశములు.

(బి) సెక్షన్ 19 కింద గృహవసతి ఆదేశములు.

(సి) సెక్షన్ 20 కింద ప్రతివాదిపై బాధితురాలి భృత్తిని చెల్లించమని ఆదేశములు.

(డి) సెక్షన్ 21 కింద అనువైన ఆదేశములు.

(ఇ) ప్రతివాదిపై బాధితురాలికి నష్టపరిహారాన్ని చెల్లించమని ఆదేశములు.

(ఎఫ్) ఏవైనా తాత్కాలిక ఆదేశములు.

(జి) ఏవైనా ఇతర ఆదేశములు.

**3. బాధితురాలు కోరు తక్షణ ఆదేశములు**

(i) సెక్షన్ 18 కింద రక్షణ కొరకై అర్ధించు ఆదేశములు

☐ ప్రతివాదిని బాధితురాలితో ఏవిధమైన సంబంధములను పెట్టుకోరాదని నిషేధించుట.

☐ ప్రతివాదిని బాధితురాలు పని చేయు ప్రదేశములు / అభ్యసించు స్కూలు మరియు కాలేజిని కానీ, లేక బాధితురాలు దర్శించకుండా నిషేధించుట.

☐ బాధితురాలు పనిచేయు ఆఫీసును చేరవద్దని ప్రతివాదిని నిషేధించుట;.

☐ బాధితురాలి సంతతి విద్యను అభ్యసించు స్కూళ్ళను, కళాశాలలను ప్రతివాది దర్శించకుండుట.

☐ కళాశాలకు పోవుటను నిలుపు చేయు ప్రతివాది చర్యలను నిషేధించుట;.

☐ బాధితురాలికి ఏవిధమైన ఉత్తరములను వ్రాయకూడదని ప్రతివాదిని నిషేధించుట.

☐ బాధితురాలికి చెందిన ఆస్తులను ప్రతివాది ఏరూపములోనూ దాఖలు పరచకుండుట.

☐ బాధితురాలికీ, ప్రతివాదికీ కల జాయింట్ ఎకౌంట్లను, ప్రతివాది ఉపయోగించుకోకుండా కాపాడుట.

☐ బాధితురాలి బంధు మిత్రులను ప్రతివాది భయభ్రాంతులకు గురి చేయకుండుట.

☐ ఏదైనా ఇతర ఆదేశము.

(ii) సెక్షన్ 19 కింద గృహవసతిని గురించిన ఆదేశములు :

☐ బాధితురాలిని గృహము నుండి బయటకు గెంటరాదని ప్రతివాదిపై నిషేధాజ్ఞను ఇచ్చుట.

☐ బాధితురాలు నివసించు భాగములోనికి ప్రతివాది చొరబడుటను నిషేధించుట.

☐ బాధితురాలు నివసించు గృహమును దఖలు పరచకుండా ప్రతివాదిని నిషేధించుట.

☐ ప్రతివాది కుటుంబ గృహములో నివసించుటకై తనకుగల అర్హతను వదలుకొనకుండా అతడిని నిషేధించుట.

☐ గృహహింసకు గురి చేయు ప్రతివాదులను కుటుంబ గృహము నుండి తొలగి పొమ్మని ఆదేశించుట.

☐ బాధితురాలికి వసతులలో సమతుల్యమైన వేరొక గృహవసతిని కల్పించమని ప్రతివాదిని ఆదేశించుట.

(iii) **సెక్షన్ 20 కింద ద్రవ్యపరమైన ఆదేశములు :**

☐ జీతములను కోల్పోయినచో దాని మొత్తము ☐

☐ వైద్యము కొరకైన ఖర్చులు ☐

☐ ఏదైనా ఆస్తి నష్టమైతే దానికి పరిహారము ☐

☐ శారీరక, మానసిక బాధలు, ఆవేదన నిమిత్తం కోరు పరిహారము ☐

☐ పై అంశముల మొత్తము ☐

☐ ఏవైనా ఇతర పరిహారములు ☐

(iv) సెక్షన్ 20 కింద ప్రత్యేకముగా లేక అదనముగా కోరు పరిహారములు :

☐ తిండి, బట్టలు, వైద్యము మరియు నిత్యావసరముల కొరకు అవసరమైన మొత్తం. నెలకు ☐

☐ స్కూలు ఫీజు మరియు దానికి సంబంధించిన ఖర్చులు - నెలకు ☐

☐ గృహ అవసరములకగు ఖర్చులు - నెలకు ☐

☐ ఏవైనా ఇతర ఖర్చులు - నెలకు ☐

☐ వెరసి ☐

☐ ఏవైనా ఇతర అవసర ఖర్చులు

పైవసతులను కల్పించవలసినదిగా ప్రతివాదులను ఆదేశించుట.

(v) సెక్షన్ 21 కింద సంతతి

ప్రతివాది నుంచి పసివారి రక్షణను

☐ బాధితురాలికి అప్పగించుట

☐ వేరే ఇతరులెవరికైనా అప్పగించుటను గురించి ప్రతివాదిపై ఆదేశములను యిచ్చుట.

(vi) సెక్షన్ 22 కింద పరిహారమును ఇప్పించమని ప్రతివాదిని ఆదేశించుట.

(vii) ఏవైనా ఇతర ఆదేశములు ☐

**4. ఏవైనా తగాదాలు కోర్టులలో విచారణ జరుగుచుండిన యెడల వాటి వివరములు మరియు వాటిలోని నిర్ణయములు**

(a) ☐ శిక్షాస్మృతి కింద విచారణకు వేచియున్న కేసుల వివరములు ☐

☐ శిక్షాస్మృతి కింద పూర్తియైన కేసుల వివరములు ☐

(b) ☐ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ కింద విచారణకు వేచి ఉన్న కేసుల వివరములు

☐

☐ క్రిమినల్ ప్రొసీజర్ కింద ముగిసిన కేసుల తీర్పు వివరణలు ☐

(c) ☐ హిందూ వివాహ చట్టం క్రింద విచారణకు వేచి ఉన్న కేసుల వివరములు ☐

☐ హిందూ వివాహచట్టం క్రింద ముగిసిన కేసుల తీర్పు వివరణలు ☐

(d) ☐ హిందూ అడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ చట్టం కింద విచారణకు వేచియున్న కేసుల వివరములు ☐

☐ హిందూ వివాహ చట్టం క్రింద ముగిసిన కేసుల తీర్పు వివరణలు ☐

(e) ☐ ఏదైనా ఇతర చట్టం కింద భృతికొరకై దాఖలు చేసిన కేసు వివరములు

తాత్కాలిక భృతి – నెలకు ☐

శాశ్వత భృతి – నెలకు ☐

(f) ☐ ప్రతివాది జుడీషియల్ కస్టడి కొరకు పంపబడితే

☐ వారం లోపలిదైతే ఎన్ని దినములు ☐

☐ నెల లోపలిదైతే ఎన్ని దినములు ☐

☐ నెలకు మించినదైతే ఎంతకాలము ☐

(g) ☐ అంతకు మించినదైతే ఎంతకాలము నుంచీ ☐

అభ్యర్థన :

పైన ఉదహరించిన అంశముల ప్రకారం బాధితురాలు తగు ఆదేశములను ఇవ్వవలసినదిగా అర్థించడమైనది.

స్థలము : ఫిర్యాదుదారు/ బాధితురాలు

తేదీ : న్యాయవాది

## ధృవీకరణ

పైన ఉదహరించిన 1 నుండి 12లోని అంశములన్నింటిని సరిచూసి ధృవీకరించబడినది.

ధృవపరచు వ్యక్తి

తేది : ప్రొటెక్షన్ ఆఫీసర్ సంతకము

– 0 –

## ఫారం -3

(నిబంధన 6(4) మరియు 7 క్రింద)

సెక్షన్ 23 (2) మహిళా గృహహింస రక్షణ చట్టం, 2005 ప్రకారం దాఖలు చేయవలసిన అఫిడవిట్

(మేజిస్ట్రేట్ వారి సముఖమునకు)

విషయము : పోలీస్ స్టేషన్

శ్రీమతి..................................... మరియు ఇతరుల ఫిర్యాది

మరియు

శ్రీ.......................................... మరియు ఇతరులు ప్రతివాది

అఫిడవిట్

నేను అనగా శ్రీమతి.................................................................. భర్త శ్రీ...................................... నివాసము:.......................... ప్రస్తుత నివాసము.......................... ప్రమాణముపై ధృవపరచి విన్నవించున దేమనగా :

1. నేను అర్జీదారురాలను. నేను ఈ అర్జీని నా తరపునా నా సంతతి తరపున దాఖలు చేయుచున్నాను.
2. నేను నా సంతతికి సహజ సంరక్షకురాలను.
3. నాకు ఈ కేసునందలి విషయములు అన్నీ తెలుసుకనుక నాకు ఈ అఫిడవిట్‌ను దాఖలు చేయు అర్హత ఉన్నది.
4. వాంగ్మూల కర్త ప్రతివాదితో......... నుంచి సహజీవనము చేయు చున్నది.
5. నమూనా 2 అర్జీలో కోరిన అన్ని వసతులు ఆమె అనుమతిపైననే చేర్చబడినవి.
6. నమూనా 2 అర్జీలో వ్రాసిన అన్ని విషయములు ఆమెకు అర్థమగురీతిన ఆమె భాషలో వివరింపబడినవి.
7. పైన ఉదహరించిన నమూనా 2 అర్జీలోని అంశములన్నింటినీ మీ అఫిడవిట్‌లో భాగముగా చదువవలెను.
8. జరుగుచున్న గృహహింస చర్యలు కొనసాగుననే అభిప్రాయముతో ప్రతివాదిపై ఈ క్రింది చర్యలు తీసుకొనుటకు ప్రార్థించడమైనది.

9. ప్రతివాది ఈ క్రింది విధముగా బాధితురాలిని బాధించుచున్నాడు.

..............................................................................

..............................................................................

..............................................................................

10. ఇందులో జతపరచిన నమూనా 2లో కోరిన పరిహారములు అతి తొందరగా ప్రసాదించకపోతే వాజ్మూల కర్త చాలా కష్టములకు, బాధలకు గురికావలసి ఉండును. మరియు, ప్రతివాది చేయు హింస బలపడవచ్చును. అందుచేత, ప్రతివాది హాజరులో లేకపోయినా తక్షణపు, మరియు తాత్కాలిక ఆదేశములిచ్చుట ధర్మయుక్తమై ఉన్నది.

11. పైన ఉదహరించిన అంశములన్నీ తెలిసినంతవరకు సత్యములు మరియు అవి అన్నియు సత్యములని నమ్ముటను ధృవపరచడమైనది.

వాజ్మూల కర్త

## ధృవీకరణ

ఈ అఫిడవిట్‌లో ఉదహరించిన అన్ని అంశములు నిజమేనని మరియు నిజమైనవనే నమ్మకంతో మరియు అవి ఏవీ అబద్ధములు కావని, ముఖ్యమైన అంశములు వేటినీ దాచలేదని, వాటినన్నింటిని సరిచూసి ధృవీకరించడమైనది.

వాజ్మూల కర్త.

# ఫారం - 4

(నిబంధన 8 (1) (ii) కింద)

## మహిళా గృహహింస రక్షణ చట్టం, 2005 ప్రకారం గృహహింస బాధితురాలికి తెలియపరచవలసిన అంశములు

1. నీవు నివసించు గృహములో నిన్నెవరైనా తిడుతున్నా, కొడుతున్నా లేక నీతో దుర్భాషలాడుతున్నా నీవు గృహహింస బాధితురాలిగా చట్టం గుర్తించును. మహిళా గృహహింస రక్షణ చట్టం, 2005 నీకు అనేక రక్షణలు, మరియు సహాయక వసతులు ఏర్పరచునని గుర్తించవలెను. వాటినన్నింటిని నీవు కోర్టు ద్వారా పొందవచ్చును.

2. నీతో నివసించు వారెవరైనా ఈ క్రింద ఉదహరించిన చర్యలను చేపట్టినచో వారిని ఈ చట్టం కింద బాధ్యులుగా నిర్ణయించి వారిపై చర్య తీసుకోబడును. నీకు కల్పించు బాధలలో నీ పిల్లల బాధలు కూడా నీవిగానే భావించబడును.

(అ) శారీరక బాధలు, ఉదాహరణకు

(i) కొట్టుట

(ii) లెంపలేయుట

(iii) దెబ్బలను కొట్టుట

(iv) కొరకుట

(v) తన్నుట

(vi) గుద్దుట

(vii) తోయుట

(viii)తట్టుట

(ix) శారీరకముగా ఏవైనా బాధాకరమైన పనులను చేయుట

(ఆ) లైంగిక దుష్ప్రవర్తన – ఉదాహరణకు

(i) బలవంతపు లైంగికచర్య

(ii) బలవంతముగా లైంగికపరమైన వస్తువులను, మరియు బొమ్మలను చూపించుట

(iii) లైంగిక ప్రవృత్తిని సూచించు ఇతర చర్యలు

(iv) పసివారితో లైంగిక చర్యలు

(ఇ) మానసిక వేధింపులు – ఉదాహరణకు

(i) కించపరచుట

(ii) అనుచితపేర్లతో పిలుచుట

(iii) ప్రవర్తనను శంకించుట

(iv) మగశిశువును కనలేదని కించపరచుట

(v) కట్నం తేలేదని కించపరచుట

(vi) బాధితురాలినిగానీ, ఆమె సంతతిని గానీ బోధనాలయములకు హాజరు కాకూడదని నిషేధించుట

(vii) బాధితురాలిని ఏవృత్తిని చేపట్టరాదని నిషేధించుట

(viii) బాధితురాలిని వృత్తి నుంచి విరమించమని బాధించుట

(ix) బాధితురాలినీ, ఆమె సంతతిని గడపదాటరాదని నిషేధించుట

(x) బాధితురాలిని పరాయివారితో సంభాషించరాదని నిషేధించుట

(xi) వివాహం చేసుకోనేందుకు సమయంకాని స్థితిలో వివాహం చేసుకోమని బాధించుట

(xii) వివాహం చేసుకోదలచిన వ్యక్తిని వివాహం చేసుకోరాదని శాసించుట.

(xiii) ఎంపిక చేసిన వ్యక్తినే వివాహం చేసుకోమని శాసించుట

(xiv) ఆత్మహత్య చేసుకొంటామని భయపెట్టుట.

(xv) మానసికమైన ఇతర వేధింపులు

(ఈ) ద్రవ్యపరమైన వేధింపులు – ఉదాహరణకు

(i) నిత్యావసరములకు అవసరమైన పైకమును బాధితురాలికి, ఆమె సంతతికీ కల్పించక పోవుట

(ii) బాధితురాలికీ ఆమె సంతతికీ ఆహారమును, కట్టుగుడ్డలను, మరియు మందులను అందించకపోవుట

(iii) చేయుచున్న ఉద్యోగముకు అంతరాయములు కల్పించుట

(iv) చేయుచున్న ఉద్యోగములో చేయు పనులకు విఘాతము కల్పించుట

(v) ఉద్యోగము చేపట్టుటకు అనుమతిని ఇవ్వకుండుట

(vi) సంపాదించు జీతమును బలవంతముగా తీసుకొనుట

(vii) సంపాదించిన వేతనము ఖర్చు చేసుకొనుటకు అడ్డుతగులుట

(viii) ఇంటి నుంచి గెంటివేయుట

(ix) ఇంటిలోనే తాను ఉపయోగించుకొను భాగమును

ఉపయోగించుకోనీయకుండుట.

(x) గృహములో ఉన్న వస్తువులను, వసతులను అనుభవించనీయకుండుట

(xi) నివసించు ఇంటికి అద్దెను చెల్లించకుండుట

3. గృహహింస బాధితురాలు కోర్టునుంచి పొందగల వసతులు :

(ఎ) సెక్షన్ 18 క్రింద:

(i) గృహహింసను నిలుపుచేయుట కొరకు ఆదేశములు

(ii) బాధితురాలి నుంచి సంగ్రహించిన స్త్రీధనమునూ, నగలనూ, బట్టలను తిరిగి ఆమెకు ఇప్పించుట

(iii) జాయింట్ ఎకౌంటు ఉన్నచోట, మరియు జాయింట్ లాకర్లు ఉన్నచోట ప్రతివాదులపై ఆ ఎకౌంట్లను వినియోగించరాదని నిషేధించుట

(బి) సెక్షన్ 19 క్రింద :

(i) బాధితురాలు నివసించు గృహములో ఆమెను నివసించవద్దనుటను నిషేధించుట.

(ii) బాధితురాలుని గృహములో నివసించుటకు అభ్యంతరములను కల్పించు చర్యలను నిషేధించుట

(iii) బాధితురాలు నివసించు గృహమును దాఖలు పరచరాదని నిషేధించుట

(iv) బాధితురాలు నివసించు గృహము అద్దెకు తీసుకొన్న గృహమైతే దానిపై అద్దెను చెల్లించమని ఆవిధముగా చేయకపోతే ఆమెను వేరొకవసతిని కల్పించమని ఆదేశించుట

(v) బాధితురాలు నివసించు గృహముపై కోర్టు అనుమతిని పొందకుండా హక్కులను వదలుకొనుటను నిషేధించుట

(vi) బాధితురాలు నివసించు గృహమును ఇతరత్రా తనఖాతో సహా ఏ రూపములోనూ అన్యాక్రాంతం చేయరాదని నిషేధించుట.

(సి) జనరల్ ఆదేశములు :

ఏవిధముగానూ బాధితురాలిపై గృహహింసను కొనసాగించరాదని ఆదేశించుట

(డి) ప్రత్యేక ఆదేశములు :

(i) ప్రతివాదిని బాధితురాలు నివసించు గృహము నుంచీ వేరుగా పొమ్మని మరియు బాధితురాలు వృత్తి చేసుకొను స్థలము నుంచి వేరుగా పొమ్మని ప్రతివాదిని

ఆదేశించుట.

(ii) బాధితురాలిని కలుసుకొను ప్రయత్నములను నిషేధించుట.

(iii) బాధితురాలికి ఉత్తరములు వ్రాయుటగాని, ఈ-మెయిల్స్ ఇచ్చుటగానీ జరుపరాదని ప్రతివాదిపై అజ్ఞలనిచ్చుట.

(iv) బాధితురాలు తను వివాహం చేసుకోదలచిన వ్యక్తితో మాట్లాడరాదని ఆదేశించు చర్యలను నిషేధించుట, అదేవిధముగా బాధితురాలు ఇష్టపడని వ్యక్తితో

(v) బాధితురాలు, ఆమె సంతతిని విద్యాసంస్థలకు వెళ్ళరాదని ఆదేశించు చర్యలను నిషేధించుట.

(vi) ప్రతివాది వద్ద ఏవైనా ప్రమాదకరమైన వస్తువులు - తుపాకులు, పిస్తోలు వగైరా ఉన్నయెడల వాటిని కోర్టుకు అప్పగించమని ఆజ్ఞలను యిచ్చుట.

(vii) మరియు, అట్టి వస్తువులను సేకరించరాదని నిషేధించుట

(viii) గృహహింసకు తోడ్పడుతున్న తాగుడు అలవాటు మానుకోవలసినదని ఆదేశించుట.

(ix) మరియు, బాధితురాలికి ఆమె సంతతికి రక్షణను చేకూర్చు ఏ యితర అంశములపైనైనా కోర్టు ప్రతివాదిపై నిషేధాజ్ఞలను ఇవ్వవచ్చు.

(ఇ) ద్రవ్య సహాయమును గురించిన ఆదేశములు తాత్కాలికమైనవి లేక శాశ్వతమైనవి అయి ఉండవచ్చును. ఉదాహరణకు:

(i) బాధితురాలికి ఆమె సంతతికి అవసరమగు భృతి ఏర్పాట్లు.

(ii) శారీరక బాధల నివారణ కొరకు అగు ఖర్చులు.

(iii) శారీరక మానసిక బాధల నిమిత్తం ఇచ్చు పరిహారం.

(iv) గృహహింస మూలంగా బాధితురాలు కోల్పోయిన ఆదాయమునకు పరిహారము.

(v) ధ్వంసమునకు గురికాబడిన బాధితురాలి ఆస్తులకు పరిహారము.

నోట్:1: పైన ఉదహరించిన అన్ని అంశములను గురించి అర్జీ కాబడిన తేదీన ప్రతివాది సమక్షములో లేకపోయినా తాత్కాలిక ఆదేశములు ఇచ్చు అధికారము కోర్టుకు ఉన్నది.

నోట్:2 నమూనా 1లో దాఖలు అయిన అర్జీని గృహహింస ప్రాథమిక సమాచార నివేదిక అని అందురు.

4. గృహహింస బాధితురాలికి గల హక్కులు ఈ క్రింద ఉదహరించినట్టుగా ఉండును.

(i) ప్రొటెక్షన్ ఆఫీసర్ నుంచి సెక్షన్ 5లో కల్పించిన వసతుల కొరకు సహాయమును అర్థించు హక్కు.

(ii) ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు సర్వీసు ప్రొవైడర్లు మరియు పోలీస్, అధికారులను సెక్షన్ 9, సెక్షన్ 10 కింద ఉదహరించిన వసతుల కొరకు, ఏర్పాట్లను చేయుట కొరకు అర్థించు హక్కు.

(iii) సెక్షన్ 18 క్రింద కోర్టు అందించు వసతులను అనుభవించు హక్కు

(iv) ఏవైనా ప్రత్యేకమైన బాధలు ఉంటే వాటి నివారణ కొరకు కోర్టును ఆదేశించు హక్కు.

(v) గృహహింస జరుగుచున్న ఇంటిలో బాధితురాలికి సెక్షన్ 19 కల్పించిన ప్రశాంతముగా నివసించు హక్కు.

(vi) అపహరింపబడిన స్త్రీధన, ఆస్తులను సెక్షన్ 18 నిర్దేశించినమేరకు తిరిగి పొందు హక్కు.

(vii) సెక్షన్ 6, 7 మరియు 14 క్రింద వైద్య సహాయమును, గృహవసతిని, సలహా సహాయమును న్యాయ సహాయమును పొందుహక్కు.

(viii) సెక్షన్ 18 అనుసరించి గృహహింసను నిలుపుచేయు ఆదేశములను కోరుహక్కు.

(ix) సెక్షన్ 22ను అనుసరించి శారీరక, మానసిక బాధల నిమిత్తం పరిహారాన్ని కోరుహక్కు.

(x) సెక్షన్ 12, 18, 19, 20, 21, 22 మరియు 23ల క్రింద మేజిస్ట్రేట్ ముందు ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు సర్వీస్ ప్రొవైడర్ల ప్రమేయం లేకుండా సరాసరి అర్జీలను దాఖలు చేసుకొను హక్కు.

(xi) దాఖలు చేసిన అన్ని పత్రములను, కోర్టు యిచ్చు ఆదేశములనూ ఫీజు ఏమీ లేకుండా కోర్టు నుంచి పొందే హక్కు. ఇక్కడ వైద్య నిపుణులు అందించు నివేదికలను పొందుటకు ఫీజు ఏమీ చెల్లించనవసరం లేదు.

(xii) అదే విధముగా గృహహింస కేసుకు సంబంధించి అధికారులు సేకరించిన స్టేట్‌మెంట్ల కాపీలను పొందు హక్కు.

(xiii) ప్రొటెక్షన్ ఆఫీసర్ నుంచి, పోలీసు అధికారుల నుంచీ అత్యవసరముగా కావలసిన రక్షణలను పొందు హక్కు.

5. పైన ఉదహరించిన అంశములన్నీ గల ఈ పత్రమును బాధితురాలికి అందజేయు సమయంలో రిజిస్టర్ అయిన సర్వీస్ ప్రొవైడర్ల జాబితాను ఈ క్రింది నమూనాలో ఇవ్వవలెను.

| సంస్థ పేరు | చేయగల సహాయ వివరములు | చిరునామా |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |

అవసరమయితే వివరములను వేరొక కాగితం మీద వ్రాయవచ్చు.

## ఫారం - 5

(నియమావళి 8 (i) (iv) )

## భద్రతా ప్రణాళిక

1. ప్రొటెక్షన్ ఆఫీసర్, పోలీస్ ఆఫీసర్ మరియు సర్వీస్ ప్రొవైడర్ బాధితురాలి సహకారంతో ఆమెకు సహాయమును అందిస్తే ఈ క్రింది పట్టికలోని (సి) (డి) గళ్ళను పూరించవలెను.
2. బాధితురాలు సరాసరి సూటిగా మేజిస్ట్రేట్‌నే ఈ చట్టం క్రింది వసతులను కోరినచో ఆమె (సి), (డి) గళ్ళను పూరించవలెను.
3. బాధితురాలు మేజిస్ట్రేట్‌ని సూటిగా ఆశ్రయించిన సమయంలో (సి) (డి) గళ్ళను ప్రొటెక్షన్ ఆఫీసర్ పూరించవలెను.

| | ఎ | బి | సి | డి | ఇ |
|---|---|---|---|---|---|
| వరుస సంఖ్య | ప్రతివాదిచేయు హింస | బాధితురాలు అనుభవించు బాధలు | గడి(ఎ)లో ఉదహరించిన బాధలను పురస్కరించుకుని బాధితురాలి సమీప భవిష్యత్తు ఆందోళనలు | రక్షణ కొరకై చేపట్టవలసిన చర్యలు | కోర్టు నుంచి కోరు ఆదేశములు |
| 1. | శారీరక హింస | బాధితురాలి దృష్టిలో ఆమెకు, ఆమె సంతతికి కల్పించబడిన బాధలు. పునరావృతమగు భ్రమ | (ఎ) పునరావృతమగు అవకాశములు<br>(బి) ఇంకా పెరుగుతుందని<br>(సి) గాయములగునేమోనని భయం<br>(డి) ఇతరములు | | |

| | ఎ | బి | సి | డి | ఇ |
|---|---|---|---|---|---|
| 2. | లైంగిక వేధింపు, అవమానించుట | (ఎ) మానసిక వ్యాకులత<br>(బి) పునరావృతం చేయు చర్యలు<br>(సి) దీనిని అధిగమించుటకు బాధితురాలి ప్రయత్నములు | (ఎ) పునరావృతమగుటకు అవకాశం<br>(బి) ఇంకా పెరుగుతుందని<br>(సి) ఇతర విషయములు | | |
| 3. | గొంతునులుముట | (ఎ) శారీరక గాయము<br>(బి) ఆరోగ్య క్షీణత<br>(సి) ఇతర విషయములు | (ఎ) పునరావృతమగుటకు అవకాశములు<br>(బి) ఇతరములు | | |
| 4. | పిల్లలను కొట్టుట | (ఎ) పిల్లలకు కలిగిన గాయములు<br>(బి) పిల్లలకు కలుగు మానసిక వ్యధ<br>(సి) ఇతర విషయములు | (ఎ) పునరావృతమగుటకు అవకాశములు<br>(బి) పిల్లలపై కలుగు వ్యతిరేక పరిణామములు | | |
| 5. | ప్రతివాది ఆత్మ హత్య చేసుకొనెదనని భయపెట్టుట | (ఎ) గృహ వాతావరణములో తీవ్ర పరిణామములు<br>(బి) అసహాయత<br>(సి) ఇతర విషయములు | ఎ) ఆత్మహత్యా ప్రయత్నమునకు ఉదాహరణలు<br>(బి) పునారావృతం<br>(సి) ఇతర విషయములు | | |
| 6. | ప్రతివాది ఆత్మ హత్య చేసుకొనుటకు | (ఎ) గృహ వాతావరణములో తీవ్ర పరిణామములు | (ఎ) పునరావృతమగుటకు, విస్తరించుటకు గల | | |

| | ఎ | బి | సి | డి | ఇ |
|---|---|---|---|---|---|
| | ప్రయత్నములు | (బి) అసహాయత, ఆవేదన, మానసిక వ్యధ<br>(సి) ఇతర విషయములు | అవకాశములు<br>(బి) మానసిక వ్యధ, బాధ<br>(సి) ఇతర విషయములు | | |
| 7. | మానసిక ఆందోళన కల్పించు చర్యలు మరియు అవమాన పరచు చర్యలు మగశిశువు లేదని నిజాయితీ లేని మనిషని నిందా రోపణలు | (ఎ) మానసిక ఆందోళన<br>(బి) మనస్తాపము<br>(సి) అవాంఛనీయ పరివారణ<br>(డి) ఇతర విషయములు | (ఎ) పునరావృతము చేయుట బాధలను విస్తరింప చేయుట బాధలను తీవ్రతరం చేయుట<br>(బి) మానసిక ఆందోళన, బాధ<br>(సి) ఇతర విషయములు | | |
| 8. | బాధితురాలినిగాని, తల్లి దండ్రులనిగాని, ఇతర బంధువులనుగాని, ఆమె సంతతినిగాని హింసించెదమని భయాందోళనలను కల్పించుట | (ఎ) నిరంతరము భయముగా ఉండుట<br>(బి) మనోవ్యథ, బాధ<br>(సి) ఇతర విషయములు | (ఎ) ప్రతివాది తన బెదిరింపులను లను నిజము చేయవచ్చుననే భ్రాంతి<br>(బి) మానసిక ఆందోళన, బాధ | | |

| | ఎ | బి | సి | డి | ఇ |
|---|---|---|---|---|---|
| 9. | విద్యను అభ్యసించుట కొరకు విద్యాలయ ములను చేరకుండా అడ్డుతగులుట | (ఎ) మానసిక ఆందోళన<br>(బి) మనస్తాపము, బాధ<br>(సి) ఇతర విషయములు | (ఎ) పునరావృతమగుటకు అవకాశములు<br>(బి) మానసిక ఆందోళన, బాధ<br>(సి) ఇతర విషయములు | | |
| 10. | వివాహం చేసుకో తలచని సమయమందు వివాహం చేసుకోమని బలవంత పెట్టుట తాను వివాహం చేసుకోదలచని వారిని వివాహమాడుటకు వత్తిడి చేయుట. మరియు ఎంపిక చేసిన వ్యక్తిని మాత్రమే వివాహం చేసుకోమని బలవంత పెట్టుట | (ఎ) మానసిక ఆందోళన<br>(బి) మనస్తాపము, బాధ<br>(సి) ఇతరములు | (ఎ) పునారావృతమగుటకు, అవకాశములు<br>(బి) మానసిక ఆందోళన, బాధ<br>(సి) ఇతర విషయములు | | |
| 11. | పిల్లలను ఎత్తుకు పోవుదమని | (ఎ) నిరంతరము భయముతో ఉండుట | (ఎ) పునరావృతమగుటకు అవకాశములు | | |

| | ఎ | బి | సి | డి | ఇ |
|---|---|---|---|---|---|
| | బెదిరింపులు | (బి) పిల్లల రక్షణ విషయంలో బెదిరింపులు<br>(సి) ఇతర విషయములు | (బి) ఇతర విషయములు | | |
| 12. | బాధితురాలికీ, ఆమె సంతతికి మరియు బంధువులకు కలిగించు హింసలు | (ఎ) నిరంతరము చర్యలు పునరావృతమగునేమో నన్న భయము<br>(బి) ఇతర విషయములు | (ఎ) పునరావృతమగుటకు అవకాశములు<br>(బి) ఇంకా పెరుగుతుందని<br>(సి) శారీరక హాని కలుగ వచ్చునన్న భయము<br>(డి) ఇతర విషయములు | | |
| 13. | దుష్ప్రవర్తన వివరములు మందులను ఉపయో గించుట, త్రాగుట | (ఎ) ప్రతివాది హాని చేయునేమోనని భయము<br>(బి) సాధారణ కుటుంబ జీవితము నిరర్థకమగుట<br>(సి) ఇతర విషయములు | (ఎ) త్రాగిన అనంతరం శారీరక బాధలను కల్పించుట<br>(బి) త్రాగిన అనంతరం మానసికముగా బాధించుట<br>(సి) గృహవసతులకు కావలసిన ఖర్చులను అందించక పోవుట<br>(డి) ఇతర విషయములు | | |
| 14. | నేరస్వభావమును | (ఎ) ఎల్లప్పుడూ హాని కలుగు | (ఎ) నేర ప్రవృత్తి దృష్ట్యా ప్రతివాది | | |

| | ఎ | బి | సి | డి | ఇ |
|---|---|---|---|---|---|
| | సూచించు చరిత్ర | నేమోనని భయము<br><br>(బి) ప్రతివాది ప్రతీకార చర్యలను చేపట్టునేమో నన్న భయము | కోర్టు ఆదేశములున్నా హాని చేయునేమోనన్న భయము<br>(బి) ప్రతివాది బాధితురాలికి, ఆమె సంతతికి హాని చేయునేమో నన్న భయము<br>(సి) ఇతర విషయములు | | |
| 15. | తిండి, బట్ట, మందుల కొరకు అవసరమైన భృతిని ప్రతివాది కల్పించ కుండుట | (ఎ) నిరాశ్రయురాలినిగా చేయుట<br>(బి) ఇతర విషయములు | (ఎ) తనకు, తన సంతతికి అవసరమైన నిత్యావసరములు లేని మూలంగా కొరకు బాధితురాలికి కలుగు బాధలు<br>(బి) ఇతర విషయములు | | |
| 16. | ఉద్యోగము చేయుటను భంగపరచు చర్యలు | (ఎ) తన, తన సంతతి నిత్యా వసరముల కొరకు బాధితురాలికి ఉన్న నిస్సహాయత<br>(బి) ఇతర విషయములు | (ఎ) తన, తన సంతతికి నిత్యావసరముల కొరకు బాధితురాలికి కలుగు కష్టములు<br>(బి) ఇతర విషయములు | | |
| 17. | గృహము నుంచి బయటకు పంపుట, | (ఎ) తను, తన సంతతి నిర్వాసితులగుట | (ఎ) తనకు, తన సంతతికి భద్రత లేని తనము | | |

| | ఎ | బి | సి | డి | ఇ |
|---|---|---|---|---|---|
| | గృహములో ఏదైనా భాగమునుఉపయోగించుకొనుటకు అడ్డుతగులుట | (బి) తనను, తన సంతతిని గృహములో ఏదేని ఒక భాగమునకే పరిమితం చేయుట | (బి) నివాసం లేక బాధితురాలు పడు బాధలు<br>(సి) ఇతర విషయములు | | |
| 18. | గృహములోని వసతులను, వస్తువులను, బట్టలను ఉపయోగించ నీయకుండుట | (ఎ) గృహములోని వస్తువుల అనుభవమును కోల్పోవుట<br>(బి) పై అంశములను సమకూర్చుకోలేనితనము | (ఎ) బాధితురాలి అనుభవంలో ఉన్న వస్తువులను ప్రతివాది దాఖలు పరచుట<br>(బి) ఇతర విషయములు | | |
| 19. | బాధితురాలు అద్దె ఇంట్లో నివశించు సందర్భమున ప్రతివాది అద్దెను చెల్లించకుండుట | (ఎ) గృహ యజమానిచే ఖాళీ చేయవలసిందిగా బాధింపబడుట<br>(బి) ఇతరత్రా నివాస వసతి యేమీ లేకుండుట<br>(సి) అద్దెకు తీసుకొనుశక్తి సామర్థ్యములు లేకుండుట | (ఎ) నివాస వసతిని కోల్పోవుట<br>(బి) బాధలకు గురి అగుట<br>(సి) ఇతర విషయములు | | |

| | ఎ | బి | సి | డి | ఇ |
|---|---|---|---|---|---|
| 20. | బాధితురాలి అనుమతి లేకుండా స్త్రీధన ఆస్తులను దాఖలు పరచుట లేక కుదవ పెట్టుట | (ఎ) విలువైన వస్తువులను, ఆస్తులను పోగొట్టుకొనుట<br>(బి) ఇతర విషయములు | (ఎ) స్త్రీధన ఆస్తులను ప్రతివాది దాఖలు పరచు నేమో నన్న భయము<br>(బి) ఇతర విషయములు | | |
| 21. | స్త్రీ ధనమును కోల్పోవుట | (ఎ) స్త్రీధన ఆస్తుల స్వాధీనము నుంచి తొలగింపబడుట<br>(బి) ఇతర విషయములు | (ఎ) స్త్రీధన ఆస్తులను ప్రతివాది దాఖలు పరచు నేమోనన్న భయం<br>(బి) పోయిన వస్తువులు తిరిగి రావేమోనన్న భయము<br>(సి) ఇతర విషయములు | | |
| 22. | ఏవైనా సివిల్ మరియు క్రిమినల్ కోడ్ ఆదేశములను ప్రతివాది అమలు చేయకుండుట | వివరములను ఉదహరించవలెను | వివరములను ఉదహరించవలెను | | |

సంతకము
బాధితురాలు

సంతకము
సర్వీసు ప్రొవైడర్ / ప్రొటెక్షన్ ఆఫీసర్ / పోలీసు ఆఫీసర్

# ఫారం - 6

(నియమం 11 (1) ననుసరించి)

## మహిళా గృహహింస రక్షణ చట్టం, 2005, క్రింద సెక్షన్ 10 (1) ననుసరించి సర్వీస్ ప్రొవైడర్ రిజిస్ట్రేషన్ కొరకు దాఖలు చేయు అర్జీ

| | |
|---|---|
| 1. అర్జీదారు పేరు | |
| 2. చిరునామా, ఫోన్ నెంబరు<br>ఈ-మెయిల్ నెంబరు | |
| 3. అందించగల సేవలు | ☐ నివాసమును సమకూర్చుట<br>☐ మానసిక బాధలకు సలహా<br>☐ కుటుంబ ఇబ్బందుల గురించి సలహా<br>☐ వృత్తి విద్య కొరకు సలహా<br>☐ వైద్య సేవా సహాయము<br>☐ గృహహింసకు లేదా కుటుంబ తగాదాలకు గురైన స్త్రీలకు కలిపి ఏదైనా సమూహిక సలహాలను అందించుట<br>☐ ఏవైన ఇతర అంశములు |
| 4. ఉద్యోగులుగా పని చేయువారి సంఖ్య | |
| 5. ఉద్యోగులకు ఉద్యోగార్హతలు ఏమైన ఉన్నచో, వాటి వివరములు | |
| 6. పనిచేయు ఉద్యోగుల జాబితా వారికి వృత్తి పరమైన అర్హతలు | ☐ అవును<br>☐ కాదు |
| 7. ఎంతకాలం నుంచి సేవలను అందించుట జరుగుచున్నది. | ☐ 3 సంవత్సరములు<br>☐ 4 సంవత్సరములు<br>☐ 5 సంవత్సరములు<br>☐ 6 సంవత్సరములు<br>☐ 6 సంవత్సరములకు ఎక్కువ |

| | |
|---|---|
| 8. ఆ చట్టం క్రిందనైనా రిజిష్టర్ కాబడినదా? అయినచో రిజిష్టర్ నెంబరు | ☐ అవును ☐ కాదు |
| 9. ఆ చట్టము క్రింద అనుసరించవలసిన నిబంధనలన్నీ పాటించబడుతున్నవా? పాటించబడుతున్నట్లయితే ఆ చట్టము క్రింద నియంత్రణాధికారులు ఎవరు? | |
| నోట్ : సర్వీసు ప్రొవైడరు వసతి గృహం అయితే, అందున్న వసతులను తనిఖీ చేయు అధికారులు ఈ క్రింద ఉన్న కాలం 10 నుంచి 18 వరకు గళ్ళను పూరించవలెను. | |
| 10. షెల్టర్ హోమ్‌లో సరియైన వసతులు ఉన్నవా? | ☐ అవును ☐ కాదు |
| 11. షెల్టర్‌లో రూమ్ యొక్క చుట్టు కొలతలు | |
| 12. గదుల సంఖ్య | |
| 13. గదుల వైశాల్యము | |
| 14. రక్షణ ఏర్పాట్లు | |
| 15. టెలిఫోన్ వివరములు ఎన్ని రోజుల నుంచి ఈ వసతి ఉన్నది - దాని రికార్డు | |
| 16. వైద్య సహాయమును అందించు సంస్థలు ఎంత దూరమందు కలవు? | |
| 17. వైద్యులు ఏదైన క్రమం ప్రకారం హాజరు అగుదురా? అయినచో, వైద్యుని గురించిన వివరములు | ☐ అవును ☐ కాదు |
| చిరునామా | |
| టెలిఫోన్ నెంబరు | |
| విద్యార్హతలు | |
| నైపుణ్యుడా ? | |

18. ఇవి కాక ఇంకేమైనా అదనపు వసతులు

నోట్ : అర్జీదారుడు సలహా సంస్థ అయినచో ఈ క్రింది 19 నుంచి 25 వరకు ఉన్న గళ్ళను తనిఖీ జరిగిన అనంతరం రిజిష్టరింగ్ అథారిటీ పూరించవలెను.

19. సలహాదారుల సంఖ్య

20. సలహాదారుని విద్యార్హతలు

☐ డిగ్రీలోపలి చదువు ☐ డిగ్రీ కలిగియుండుట ☐ డిగ్రీ తదుపరి చదువు

☐ డిప్లామా ఉన్న వ్యక్తి ☐ వృత్తి విద్యార్హత ☐ ఇతర అర్హతలు

21. సలహాదారుగా గల అనుభవము

☐ సంవత్సరములోపు ☐ 1 సంవత్సరము ☐ 2 సంవత్సరములు

22. వృత్తి అనుభవము గల సలహాదారులు

☐ వృత్తి విద్యార్హత

☐ కుటుంబ సలహాదారుగా అనుభవమున్న సలహాదారులు

అనుభవమును సంపాదించిన సంస్థ పేరు

☐ మానసిక రుగ్మతల యందు అనుభవము

☐ అనుభవమును గురించిన ఇతర విషయములు

23. సలహాదారుల పేర్లు అర్హతలను సూచించు జాబితా జతపరచబడినదా?

☐ అవును ☐ లేదు

24. సలహాల స్వభావము

☐ ముఖాముఖీ సలహా

☐ మానసిక వ్యధలను గురించిన సలహా

☐ కుటుంబం అంతకూ లేక కొందరి వ్యక్తులకు కలిపి సలహా

25. సలహాలను అందించు వసతులు

☐ వ్యక్తిగత మరియు వృత్తికి సంబంధించిన రహస్య సంప్రదింపు

☐ పై సంప్రదింపులకు అనువగు పర్యావరణము

☐ ముఖాముఖి సంప్రదింపుకు అనువగ ప్రదేశము

☐ ఆరోగ్య పునరుద్ధరణ కొరకు అవసరమగు సాధనములు

☐ ఇతరములు

26. ఇతర సేవలు / వసతులు

(అ) ఇప్పుడు జరుగుచున్న సేవలు

(ఆ) సేవల కొరకు నియమితులైన సిబ్బంది.

(ఇ) సేవలనందించు వారికి ఉండవలసిన అర్హతలు

(ఈ) సేవలను అందించు వారి పేర్లు, అర్హతలను గురించిన జాబితా చేర్చబడినదా?

☐ అవును ☐ లేదు

(ఉ) ఏవైనా ఇతర సేవలు ఉన్నచో వాటి వివరములు

అవసరమైనచో వేరొక కాగితమునందు సూచించవచ్చు.

అధీకృత అధికారి సంతకం

స్థలము : హోదాతో సహా

తేదీ : కార్యలయపు ముద్ర

# ఫారం - 7

(నియమం 12 ననుసరించి)

## మహిళా గృహహింస రక్షణ చట్టం, 2005లోని సెక్షన్ (1) కింద హాజరు కావలసిందిగా ఆదేశించిన నోటిసు

కోర్టు సముఖములో............................

విషయం పోలీస్ స్టేషన్.................

శ్రీమతి / కుమారి....................................... ఫిర్యాది

మరియు

శ్రీ...................................................... ప్రతివాది

శ్రీ......................................................

....................................... వారి కుమారుడు

నివాసము................................................


.........................................................

..........................................................

ఫిర్యాది దాఖలు చేసిన పై ఫిర్యాదును పరిశీలించిన మీదట కోర్టు ఇచ్చిన ఆదేశం ప్రకారం మీరు...................... తేదీ .......... గంటలకు కోర్టుముందు వ్యక్తిగతంగా గానీ లేక న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి ఫిర్యాదిదారు కోరిన విధంగా మీ పై పరిహారములను విధించి వాటిని ఫిర్యాదిదారుకు ఎందుకు మంజూరు చేయకూడదో తెలియ పరచవలసిందిగా కోరటమైనది. ఈ విధముగా మీరు హాజరు కాకపోతే మీపై తదుపరి చర్యలు తీసుకొనబడును.

ఈ నోటీసు కోర్టు ఆదేశానుసారం కోర్టు ముద్రతో.....................న పంపబడినది.

కోర్టు కార్యాలయ ముద్ర సంతకం




Release Order No.43/SOU/Advt.I/2007-08

*With*

*Best*

*Compliments from :*



**CHILUKURI VENKATAPPAIAH**

ASSISTANT SECRETARY
TO GOVERNMENT
HOME DEPT.,
SECRETARIAT, HYDERABAD.

*With Best*
*Compliments from :*

Phone : 27660665
Cell : 9849532032
9849557732



**The Print Shoppe**

**DESIGNERS, PRINTERS & BINDERS**


#1-8-732/2, Vegetable Market Road,
Bhagyanagar Junior College Complex,
Nallakunta, Hyderabad - 500 044.

# CLEAN LINE CENTER AT EPTRI


Clean Line Center was established in 2002 at EPTRI with the objective of providing Environmental Education directly to the gross-root level stakeholders and empower them to take decisions on their own for mitigation of urban environmental pollution on the following areas.



*Automobile and Vehicular Air Pollution*



*Municipal solid Waste Management and Drinking Water Management*



*Bio-Medical Waste Management*



*Industrial Effluents and Waste Water Management*

The main emphasis of this programme is on social mobilization and people's participation in urban environmental management besides establishing and maintaining the "Action research Projects" by networking with NGOs, industry, government departments and residential welfare associations. EPTRI is happy in working with Communities by organizing sensitization workshops and rendering specific advices in the above mentioned areas to reduce urban environmental pollution.

**For further details contact:**

EPTRI

## Clean Line Centre

*Environment Protection Training & Research Institute (EPTRI)*

Sy. No. 91/4, Gachibowli,
Hyderabad 500 032.
Ph: 23007944, 23007945; Fax: 23005628
Email: cleanline@eptri.com

With Best Compliments


Siemens Ltd.

130 P B Marg, Worli, Mumbai
Tel.: +91 22 2498 7000
www.siemens.co.in

SIEMENS

Siemens Ltd.
**Siemens Real Estate**

5-9-19, Lakshmi Narsinha Estate
Opp. Secretariat, Saifabad
Hyderabad - 500 004
Tel : +91 (040) 2348 2500

Print Shoppe 27660665